



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 18-10-2025 పేజీలు: 22

# రోడ్డెక్కిన కలెక్టరేట్ జగడం!!

➩ రెవెన్యూ అధికారుల మధ్య కోల్డ్ వార్ ➩ ముదిరిన వివాదం ➩ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఆర్డీఓ ➩ మహిళ ఆర్డీవో ను అని చూడకుండా వేధింపులు అంటూ ఆరోపణలు..!! ➩ముగ్గురు సిబ్బందిపై సోకాజ్ నోటీసులు జారీ..? ➩ఉత్కంఠరం కానున్న కలెక్టర్ తుది నిర్ణయం ➩ విశాఖ లో తొలిసారిగా కలెక్టరేట్ లో అధికారుల రగడ ➩ అమరావతి కి చేరిన పంచాయతీ..!!



2వ పేజీలో

## ఎన్నికల్లో విజయం ఏకపక్షం కావాలి

- మండల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో గంటా



6 లో

## కోడిగుడ్డు కథలు చెప్పుకొని తిరిగే వాడికి గూగుల్ విలువ ఏమి తెలుసు..?



- గూగుల్ లో ఎన్ని "ఓ" లు ఉంటాయో తెలియని వ్యక్తులు గూగుల్ గురించి మాట్లాడుతున్నాం
- మాజీ మంత్రి గుడివాడ అమర్ కు వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ చురకలు

6వ పేజీలో

## దివిస్ కంపెనీలో ప్రమాదం..!



- గురువారం రాత్రి ఫార్మా లో విష వాయువు లీక్
- తీవ్ర అస్వస్థతకు గురైన ఇద్దరు కార్మికులు
- ఆరిలోవ అపోలో హాస్పిటల్ లో కార్మికులకు చికిత్స
- ప్రాణాపాయం లేదని చెబుతున్న వైద్యులు
- కార్మికులకు నష్టపరహారం చెల్లించాలని యూనియన్ నాయకుల డిమాండ్
- సేఫ్టీ మేజర్మెంట్ లో యాజమాన్యం నిర్లక్ష్యం..!



భీమునిపట్నం, అక్టోబర్ 17, మేజర్న్యూస్:

విశాఖ ఉమ్మడి జిల్లాలో గల పరిశ్రమలలో ఇటీవల వరుసగా ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి.ఏ ప్రమాదాల కారణంగా పలువురు కార్మికులు మృత్యువాత పడుతుండగా మరికొందరు క్షతగాత్రులుగా మారుతున్నారు. సదరు కంపెనీ యాజమాన్యాలు సరైన భద్రత చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలను ఖాతర చేయకుండా ఇష్టానుసారంగా కంపెనీలు వ్యవహరిస్తూ ఉండడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు అచ్యుతాపురం ఫార్మా లో పెను పేలుడులు,లీక్ లతో హడల్ పోయిన కార్మికులు.. నేడు దివిస్ ఫార్మా లో మొదలైంది...ఎల్జీ పాలిమర్స్ కంపెనీ విష వాయు లీక్ తో అనేకమంది మృత్యువాత పడిన ఘటన తెలిసిందే.. ఇప్పుడు దివిస్ తో అక్కడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా విశాఖ దివిస్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అక్కడ జరిగిన ప్రమాదానికి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

తరువాయి 2లో

## ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలనే ప్రభుత్వం ముందు ఉంచాను



■వాటికి సమాధానం చెప్పలేకే నారా లోకేష్ ఎగతాళి వ్యాఖ్యలు ■నేను హేళన చేయడం మొదలు పెడితే లోకేష్ తట్టుకోలేడు ■ గుగూల్‌తో రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం చేసుకోవాలి ■ఉద్యోగాల కల్పనపై గూగుల్ తో ప్రకటన చేయించాలి

- వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాధ్ డిమాండ్

2వ పేజీలో

## మట్టి తంలిస్తున్న మాఫియా పై అధికాయిు దాడి

- షిరిడీ ప్యాకేజెస్‌లో అక్రమ తవ్వకాలు..
- మైనింగ్ విజిలెన్స్ దాడులు
- 2 ఎక్స్కవేటర్ 200 మెషిన్లు , 6 లారీలు, 1 జెసిబి స్వాధీనం
- భారీ స్థాయిలో నష్టపరిహారం చెల్లించవలసి వస్తుందని ఆరోపణలు
- రాంబిల్లి రెవెన్యూ అధికారులకు అప్పగింత



7 లో

# రోడ్డెక్కిన కలెక్టరేట్ జగడం..!!

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

విశాఖ జిల్లా కలెక్టరేట్ లో పనిచేసే అధికారుల వ్యవహార శైలి పలు విమర్శలకు తావిస్తోంది. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కలెక్టరేట్కు ఉన్న మంచి పేరును చెడగొడుతున్నారు. అధికారుల మధ్య అభిప్రాయ వేదాలు, మనస్పర్థలు,ఇగో సమస్యలు వారికున్న ప్రతిష్టను మరింత దిగజారుస్తున్నాయి. కలెక్టరేట్ ప్రతిష్టను మంట కలుపుతున్న ముగ్గురు అధికారులకు ఇప్పటికే సోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది.అధికారుల మధ్య గొడవ ఎప్పటినుంచో ఉన్నప్పటికీ అది నేటికీ పతాక స్థాయికి చేరుకుంది. చివరకు కలెక్టర్కు ఫిర్యాదులు ఇచ్చేంతవరకు వెళ్ళింది. ఈ వ్యవహారంపై విశాఖ జిల్లా కలెక్టర్ మరింత సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తుంది. విధులు సక్రమంగా నిర్వహించకుండా కలెక్టరేట్కున్న పరువును అలాగే ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరిస్తున్నారంటూ కలెక్టర్ మండిపడినట్లు తెలుస్తోంది. విశాఖ జిల్లాలో ఇద్దరు ఉన్నత స్థాయి రెవెన్యూ అధికారులు మధ్య చాలా రోజుల నుంచి కోల్డ్ వార్ నడుస్తోంది. వారి మధ్య అభిప్రాయ బేధాలు పొడ చూపడంతో నువ్వెంత నేనెంత అనే స్థాయికి వారి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.ఈ క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్ పై ఆర్డీవో శ్రీలేఖ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ప్రోటోకాల్ పేరుతో నెలనెలా నిత్యావసరాలను పంపాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని.. ఈ విషయంలో వీఆర్వో ను నియంత్రించాలని కలెక్టర్ ను లేఖలో కోరారు ఆర్డీవో శ్రీలేఖ.ప్రతినెల ప్రోటోకాల్ పేరుతో తన క్యాంపు కార్యాలయానికి అవసరమైన నిత్యవసర సరుకుల కోసం బిల్లులు చెల్లించాలని తన పరిధిలోని తహసీల్దార్లకు డిఆర్ఓ భవాని శంకర్ ఒత్తిడి చేస్తున్నారని ఆ లేఖలో ఆరోపించారు. చింతపండు, పసుపు, గోధుమపిండి, నూనె, ఫేస్ క్రీములు, ఫేస్ వాష్ లు, క్లిప్పుల కోసం అడుగుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని శ్రీలేఖ కలెక్టర్ కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దాంతోపాటు శ్రీకాకుళంలోని తన కుటుంబానికి కూడా మరో సెట్ కిరాణా సామాగ్రిని పంపాలని తన పరిధిలోని గాజువాక, పెందుర్తి తహసిల్దార్ కార్యాలయాల రెవెన్యూ సిబ్బంది నుండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సీతమ్మధార, పద్మనాభం రెవెన్యూ సిబ్బంది విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. చెల్లింపులు బిల్లులోని కంప్యూటర్ బిల్లులు కావని చేతిరాతతో రాయబడి ఉన్నాయని కూడా లేఖలో చెప్పారు. డిఆర్ఓ ఉన్నతాధికారి కాబట్టి.. తాసిల్దార్ లో మండల స్థాయి సిబ్బంది ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొచ్చేందుకు వెనకాడుతున్నారని.. అలా బయట పెడితే వారిపై ప్రతికూల ప్రభావం చూపుతోందని.. అందువల్ల తాను స్పందించాల్సి వచ్చిందని అందులో పేర్కొనడం జరిగింది. ఇటువంటి పద్ధతులు క్షేత్రస్థాయిలో అవినీతిని ప్రోత్సహించడానికి దారిదిస్తాయని, తద్వారా ప్రజల్లో చులకన భావం కలుగుతుందని ఆమె లేఖలో పేర్కొన్నారు. డిఆర్ఓ ప్రవర్తన కారణంగా కొంతమంది నిజాయితీపరులైన ఉద్యోగులపై ఆర్థిక భారం పడుతుందని, అవినీతికి ప్రోత్సహించేలా ఉందని చెప్పుకొచ్చారు. లేఖలో పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకొని.. డిఆర్ఓ ను నియంత్రించాలని ఆమె లేఖలో కలెక్టర్ ను కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్ పై.. ఆర్డీవో శ్రీలేఖ కలెక్టర్ కు రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే.. డిఆర్ఓ భవాని శంకర్, ఆర్డీవో శ్రీలేఖ మధ్య గత కొంతకాలంగా కోల్డ్ వార్ నడుస్తుందని రెవెన్యూ వర్గాల్లో చర్చ జోరుగా మొదలైంది. ఇటీవల ఓ స్థలంలో విగ్రహం తొలగింపు విషయంలో ఆర్డీవో శ్రీలేఖ కనీసం నిబంధనలు పాటించలేదని, కలెక్టర్ ఆదేశాలతో డిఆర్ఓ ఆమెతోపాటు ముగ్గురు సిబ్బందికి షోకాస్ నోటీసు జారీ చేయడం కూడా తాజా వివాదానికి కారణమైందని చర్చ నడుస్తోంది. తాజాగా ఆర్డీవో కలెక్టర్ కు డిఆర్ఓ పై లేఖ రాయడంతో ఆ వివాదం కాస్త ముదిరి పాకాన పడినట్టు అయిందని రెవెన్యూ వర్గాల్లో చర్చ. ఈ విషయంపై కలెక్టర్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

**వివాదానికి కలెక్టర్ ఫుల్ స్టాప్ పెడతారా ?**

డిఆర్ఓ భవాని శంకర్, ఆర్డీవో శ్రీలేఖ మధ్య గత కొంతకాలంగా కోల్డ్ వార్ నడుస్తుందని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుందని సమాచారం. వారిద్దరు ఎదురుపడిన చూసి చూడనట్లు పక్కకు తప్పించుకొని వెళ్తున్నట్లు తెలుస్తుంది. ఒక్కో సందర్భంలో తప్పనిసరి సందర్భంలో ఇద్దరు మాట్లాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కానీ ఒక్కరంటే ఒకరికి పడటం లేదు. వీరిద్దరి మధ్య చాలా రోజుల నుంచి వివాదాలు ఉన్నాయి. ఎవరు ముందు బయటపడితే వారిపై అధికారికంగా చర్యలు తీసుకుంటారేమో అని సందేహించి ఎవరు నోరు మెదపలేదు. కానీ ఆర్డీవో శ్రీలేఖ మాత్రం ధైర్యంగా తెగించి జరుగుతున్న వ్యవహారాన్ని అంతా లేఖ రూపంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. సున్నితమైన అంశం కావడంతో కలెక్టర్ కూడా వెంటనే దీనిపై చర్యలు తీసుకునేందుకు మొగ్గు చూపలేదు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. కలెక్టర్ నిర్ణయం కోసం అందరూ ఎదురు చూస్తున్నారు.

# దివిస్ కంపెనీలో ప్రమాదం..!

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 16న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఆరిలోవ అపోలో హాస్పిటల్ నుండి వచ్చిన ఎం.ఎల్.సి సమాచారం మేరకు పోలీసులు అప్రమత్తమయ్యారు. చిప్పాడ సమీపంలోని దివిస్ లేబరేటరీలో కెమికల్ ఎక్స్పోజర్ అయి ఇద్దరు టెక్నీషియన్స్ అస్వస్థకు గురయ్యారు.వీరులో ఏలూరు పాత బస్టాండ్ ప్రాంతానికి చెందిన పిల్ల హేమంత్ తండ్రి పేరు శేషగిరిరావు( 23), తణుకు, వడ్లూరు ప్రాంతానికి చెందిన కొప్పిశెట్టి వినయ్ కుమార్ (24) లు ఉన్నారు.సంఘటన జరిగిన వెంటనే విధి నిర్వహణలో అక్కడే ఉన్న సూపర్వైజర్ గురవయ్య వెంటనే వీరిని అత్యవసర చికిత్స నిమిత్తం ఆరిలోవ అపోలో హాస్పిటల్ కు తరలించారు. విష వాయువులు పీల్చడం వల్ల వీరిద్దరూ అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. ప్రస్తుతం వీరిద్దరూ హాస్పటల్ లోని ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.వీరిద్దరి ప్రాణానికి ప్రమాదం లేదని వైద్యులు తెలియజేశారు. గతంలో అంటే 2021లో దివిస్ కంపెనీలో జరిగిన సిలిండర్ పేలుడు వల్ల నలుగురు గాయపడ్డారు. వెల్డింగ్ పనులు చేస్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది. 2020లో దివిస్ లో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూడా వెలుగు చూసింది.దివిస్ కంపెనీ సరైన భద్రత చర్యలు తీసుకుంటే ఇటువంటి ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని పలువురు అంటున్నారు. ప్రమాదంలో అస్వస్థతకు గురైన కార్మికులకు కంపెనీ పూర్తిస్థాయిలో వైద్యం అందించి వారికి తగిన నష్ట పరిహారం చెల్లించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# మురుగునీరు సముద్రంలో కలుషితం కాకుండా పటిష్ట చర్యలు

- నగరంలో మురుగునీరు శుద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ



**విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్న్యూస్:** విశాఖ నగరంలో కాలువల ద్వారా మునిగినీరు సముద్రంలో కలుషితం కాకుండా పటిష్ట చర్యలు అలాగే నగరంలో మురుగునీరు శుద్ధికి ప్రత్యేక ప్రణాళికలను చేపడుతున్నామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి నారాయణ తెలిపారు. శుక్రవారం విశాఖ నగరానికి విచ్చేసిన ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ , ఇతర అధికారులతో కలిసి గాదిరాజు ప్యాలెస్ వద్ద ఉన్న ప్రధాన కాలువను ,పాండురంగపురం బీచ్ సమీపంలో ఉన్న ప్రధాన కాలువను పరిశీలించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ విశాఖ సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా పర్యావరణహితంగా కాలుష్య రహితంగా తీర్చిదిద్దే ప్రణాళికలను చేపడుతున్నామన్నారు. విశాఖ నగరంలో ప్రజల తాగునీటికి, ఇతర వినియోగాల కొరకు 380 నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని, అందులో 263 ఎమ్.ఎల్.డి వినియోగపు నీటిగా బయటికి రావడం జరుగుతున్నదని , 263 ఎం ఎల్ డి నీటిలో ఇప్పటికే 179 ఎంఎల్డి నీటిని శుద్ధి చేయడం జరుగుతున్నదన్నారు. మిగిలిన 54 ఎంఎల్ డి అలాగే మరొక 25 ఎంఎల్డి అమృత 2.0 పథకంలో శుద్ధికి ప్రణాళికలు జరుగుతున్నదని తెలిపారు. విశాఖ నగరంలో గల సముద్రంలో ఒక్క చుక్క కూడా మురుగునీరు సముద్రంలో కలవకుండా, బీచ్ కలుషితం కాకుండా నగరంలో వస్తున్న నీటిని శత శాతం శుద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. ఆ దిశగా విశాఖ నగరంలో బీచ్ లో కలుస్తున్న పలు కాలువలను నేడు పరిశీలించడం జరిగిందన్నారు. 25 కాలువల ద్వారా విశాఖ బీచ్ లో మురుగునీరు కలుస్తుండగా , ఇప్పటికే 13 కాలువలను యు జి డి కాలువలలకు అనుసంధానం చేయడమైనది అన్నారు. మిగిలిన వాటికి ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసి మురుగనీరు శుద్ధికి ప్రణాళికలను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కు ఆదేశించడం అయినది అన్నారు. రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో కాలువలు ద్వారా వస్తున్న నీరు శత శాతం పూర్తిగా శుద్ధి చేయడం పూర్తవుతుందన్నారు. పది రోజుల్లో విశాఖ నగరానికి మరల సందర్శించి నగరంలో గల శాసనసభ్యులతో సంప్రదించి వారి సలహాలపై చర్చించి విశాఖ నగర సముద్రంలో కాలువల ద్వారా మురుగునీరు సముద్రంలో కలవకుండా ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే పూర్తి ప్రణాళికలను రూపొందిస్తామని ఆ దిశగా జీవీఎం సీ కమిషనర్ కు చర్యలు చేపట్టాలని ఆదేశించడం అయినది అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, టిడిపి నాయకులు గంటా రవితేజ, జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వివి సత్యనారాయణ రాజు ,ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్వి నరేష్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాక ఇంజనీర్లు, సహాయక వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ పై ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలనే ప్రభుత్వం ముందు ఉంచాను

**విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్న్యూస్:** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ పై నేను సబ్జెక్ట్ మాట్లాడుతుంటే మంత్రి నారా లోకేష్ మాత్రం నాపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలనే ప్రభుత్వం ముందు ఉంచానని.. వాటికి సమాధానం చెప్పలేకే లోకేష్ ఎగతాళిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నేను హేళన చేయడం మొదలు పెడితే లోకేష్ తట్టుకోలేడని హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగానే గుగూల్తో ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**రాష్ట్ర ప్రయోజనాలపై స్పష్టత ఏదీ ?**

విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు కోసం రూ.22వేల కోట్ల రాయితీలిస్తున్న ప్రభుత్వం.. సంస్థ ఏర్పాటు ద్వారా రాష్ట్రానికి వచ్చే ప్రయోజనాలమీద మాత్రం స్పష్టతనివ్వడం లేదు. డేటా సెంటర్ ఏర్పాటు వల్ల రానున్న ఉద్యోగ అవకాశాలు, పెరగనున్న రాష్ట్ర ఆదాయాలపై ప్రజలు, నిపుణుల్లో అనేక సందేహాలు నెలకున్నాయి. వాటికి సమాధానం చెప్పాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తుంటే.. స్పందించడం లేదు సరికదా లోకేష్ నాపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. డేటా సెంటర్ వల్ల 200 ఉద్యోగాలు వస్తాయని.. కేబినెట్ మీటింగ్ లోనూ, ఎస్ ఐపీబీలో చెబితే.. అదే టీడీపీ అనుకూల పత్రికల్లో కూడా రాశారు. ఇవాళ టీడీపీ నేతలు 1.90 లక్షల ఉద్యోగాలొస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి.. ఒక సంస్థకు పెద్ద ఎత్తున భూములు, ఇతర రాయితీలు కల్పిస్తున్నప్పుడు ఒకటి మన రాష్ట్రానికి ఉపయోగం, నిరుద్యోగ యువతకు ఏ మేరకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారు? రెండోది రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఎంతన్నది ప్రధానమైన అంశాలు. గతంలో జరిగిన ఎస్ఐపీబీ, కేబినెట్ మీటింగ్ లో రైడన్ అనే సంస్థ ద్వారా 1గిగా వాట్ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేసే క్రమంలో 200 మందికి ఉపాధి కల్పిస్తున్నామని ప్రభుత్వం చెప్పిన విషయాన్ని వారి అనుకూల ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లోనే రాశారు. అయితే లోకేష్ తోపాటు మిగిలిన మంత్రులందరూ కూడా 1.90 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నామని చెబుతున్నారు. నాకున్న సమాచారం మేరకు గూగుల్ కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలప్ మెంట్ సెంటర్లు, డేటాసెంటర్లు, రీసెర్చ్ సెంటర్లలో కలిపి పూర్తిగా ఉన్న ఉద్యోగాలు దాదాపు 1.87 లక్షల మంది ఉన్నారు. అలాంటప్పుడు విశాఖలో రానున్న గూగుల్ డేటా సెంటర్ ద్వారా 1.90 వేల ఉద్యోగాలు వస్తాయని మంత్రులు ఎలా క్లెయిమ్ చేస్తున్నారు. దీనిపై మేం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే... మంత్రి లోకేష్ నన్ను వ్యక్తిగతంగా హేళన చేస్తున్నాడు. నేను హేళన చేయడం మొదలు పెడితే నువ్వు తట్టుకోలేవు లోకేష్.

**గూగుల్ సంస్థతో ప్రకటన ఇప్పించగలరా ?**

మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎన్ని లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయో గూగుల్ తో ప్రకటన చేయించగలరా? మీరు గూగుల్ తో ఆ ప్రకటన చేయిస్తే... విశాఖ వాసిగా నేనే సత్కరిస్తాను. మీరు చెప్పిన మాటలు నమ్మశక్యంగా లేవు. నిజానికి డేటా సెంటర్ ఏర్పాటుకు బాటలు వేసిందే వైఎస్సార్స్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆదాని సంస్థని డేటా సెంటర్ ఏర్పాటుతో పాటు, ఐటీ పార్కు ఏర్పాటుకు కూడా ఒప్పించాం. మా ప్రశ్నలకు సమాధానం లేక.. వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. మేం అడిగిన ప్రశ్నలకు ఎవరు క్లారిటీ ఇస్తారు? ప్రపంచవ్యాప్తంగా అనేక చోట్ల డేటా సెంటర్లు ఉన్నారు. డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్న గూగుల్ లో సెర్చ్ చేసి చూడవచ్చు. 1 గిగావాట్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఎంతమందికి ఉద్యోగాలు వస్తాయని గూగుల్ చేసి తెలుసుకోవచ్చు. మెక్సికో అమెరికా సరిహద్దుల్లో ఉన్న ఎల్ పాసో అనే నగరంలో మెటా సంస్థ 1 గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంది. అది 2028 నాటికి ప్రారంభం కానుంది. అక్కడ ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా 100 నుంచి 200 మంది అని సంస్థే ప్రకటించింది. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నిర్మాణ సమయంలో చాలా ఉద్యోగాలు కల్పిస్తారని చెప్పారు. నిజానికి ఎలా పాసోలో డేటా సెంటర్ నిర్మాణంలో 1500 మంది మాత్రమే ఉన్నారు. మన దగ్గర సాంకేతికత అక్కడి కంటే మన దగ్గర తక్కువ ఉంటుంది కాబట్టి.. 5వేల మందికి నిర్మాణ సయమంలో ఉపాధి దొరుకుతుంది. కానీ మీరు ప్రచారం చేస్తున్న 1.90 లక్షల ఉద్యోగాలకు, మీ ప్రభుత్వ కేబినెట్ మీటింగ్ లో చెప్పిన 200 ఉద్యోగాలకు ఏమైనా పొంతన ఉందా? కనీసం దీనిపైనా అయినా స్పష్టత ఇవ్వండి ? లేదా గూగుల్ సంస్థతో అయినా ఉద్యోగాల కల్పనపై కనీసం పత్రికా ప్రకటన అయినా ఇప్పించండి. అప్పుడు ఈ ప్రాంతానికి చెందిన యువతలో తమకు ఉద్యోగాలు వస్తాయన్న విశ్వాసం పెరుగుతుందన్నారు.


# గంజా ఆయిల్ రవాణా చేస్తున్న ముఠా అరెస్టు..

## ●4 లీటర్ల లిక్విడ్ గంజాయి(హ్యాష్ ఆయిల్) స్వాధీనం



(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

గాజువాక శ్రీనగర్ లో అక్రమంగా లిక్విడ్ గంజాయి టాస్క్ ఫోర్స్ పోలీసులు పక్క సమాచారం తో దాడులు నిర్వహించారు. గార్బేజ్ వెహికల్ పార్కింగ్ యార్డు వద్ద ఒక డికాయ్ ఆపరేషన్ చేసి.నలుగురు వ్యక్తులనునుండి లిక్విడ్ గంజాయి ను స్వాధీనం చేసుకున్నారు. లిక్విడ్ గంజాయితో పాటు నలుగురు నిందితులను గాజువాక పోలీసులకు టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు. నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న 4 లీటర్ల గంజాయి హాయుష్ ఆయిల్,రెండు ద్విచక్ర వాహనలు,6 సెల్ ఫోన్లు సీజ్ చేశారు. అలాగే నగరంలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు రాకుండా ఎవరు వాటి బారిన పడకుండా ఉండాలని పోలీసు కమిషనర్ పటిష్ట చర్యలు తీసుకోనట్లు తెలుస్తోంది. నగర పరిధిలో గంజాయి లేదా ఇతర మత్తు పదార్ధాలు ఎవరివద్దనైనా కలిగి ఉన్నట్లు అనుమానం ఉంటే నేరుగా డయల్ -100/112 కు గాని, సీపీ గారి ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని, అలా సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందనీ నగర పోలీసుల విజ్ఞప్తి చేశారు.



# ఇంకో 200 ఏళ్లు పైకప్పు లీకేజి సమస్య ఉండదు

### -సింహాచలం ఆలయాన్ని సందర్శించిన గంటా

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



పురాతన శాస్త్రీయ విధానంలో సింహాచలం ఆలయం పైకప్పు పనులు చేపట్టడం వల్ల ఇంకో 200 ఏళ్ల పాటు లీకేజీల సమస్య ఉత్పన్నం కాదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పైకప్పు లీకేజీల నివారణ ప్రాజెక్టు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆయన ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ పూనేకు చెందిన లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్ అండ్ రెలిజియస్ ట్రస్టు రూ. 5 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించారని.. నిర్దేశించుకున్న 9 నెలల గడువు కంటే ముందుగానే దాన్ని పూర్తి చేసి ట్రస్టు తన చిత్తశుద్ధి నిరూపించుకుందని ప్రశంసించారు. కరక్కాయ.. సున్నం.. బెల్లం.. బెండకాయ.. జిగురు తదితర పదార్ధాల మిశ్రమాన్ని పైకప్పు మీద పూసి సహజ సిద్ధమైన రీతిలో లీకేజీలు నివారించారన్నారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి తదితర ప్రముఖ ఆలయాల్లో లీకేజీల నివారణ ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయని వివరించారు. గతంలో సిమెంట్, కాంక్రీట్ తో లీకేజీల నివారణ పనులు చేపట్టినప్పటికీ ఫలితం ఇవ్వలేదని.. సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో ఇప్పుడు దానికి పరిష్కారం లభించిందన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులైన వెంకీ హేచరీస్ యాజమాన్యాన్ని.. ప్రతినిధి విశాల్ ను గంటా అభినందించారు. పురావస్తు శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి మాట్లాడుతూ పల్లవులు, చోళులు, ఒరిస్సా గజపతి రాజుల కాలంలో విధానాన్ని లీకేజీ నివారణలో పాటిస్తున్నామని చెప్పారు. ఈ పద్ధతిలో పనులు చేస్తే లీకేజీలు ఉండవని తాము చెప్పిన వెంటనే స్పందించిన గంటా శ్రీనివాసరావుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పైకప్పు కారుతున్న పురాతన దేవాలయాల ప్రతినిధులు ముందుకు వస్తే ఉచితంగా ఆ పనులు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు, ఏ.ఈ.ఓ. తిరుమలేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణ, కార్పొరేటర్ పి.వి. నరసింహం, పార్టీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఉపాధికి రక్షణ కల్పించండి అంటూజోన్ 2 కార్యాలయం వద్ద చిరు వర్తకులు నిరసన




**మధురవాడ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** పేద లైన చిరు వర్తకులు బ్రతుకుల పరిస్థితి దిన దిన గండగా ఉందని చిరు వర్తకులు వాపోయారు. ప్రతి రోజూ జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వారి సిబ్బందితో దాడులు చేయిస్తూ తెచ్చుకున్న సరుకులు, సామాన్లు ఎత్తుకు పోతున్నారని, ఇది అన్యాయమని, కూడా ఈ దాడులు ఆపక పోతే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని సి ఐ టీ యు నాయకులు పీ రాజు కుమార్ హెచ్చరించారు. మిథిలా పురి వుడా కాలని రోడ్డు మార్జిన్ లో ఎవరికి ఇబ్బంది లేకుండా జీవనోపాధి కోసం వర్తకం చేసుకుంటున్న వర్తకులు శుక్రవారం జోనల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాజు కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది వుడా కాలని ప్రాంతంలో ప్రతి రోజు అదే పనిగా చిల్లర వర్తకులను వేధించడం ద్వారా మానసిక వేదనకు గురి అవుతున్నారని ధ్వజమెత్తారు. అప్పులు చేసి తెచ్చుకున్న సరుకులు సిగ్గు లేకుండా ఎత్తుకు పోవడం ఏమిటని ప్రశ్నించారు. దాడులు ఎంత ఎక్కువ చేస్తే అంత ఉధృతంగా పోరాడుతామని తెలిపారు. బ్రతకడానికి చిరు వర్తకం తప్ప మరో మార్గం లేదని తెలియ చేసారు. చిల్లర వర్తకుల ఉపాధికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టీ యు నాయకులు ఎన్ ఆదినారాయణ, రఘు, పీ వరలక్ష్మి, ధనుంజయ రావు. కామేశ్వరరావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు కు ఘన సత్కారం



**ఆరిలోవ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబును ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ మేరకు శుక్రవారం ఆసుపత్రి సమావేశ మందిరంలో సన్మాన సభను నిర్వహించారు. విమ్స్ ఆస్పత్రి ఔట్సోర్సింగ్ సిబ్బంది కు ఐదేళ్లుగా పెండింగ్ ఉన్న పీఎఫ్ డబ్బులను ఆయన చొరవతో తిరిగి సిబ్బంది ఖాతాలో జమ చేసినందుకు గాను కృతజ్ఞత తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఆయన ఆధ్వర్యంలో విమ్స్ ఆస్పత్రిలో పనిచేయటం చాలా సంతోషమని సిబ్బంది తెలియజేశారు. ఆయన డైరెక్టర్ అయిన తరువాత ఆసుపత్రి అభివృద్ధితో పాటు సిబ్బంది యోగక్షేమాలను కొనియాడారు. ఆస్పత్రికి గాని సిబ్బందికి గాని ఏ సమస్య వచ్చినా ఆయనకు ఉన్నత అధికారులతో ఉన్నటువంటి సత్సంబంధాలు ద్వారా వేగంగా పరిష్కారం అవుతున్నాయి అన్నారు.. ఈ మధ్యకాలంలో వైద్యులు జీతాలు పెరగటం అయితేనేమి ఐదేళ్ల పెండింగ్ ఉన్న పీఎఫ్ డబ్బులు తిరిగి ఖాతాల్లో జమ కావటం అయితేనేమి ఇదంతా ఆయన చేసిన కృషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, ఆర్ఎంవో డాక్టర్ శిరీష, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బాధ్యత, ఆస్పటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గా భూమి రెడ్డి వెంకటరెడ్డి



**ఆరిలోవ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు ప్రాంతానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు భూమి రెడ్డి వెంకట్ రెడ్డి కి వైసీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గా నియమితులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి మంచి పదవి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పదవి రావడానికి సహాయ సహకారాల అందించిన విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేకే రాజు, తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మొల్లి అప్పారావు కు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులకు, 13వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ హితమైన గ్రీన్ దీపావళి జరపాలి ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య షారోన్ రాజు




**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** పర్యావరణ హితమైన దీపావళి జరుపు కోవాలని ఏయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార టి. షారోన్ రాజు పేర్కొన్నారు. రానున్న తరాల వారికి ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలన్నారు. అనంతరం ఎడ్యుకేషన్ విద్యావిద్యారులు పర్యావరణాన్ని కాపాడాలని గ్రీన్ దీపావాళి పోస్టర్ ను ఆవిష్కరించచారు. డాక్టర్ ప్రకాష్, డాక్టర్ సాల్మన్, డాక్టర్ రాము, డాక్టర్ ఆ తదితర విద్యార్థులు, ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

# విధాన నిర్ణయాలలో ప్రజాభిప్రాయం తప్పనిసరి

**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** పాలిటిక్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో "ఫ్రమ్ పాలసీ టు ప్రాక్టీస్ డెసిషన్ మేకింగ్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఫీల్డ్ రియాలిటీస్ అండ్ ఫ్యూచర్ పత్వేయ్స్ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ,కేంద్ర మెరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్పోర్ట్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దొడ్డ వెంకట స్వామి,ఐఏఎస్ అధికారి హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాలలో ప్రజల భాగస్వామ్యంతో పాటు పారదర్శకత తప్పకుండా ఉండాలన్నారు. గంజాం జిల్లాలో కలెక్టర్గా పని చేసినప్పుడు ఆయన చేపట్టిన పలు సంస్కరణలు విధి విధానాలు గూర్చి వివరించారు. కలరా వంటి మహమ్మారి వ్యాపించినప్పుడు ఏ విధమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. భారతదేశంలో ఉన్న విద్యా వ్యవస్థకి అమెరికాలో ఉన్న విద్యా వ్యవస్థకు గల తేడాలను వివరించారు. హార్వార్డ్ యూనివర్సిటీలో విద్యావ్యవస్థ తీరుతెన్నులను వివరించారు. విద్యార్థులు తాము వినబోయే పాఠ్యాంశములను ముందుగానే క్షుణంగా అధ్యయనం చేసి తరగతులకు వెళ్లాలని సూచించారు. పొలిటికల్ సైన్స్ సబ్జెక్ట్ వలననే తాను ఐఏఎస్ సాధించాలని విద్యార్థులకు తెలిపారు. పొలిటికల్ సైన్స్ సబ్జెక్టు మీద ఇష్టంతోనే తాను ఈ విభాగంలో పీహెచ్డీ లో చేరానని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలకు జవాబు ఇచ్చారు. ప్రస్తుతం ఆయన విభాగాధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం ఆధ్వర్యంలో పీహెచ్డీ చేస్తున్నారు. తర్వాత ఆయనను బోధనా సిబ్బంది , విద్యార్థులు శాలువా కప్పి మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం అధ్యక్షత వహించి స్వాగతం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహాచార్యులు డా. సత్యనారాయణ, డా.హరీష్, డా. రత్న రాజు, టీటీఏలు డా.నాగరాజు, డా.పీవీరామ్, డా.ప్రియాంక, డా. రంగనాథ రాయ్ , డా.దంతేశ్వరావు, స్కాలర్స్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.






## విద్యార్థి దశలోనే బాల్య వివాహాలపై అవగాహన అవసరం



**భోగాపురం, అక్టోబర్ 17: మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ ఎంతో కీలకమని, అవసరమైన ప్రతి అంశాన్ని విద్యార్థులు గమనించి పెద్దల గౌరవాన్ని స్వాగతించాలని ఐసిడిఎస్ సిడిపిఓ వై లావణ్య సూచించారు. భోగాపురం కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై ఆవశ్యకత అంశాన్ని ఆయా విద్యార్థినులకు తెలియజేశారు. క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని, ప్రతి విషయాన్ని మంచి చెడు మార్గాలను తెలుసుకొని, మనసు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవాణి, రాజేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## నగరపాలక సంస్థలో వైసీపీ పెత్తనం

- అటు వైపు కన్నెత్తి చూడని ఎమ్మెల్యే అదితి
- కూటమి నేతల అసంతృప్తి
- ఇలా అయితే మున్సిపల్ ఎన్నికల్లో ఇబ్బందే

**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 17: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా విజయనగరం నగర పాలక సంస్థలో వైసీపీ పెత్తనం ఏమాత్రం తగ్గడంలేదు. పాలకవర్గం మొత్తం వైసీపీ దే అయినప్పటికీ, కార్యాలయంలో ఏమి జరుగుతుందో తెలియని దుస్థితి టీడీపీ నేతల్లో ఉంది. ఎమ్మెల్యేగా అదితి విజయలక్ష్మి గజపతిరాజు గెలిచిన తర్వాత ఏడాదిన్నర క్రితం నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చారు. నగర పాలక సంస్థ అధికారులు, ఉద్యోగులతో పరిచయం చేసుకునేందుకు వచ్చిన ఆమె ఆతర్వాత అప్పటి నుంచి ఇంతవరకు ఇటువైపు కన్నెత్తి చూడలేదు. నగర పాలక సంస్థ ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ప్రమాణస్వీకారం కూడా చేయలేదు. నగర అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించి అధికార యంత్రాంగానికి మార్గం సుగమం చేయాల్సిన ఎమ్మెల్యే అదితి నగర పాలక సంస్థ సాధారణ పాలకవర్గ సమావేశాలతోపాటు ఇతర కార్యక్రమాల్లో కూడా పాల్గొనక పోవడం పట్ల కూటమి నేతల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీంతో వైసీపీలోని ఒకరిద్దరు పాలకవర్గ సభ్యులు చెలరేగిపోతున్నారు. ఓ సీనియర్ పాలకవర్గ సభ్యుడు నగర పాలక సంస్థ కార్యాలయాన్ని తన గుప్పిట్లో పెట్టుకొని పెత్తనం చెలాయిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఆ కార్పొరేటర్ అండ చూసుకుని కొంతమంది దిగువస్థాయి ఉద్యోగులు పెచ్చు మీరుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం అందరికీ తెలిసినా ఎవరూ పన్నెత్తి మాట అనడం లేదు. దీంతో నగరపాలకసంస్థ పాలన గాడి తప్పే పరిస్థితి ఏర్పడింది. ఇవే పరిస్థితులు ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని కూటమి నేతలు, కార్యకర్తలు గగ్గోలు పెడుతున్నారు.

## క్యూ ఆర్ కోడ్‌తో కల్తీ మద్యానికి బ్రేక్



**చీపురుపల్లి అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పాలసీ ప్రకారం సురక్ష యాప్ ద్వారా కల్తీ మద్యానికి బ్రేక్ వేస్తున్నట్టు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి తెలిపారు. స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో మద్యం షాపుల యజమానులకు, సిబ్బందికి శుక్రవారం సురక్ష సద్వినియోగంపైన అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పాలసీ ప్రకారం చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల 19 షాపులలో ఎక్కడైనా కల్తీ మద్యాన్ని విక్రయిస్తే సురక్ష యాప్ ద్వారా వినియోగదారులు గుర్తించగలరని ఆయన వివరించారు. సెల్ఫోన్ ద్వారా ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకొని క్యూఆర్ కోడ్ పై స్కాన్ చేసిన వెంటనే అది అక్రమ, సక్రమ మద్యమా అనేది తేటతెల్లమవుతుందన్నారు. ఇప్పటికే ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో షాపులు వారిగా నిఘా పెంచి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఏ ఒక్క షాపులోనైనా అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఫిజియోథెరపీతోప్రత్యేక అవసరాల పిల్లల శారీరకాభివృద్ధి



**బాడంగి, అక్టోబర్ 17 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ-1 పి.లక్ష్మణ దొర, ఎంఈఓ-2 ఎం.రాజే శ్వరి పరిశీలించారు. చిన్నారుల శారీరక శక్తిని పెంపొందించడంలో, కండరాల కదలికలను మెరుగుపరచడంలో, సరైన శరీర భంగిమలు అలవర్చుకోవడంలో ఫిజియోథెరపీ ఎంతగానో దోహదం చేస్తుందని ఎంఇఓలు, వైద్యులు డాక్టర్ అఖిల్ వివరించారు. విద్యార్థులకు ప్రాయోగికంగా వ్యాయామ పద్ధతులను చూపిస్తూ శారీరక దృఢతను పెంచే మార్గాలను సూచించారు ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని, ప్రతి ఒక్కరు వీటి ద్వారా లాభపడాలని ప్రతి శుక్రవారం ఈ శిబిరాలను బాడంగి హైస్కూల్లోఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు జి.సరిత, ఎస్.సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అనధికారిక మొక్కజొన్న విత్తనాలు, పురుగుమందుల సీజ్

### - రూ.9,18, 004లు ఉంటుందని అంచనా



**పూసపాటిరేగ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** పూసపాటి రాధ సమీపంలో ఉన్న గాయత్రీ నగర్ లో ఎటువంటి అనుమతులు గాని, లైసెన్సులు లేని ఆడ, మగ మొక్కజొన్న విత్తనాలతో పాటు పురుగుమందు లను మండల వ్యవసాయ అధికారిని నీలిమ సీజ్ చేశారు. కొంతమంది రైతులకు ఆడా, మగా మొక్కజొన్న విత్తనాల వలన అధిక దిగుబడులు వస్తా యని ఎడ్వాంట కంపెనీకి చెందిన నిర్వాహకుల కనకరాజు రైతులను నమ్మించి విత్తనాలను, పురుగుమందులను విక్రయిస్తూ వస్తున్నారు. 300 ఎకరాల్లో మొక్కజొన్న పంటలను వేసిన రైతులు విత్తనాలు సరిగా పుట్టక పోవడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు మండల వ్యవసాయ అధికారిని నీలిమకు ఫిర్యాదు చేయడంతో వీఆర్వో, సిబ్బందితో కలిసి మండల వ్యవసాయ అధికారిని నీలిమ దాడులను నిర్వహించారు. ఆమె నిర్వహించిన తనిఖీల్లో ఇటువంటి అనుమతులు గాని, లైసెన్సు లేకుండా అనధికారికంగా ఆడ మగ మొక్కజొన్న రకంకు సంబంధించిన విత్తనాలతో పాటు పురుగు మందులను విక్రయిస్తున్నట్లు సోదాల్లో బయటపడింది. 2,6,52 కిలోల విత్తనాలతో పాటు పురుగు మందులకు సంబంధించిన 4,08,200 బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారిని నీలిమా తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొక్కజొన్న విత్తనాలతో పాటు పురుగుమందుల అంచనా విలువ రూ.9,18,004 లు ఉంటుందని, సీజ్ చేసిన విత్తనాలను పురుగుమందులను జెసి కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు నీలిమా తెలిపారు.

## పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం



**బొబ్బిలి, అక్టోబర్ 17: మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా సాక్షి దినపత్రిక ప్రధాన కార్యాలయం కార్యాలయం వద్ద పోలీసులు హల్చల్ చేస్తూ పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని, సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం నేతృత్వంలో పోలీసులు కక్ష సాధింపుగా వ్యవహరించడం దారుణమని జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. సాక్షి మీడియాపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించడాన్ని నిరసిస్తూ బొబ్బిలి ఆర్డీవో జెవివిఎస్ రామమోహనరావుకు బొబ్బిలి ప్రెస్ క్లబ్ సభ్యులు, ఇతర జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పత్రికా సోదరులు చుక్క జగన్, రాయగడ జగదీశ్, బంటు కృష్ణమూర్తి, రఫీ, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్సై లోకేష్ కుమార్



**మెరకముడిదాం అక్టోబరు 17 మేజర్ న్యూస్ :** పండగలు, ఇతర కార్యక్రమాలు కు సంబంధించి పోలీసులు అనుమతి తీసుకోకుండా, మండలంలో బాణాసంచా విక్రయాలను చేయకూడదని బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ తెలిపారు .ఎవరైనా విక్రయిస్తే అనుమతులు తప్పనిసరి అని అన్నారు. దీపావళి పండగ సందర్భంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా మందు గుండు సామాగ్రి బాణాసంచా, అమ్మ కూడదని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు. అనుమానం వచ్చిన షాపుల్లో తనిఖీ కూడా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎక్కడైనా ప్రమాదకరమైన సంఘటనలు జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. ఎంతటి వారైనా ప్రభుత్వా అనుమతులు పొందితేనే మందు గుండు సామాగ్రి విక్రయానికి అర్హులని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# బేవరేజేస్ ప్లాంట్ మాకొద్దు

- ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మాణానికి సిద్ధం
- ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకించిన రణస్థలం పంచాయితీ ప్రజలు
- వ్యవసాయమే ముద్దు
- గ్రామస్తుల ఆందోళనల నిరసన



**రణస్థలం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** అంతంత మాత్రం భూగర్భ జలాలతో పాడి మరియు పశువులతో వ్యవసాయం చేసుకుంటూ బ్రతుకుతున్న రణస్థలం మరియు చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం లోని బీర్ కంపెనీకి ఎదురుగా జగనన్న కాలనీ సమీపం లో కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన బ్యారేజెస్ ప్లాంట్ నిర్మించవద్దని రణస్థలం పంచాయతీ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్లాంట్ వద్ద బండిపాలెం, నగర ప్పాలెం, రణస్థలం, జె.ఆర్.పురం గ్రామాల రైతులు, గ్రామపెద్దలు, యువకులు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికే రణస్థలం మండలంలో అనేక రసాయనిక పరిశ్రమలు వలన భూగర్భ జలాలు అడుగంటాయి. త్రాగే నీరు వాతావరణం కలుషితం అయ్యి ప్రజలు అనేక రోగాలతో మంచాన్ని పట్టారు. మండల ప్రజలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్లాంట్ వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, వ్యవసాయానికి నీరు లేక ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాంట్ నుంచి వ్యర్థ జలాలు వెళ్లేందుకు సరైన మార్గం లేదన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా వేల అడుగుల లోతులో బోర్లు ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే యూ.బీ. బీరుల కంపెనీతో భూగర్భ జలాలు అడుగంటు తు న్నాయని ఆ కంపెనీ విడిచిన వ్యర్థాలతో అక్కడ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఆ వ్యర్థాలు వర్షపు నీటితో కలిసి చెరువులలోకి, నీటి మడుగులలోకి చేరడంతో ఆ నీరు తాగి పశువులు వ్యాధుల బారిన పడి చచ్చిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితి మాకు రాకూడదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న ఇటువంటి బేవరేజెస్ ప్లాంటును ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఎలా నిర్మిస్తారని ప్రశ్నిస్తున్నారు. మేము చేస్తున్న ఆందోళన పట్టించుకోకుండా మొండిగా ప్రవర్తిస్తే మా చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలంతా మూకుమ్మడిగా ఆందోళన చేస్తామని గ్రామపెద్దలు పిన్నింటి లక్ష్మునాయుడు, కరిమజ్జి మల్లేశ్వరరావు, కరమజ్జి భాస్కరరావు, మజ్జి రమేష్, చందక రమణ, కరిమజ్జి శ్రీను, దన్నాన సీతారాం, కలిశెట్టి బద్రయ్య మరియు గ్రామ ప్రజలు తెలిపారు.




# కార్యకర్తల కష్టాలకే డిజిటల్ బుక్ రూపకల్పన

- యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

**నరసన్నపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దూకులపాడు గ్రామం లో దూకులపాడు - గొట్టిపల్లి క్లస్టర్ పరిధి రచ్చబండ(కార్యకర్తల తో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో సంక్షేమం కంటే కక్షలకే అధిక ప్రాధాన్యమిస్తున్నారని, వైసీపీ కార్యకర్తలను ఇబ్బందుల గురి చేయడమే కూటమి లక్ష్యంగా పాలను కొనసాగుతుందని,



అందుకోసమే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ఆవిష్కరించారని, కార్యకర్తలకు జరిగిన అన్యాయాలను, కష్టాలను కార్యకర్తలే నేరుగా డిజిటల్ బుక్ లో నమోదు చేయవచ్చునని సూచించారు. కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని భరోసా ఇచ్చారు. వైసీపీ కార్యకర్తలకు రాబోయే జగనన్న పాలనలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. యువతకు కూటమి ప్రభుత్వం మోసం చేసిందని రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అన్ని వర్గాలు వారు తగిన బుద్ధి చెపుతారని అన్నారు . ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్యాం ప్రసాద్ రెడ్డి , ఎంపీపీ అరంగి మురళీధర్ , జెడ్పీటీసీ చింతు రామారావు, మండల అధ్యక్షులు లుకలాపు రవి,రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న,నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు,రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు , ఆల్ ఇండియా తూర్పు కాపు అధ్యక్షులు పతివాడ గిరీశ్వరం , మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు,మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్,మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పాగోటి భరత్, మండల పార్టీ ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, సర్పంచ్లు అల్లు ఆశిరినాయుడు , అవ్వ రవి , రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్ మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాభిమాన్ దివ్యాంగుల గ్రీవెన్స్కు 11 ఫిర్యాదులు

- పెన్షన్లు, బ్యాటరీ ట్రై సైకిల్స్ లకు అర్జీలు

: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, అక్టోబరు 17, మేజర్‌న్యూస్:** పెన్షన్లు కోసం ముందుగా అర్జీలు పెట్టుకున్న అర్జీదారులకు ఇప్పటికే కొంత మందికి పెన్షన్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడవ శుక్రవారం స్వాభిమాన్ దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంత వరకు నిర్వహించే 11 శుక్రవారాల గ్రీవెన్స్ లో 169 అర్జీలు స్వీకరించినట్లు వివరించారు. ఇంత వరకు వచ్చిన అర్జీలలో పెన్షన్లు, మెడికల్, చిన్న చిన్న భూ సమస్యలు, బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, వినికి యంత్రాలు, తదితర వాటిపై వచ్చినట్లు పేర్కొన్నారు. కొంత మంది ఉపాధి అవకాశాలు కోసం అర్జీలు పెట్టుకోగా వారికి నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి విశాఖపట్నంలో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. ప్రతీ నెల జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నామని జాబ్ మేళాల్లోనూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ సమస్యలకు సంబంధించి జిజిహెచ్, డిసిహెచ్ వారితో అక్కడికక్కడే పరిష్కారానికి ఆదేశాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గత నెల మూడవ శుక్రవారం స్వాభిమాన్ కు హాజరై కొన్ని బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ట్రై సైకిల్స్, బ్యాటరీ ట్రై సైకిల్స్ మరమ్మతులకు గురైతే వాటి మరమ్మతులకు జిల్లా పరిషత్ లో ఒక రూం కేటాయించి అక్కడే మరమ్మతులు చేపడతారని చెప్పారు. స్వాభిమాన్ రోజునే ఉద్యోగుల గ్రీవెన్స్ ప్రతీ నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న స్వాభిమాన్ రోజునే ఉద్యోగుల గ్రీవెన్స్ ఉంటుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించే స్వాభిమాన్ కు 11 అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన 11 అర్జీలలో పెన్షన్లు, బ్యాటరీ సైకిల్స్, తదితర వాటి గూర్చి అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అర్జీలు స్వీకరణలో జిల్లా పరిషత్ సిఈఓ సత్య నారాయణ పాల్గొన్నారు. స్వాభిమాన్ లో వైద్య ఆరోగ్య శాఖ, రిమ్స్, ఎస్సీ కార్పొరేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధితులను కేజీహెచ్ లో పరామర్శించిన ఎమ్మెల్యే

**నరసన్నపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం , భవానిపురంలో గౌరమ్మతల్లి అనుపు ఉత్సవాలలో బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విశాఖపట్నం కెజిహెచ్ లో శుక్రవారం పరామర్శించారు.



డీజే సౌండ్ కు భవన పోర్టోకు కూలి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న అగడప్రోలు రాధ, అమృత , సోనిను పరామర్శించారు. చికిత్స పొందుతున్న వీరిరువురి ఆరోగ్యం పట్ల వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సహాయం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా సహాయం అందించేందుకు కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆయనతోపాటు ప్రముఖ వైద్యులు మెండ ప్రవీణ్ కుమార్ ఇతర నాయకులు ఉన్నారు.

# అర్జీలు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**కాశీబుగ్గ, అక్టోబరు 17, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించే అర్జీలు పరిష్కారానికి పోలీసు అధికారులు సత్వర చర్యలు చేపట్టి సత్వరమే పిర్యాదు దారులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కాశీబుగ్గ,టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల కోసం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు నిర్వహించిన ప్రజా పిర్యాదులు కార్యక్రమంలో ఆయా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు పిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు.అర్జీలు స్వీకరించిన వినతలను జిల్లా ఎస్పి స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. ఈ ప్రజా పిర్యాదులల్లో పౌర సంబంధాలు,కుటుంబ,ఆస్తి గొడవలు,మోసపూరితమైనవి ఇతరత్రా అంశాలపై పలు పిర్యాదులు ప్రజల వద్ద నుంచి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించారు.

## బ్రహ్మ శ్రీ పక్కి కూర్మారావు కు జాతీయ నంది అవార్డు



**ఆరిలోవ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** ఆరిలోవ శ్రీహరి నగర్ ప్రాంతానికి చెందిన బ్రహ్మ శ్రీ పక్కి కూర్మారావు కు భజన గాయకులుగా చిక్కడపల్లి, హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ చైర్మన్ వకలా భరణం కృష్ణ మోహన్ చేతుల మీదుగా జాతీయ నంది అవార్డు ఇచ్చారు .గత 20 సంవత్సరాలుగా ఎంతో సాధన చేసి ప్రతి దైవ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ అన్ని కార్యక్రమాలలోనూ తన ఉంటూ ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలు ఎంతో ఆదరాభిమానాలు చూపిస్తున్నటువంటి తరుణంలో విశిష్ట సేవలందించిన బ్రహ్మ శ్రీ పక్కి కూర్మారావు కి గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ నంది అవార్డు పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 45 మందికి అన్ని రంగాలలో ఉన్న కళాకారులకు అన్ని రకముల సేవలు చేసే వారికి, అర్చక వాస్తు పురోహిత జ్యోతిష్య రంగంలో ఉన్నవారికి నంది అవార్డు మరియు నటరాజ్ అవార్డు భారత కీర్తి పురస్కారం వారికి తెలుగు వెలుగు సంస్థ వారు కళాకారులందరికి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు రాష్ట్ర చైర్మన్ పోలోజు రాజకుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పండా, బ్రహ్మశ్రీ డాక్టర్ దైవజ్ఞ శర్మ , రాష్ట్ర జాతీయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రంగిశెట్టి రమేష్ , బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ సెక్యూరిటీ డీన్ గా ఆచార్య ఆషా ఇమ్మానియల్ రాజ్



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం సెక్యూరిటీ డీన్ సి. ఆషా ఇమ్మానియల్ రాజ్ ను నియమిస్తూ ఏయూ వీసీ ఆచార్య జీ.పీ రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈసందర్భంగా ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ఇంటర్ నేషనల్ హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్ఎం యుగంధర్ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ శనివారం బాధ్యతలు తీసుకోనున్నారు.

## అర్ధరాత్రి పారిశుధ్ధ్య పనులు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



రాత్రి పారిశుధ్ధ్య పనులు చిత్తశుద్ధితో నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ పారిశుధ్ధ్య కార్మికులను ఆదేశించారు. గురువారం అర్ధరాత్రి ఆయన సిరిపురం దత్ ఐలాండ్ వద్ద పారిశుధ్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పారిశుధ్ధ్య కార్మికులతో మాట్లాడుతూ రాత్రి నిర్వహించే పారిశుధ్ధ్య పనులు సక్రమంగా చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆదేశించారు. ఒక్కొక్క పారిశుధ్య కార్మికుడు ఎంత పరిధిలో విధులు నిర్వహిస్తున్నారని ,ఏ సమయం నుండి ఏ సమయం వరకు విధుల్లో ఉంటున్నారని ఆరా తీశారు. వారికి అందాల్సిన పనిముట్లు, జీతభత్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాత్రి పూట నిర్వహించే పారిశుధ్య పనులతో నగరం మరింత సుందరంగా కనిపిస్తుందని అన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎంతో బాధ్యతతో విధులు నిర్వహించి విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలని వారికి కమిషనరు ఆదేశించారు.

# టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 28 వినతులు

### - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 28 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న %ూ+=ూ% కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 28 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 06, 3వ జోన్ కు 05, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 06, 6వ జోన్ కు 05, 8వ జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు.. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# ఎన్నికల్లో విజయం ఏకపక్షం కావాలి

### - మండల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో గంటా



**పద్మనాభం, అక్టోబర్ 17,మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. కొత్తగా ఎంపికైన టీడీపీ మండల కమిటీ మండల అధ్యక్షుడు కోరాడ రమణ,ఉపాధ్యక్షుడిగా సబ్బవరపు రాము, ప్రధాన కార్యదర్శిగా ఆవాల గంగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కరిమిరెడ్డి లక్ష్మి, సుంకర పైడి నాయుడు, పైల శ్రీనివాసరావు, కార్యదర్శులుగా కోరుకొండ కృష్ణప్పుడు, మహంతి అప్పల రమణ, పోలిపల్లి మోహన్, కోశాధికారిగా గెద్ద ప్రసాదరావు లతో ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుకు పద్మనాభం మండలంలో శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. భూసేకరణ జరుగుతున్న అనంతవరం, కొవ్వాడ తదితర ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా పరిశ్రమలు స్థాపిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి రూ. 12 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, అందులో రూ. 6 లక్షల కోట్లు విశాఖ పరిసరాల ప్రాంతాలకే వచ్చాయని వివరించారు. 2014 - 19లో మంత్రిగా రూ. 4,700 కోట్లతో భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, అదే స్థాయిలో మళ్లీ పనులు చేసి ఎన్నికల్లో రీ సౌండ్ మెజారిటీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అనంత పద్మనాభస్వామి ఘాట్ రోడ్డులో విద్యుత్ దీపాలను, కొండపై మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పద్మనాభం మండలం టీడీపీకి కంచుకోటని, పార్టీ ఆవిర్భావం తర్వాత ఒక్కసారి మాత్రమే ఈ మండలంలో మెజారిటీ తగ్గిందని గుర్తు చేశారు. కార్యకర్తల అభీష్టానికి అనుగుణంగా మండల కమిటీని నియమించామని, పార్టీని పటిష్టం చేసి స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష తీర్పు వచ్చేలా పని చేయాలన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు తనను పిలిచి విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి పోటీ చేయమన్నారని.. అయితే భీమిలి ప్రజల సంకల్పంతో ఆఖరి నిమిషంలో భీమిలి టికెట్ తనకు ఖరారైందని చెప్పారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. యువ నాయకుడు గంటా రవితేజ మాట్లాడుతూ విశాఖను ప్రపంచ స్థాయి ఐటీ హబ్ గా చేయాలని మంత్రి నారా లోకేష్ ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే ప్రతిష్టాకరమైన గూగుల్ డేటా సెంటర్ భీమిలికి వచ్చేట్టు చేశారన్నారు. కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కురిమిన లీలావతి, మాజీ మండల అధ్యక్షుడు కాళ్ళ నగేష్ కుమార్, మార్కెటింగ్ వైస్ చైర్మన్ పిన్నింటి సత్యనారాయణ, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఓళ్ళ నందిని,పి ఎ సి ఎస్ అధ్యక్షులు మొకర అప్పలనాయుడు(అన్నమయ్య), తెలుగు యువత అధ్యక్షులు కాళ్ళ వెంకట సత్యనారాయణ, పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి నాయుడు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోడిగుడ్డు కథలు చెప్పుకొని తిరిగే వాడికి గూగుల్ విలువ ఏమి తెలుసు

### -మాజీ మంత్రి గుడివాడ అమర్ కు వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ గోపాల్ చురకలు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

కోడిగుడ్డు కథలు చెప్పుకొని తిరిగే మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు గూగుల్ విలువ ఏం తెలుసు అంటూ వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ చురకలు అంటించారు. గూగుల్ సంస్థ ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో మీడియాకు తెలియజేయాలంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన కామెంట్స్ పై ప్రణవ్ గోపాల్ ఘాటుగా స్పందించారు. పచ్చుళ్ళు, బొబ్బట్లు, అప్పడాల పరిశ్రమలు తెచ్చామని గొప్పలు చెప్పుకున్న గుడివాడ అమర్ నాథ్ కు గూగుల్ సంస్థ గురించి ఏం తెలుసు ఎద్దేవా చేశారు. మిగిలిన డేటా సెంటర్ లకు, గూగుల్ గీగా వాట్ డేటా సెంటర్ కు తేడా ఏమిటో కూడా తెలియని వ్యక్తి గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గా చేయటం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో, గూగుల్ రాకతో యావత్ ప్రపంచం విశాఖ వైపు చూస్తుందని అది మింగినపడని వైసిపి మాజీ మంత్రి గుడివాడ అవాక్కులు చెవాకులు పేరుతున్నారన్నారు. గూగుల్ లో ఎన్ని “ఓ” లు ఉంటాయో తెలియని వ్యక్తులు గూగుల్ గురించి మాట్లాడుతున్నారంటూ విమర్శించారు. మర్రి చెట్టు కింద నిలబడి “నీకు ఎన్ని వేర్లు ఉన్నాయో లెక్కించి చెప్పు” అని మర్రి చెట్టు ను అడిగినట్లు గా గుడివాడ అమర్నాథ్ మాటలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ లో మొట్టమొదటి సారి మైక్రోసాఫ్ట్ పెట్టినప్పుడు 25 మందికి ఉపాధి కల్పించిందని , ప్రస్తుతం 10 వేల మంది కి పైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుంది అన్నారు. అలాగే గూగుల్ పెట్టబోయేది అతిపెద్ద ఏఐ హబ్ ను విశాఖ లో గూగుల్ సంస్థ ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పించబోతుందన్న విషయాన్ని అమర్నాథ్ గ్రహించాలన్నారు. విశాఖలో గూగుల్ ప్రభావం ఏ విధంగా ఉంటుందో ఇతర రాష్ట్రాల మంత్రులు, నాయకులకు బాగా తెలుసు అన్నారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో డేటా ఆపరేషన్స్, ఐటీ, నాన్ ఐటీ, ఇంజనీరింగ్, సెక్యూరిటీ, నిర్వహణ, లోకల్ సప్లై చైన్, రవాణా, ఆతిథ్యం, హౌసింగ్, వ్యాపార రంగాల ద్వారా వేలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. విశాఖ లో నిర్మించబోయే సబ్ సీ గేట్ వే ద్వారా ఇప్పటి వరకు సముద్ర గర్భంలో గూగుల్ వేసిన అంతర్జాతీయ సముద్ర కేబుల్స్ తో కనెక్ట్ అవ్వబోతోందని వివరించారు. తద్వారా విశాఖపట్నం ప్రపంచానికి ఏఐ, ఇంటర్నెట్ కనెక్టివిటీ కేంద్రంగా నిలవబోతోందని చెప్పారు. విశాఖ కి ఒక్క గూగుల్ రాకతో ప్రపంచ ఏఐ, ఐటీ సంస్థల చూపు సిటీ ఆఫ్ డెస్టినీ వైపు పడిందన్నారు. వీటితో పాటు రాష్ట్ర ఏకానమీ మెరుగుపడటం, ప్రాంతీయ అభివృద్ధి కి ప్రోత్సాహం ఇవ్వటంతో పాటు, రాష్ట్రంలో ఐటీ, డిజిటల్ సెక్టార్ల అభివృద్ధికి పెద్ద ప్రేరణ ఇస్తుందన్నారు. ఇవేమీ తెలియని గుడివాడ రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిద్దాం, గూగుల్ సంస్థ ను తరిమేసి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుందామనే పనిలో పడ్డారంటూ విమర్శించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఫోటో ను మార్ఫింగ్ చేసి, పిచ్చి పిచ్చి గా సోషల్ మీడియాలో పెట్టడంపై ప్రణవ్ గోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుక్క తిప్పుకోకుండా ఇంగ్లీష్ లో మంత్రి నారా లోకేష్ తో పెట్టుబడులు, ఉద్యోగాలపై ఓపెన్ డిబేట్ కు గుడివాడ గానీ, జగన్ రెడ్డి గానీ రాగలరా అంటూ సవాల్ విసిరారు. గుడివాడ, వైకాపా నేతలు, ఆఖరికి జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నిన రాష్ట్రానికి గూగుల్ రాకుండా ఆపడం ఎవరి తరం కాదంటూ జోష్యం చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని, ఇప్పటికే రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ద్వారా 9.5 లక్షల ఉద్యోగాలు ఇచ్చే సంస్థలతో ఒప్పందాలు కుదిరే అని చెప్పారు. ఫేక్ వార్తలు ప్రచారం చేస్తున్న వైసీపీ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ ను కోరినట్టు ప్రణవ్ గోపాల్ తెలిపారు.




# జీఎస్టీ సేవింగ్స్‌లో భాగంగా నేడు, రేపు అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమంలో భాగంగా, అనకాపల్లిలోని జివిఎంసి రోడ్ (మెయిన్ రోడ్)లో "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్" అక్టోబర్ 18 మరియు 19 తేదీలలో సాయంత్రం 6.00 గంటల నుండి 9.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. తాజాగా తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, వినియోగదారుల్లో సరైన అవగాహన కల్పించడం, అలాగే చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు, గృహాల కోసం లభించే పొదుపుల గురించి స్పష్టతనివ్వడం ఈ ప్రచార లక్ష్యమని ఆమె తెలిపారు. అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్ సందర్భంగా స్థానిక వ్యాపారులు, వ్యాపార సంఘాలు, వాణిజ్య సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఉత్పత్తులు, సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఫెస్టివల్‌లో వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు, తగ్గింపులు, అవగాహన స్టాల్స్, వినోద కార్యక్రమాలు, కస్టమర్ కౌన్సిలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.జీఎస్టీ రేటు తగ్గింపు ద్వారా వస్తువుల ధరలు తగ్గడంతో ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, ఆర్థిక చైతన్యం నెలకొనడం, మరియు పన్ను వ్యవస్థపై విశ్వాసం పెరగడం వంటి ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్"లో పాల్గొని, ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

# మట్టి తంలిస్తున్న మాఫియా పై అధికారుల దాడి

- షిరిడీ ప్యాకేజెస్‌లో అక్రమ తవ్వకాలు
- మైనింగ్ విజిలెన్స్ దాడులు
-200 మెషిన్లు 2,6 లారీలు, జెసిబి 1 స్వాధీనం చేసుకున్నారు
- భారీ స్థాయిలో నష్టపరిహారం చెల్లించవలసి వస్తుందని ఆరోపణలు
- రాంబిల్లి రెవెన్యూ అధికారులకు అప్పగింత

**అచ్యుతాపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** స్పెషల్ ఎకనామిక్ జోన్‌లోని షిరిడీ ప్యాకేజెస్ పరిశ్రమ ఆవరణలో అక్రమ తవ్వకాలు బయటపడ్డాయి. గుట్టుచప్పుడు కాకుండా గ్రావెల్ మట్టిని తవ్వి తరలిస్తున్న నిర్వాహకులపై మైనింగ్ విజిలెన్స్ బృందం గురువారం ఊహించని విధంగా దాడులు చేసింది. రాంబిల్లి మండలం చినపూడి గ్రామ పరిధిలోని ప్లాట్ నంబర్-28లో ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. వెంటనే ప్రాంతాన్ని కొలిచి తవ్వకాల పరిమాణాన్ని రికార్డు చేశారు. నిర్వాహకులకు జరిమానా విధించనున్నట్లు అధికారులు వెల్లడించారు.దాడుల్లో 200 మెషిన్లు, ఒక జెసీబీ, ఆరు టిప్పర్ లారీలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ డీఎస్పీ మురళీ కృష్ణ, భూగర్భగనుల శాఖ అధికారి కె.పి. నాయుడు, సర్వేయర్ మురళీ అంబేద్కర్, సీఐలు అప్పలనాయుడు, రమణయ్య, ఎస్ఐ రవికుమార్, మైన్స్ సిబ్బంది, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ మార్జిన్ కోసం ఏడాదిగా ఎదురుచూపులు!

- అమ్మకాలపై 20 శాతం మార్జిన్ ను వెంటనే అమలు చేయాలి
- వైన్ షాపుల మనుగడను ప్రభుత్వం ఆదుకోవాలి
- నవంబర్ ఒకటి నుంచి మద్యం అమ్మకాలు బంద్ కు పిలుపు?
- అనకాపల్లి ఎక్సైజ్ కార్యాలయం వద్ద మద్యం రిటైలర్ల గోడు



**అనకాపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** లిక్కర్ షాపుల ఏర్పాటు సమయంలో ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలలో లిక్కర్ అమ్మకాలపై 20 శాతం మార్జిన్ ను అమలు చేస్తామని చెప్పి ఏడాది గడచిన నేటివరకు అమలు కాలేదని, ప్రభుత్వం వెంటనే అమలు చేయకపోతే నవంబర్ ఒకటవ తేదీ నుంచి మద్యం షాపులు బంద్ చేస్తామని అనకాపల్లి ప్రాంత రీటైల్ మద్యం షాపుల యజమానులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. స్థానిక ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద డివిజన్ పరిధిలోని లిక్కర్ రిటైలర్లు శుక్రవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించి కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రీటైలర్లు మాట్లాడుతూ మద్యం షాపుల ఏర్పాటు సమయంలో రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం మార్జిన్ ఇస్తామని చెప్పి ఏడాదికావస్తున్నా నేటి వరకూ అమలు చేయలేదని ఫలితంగా మద్యం షాపుల నిర్వహణ కష్టంగా ఉందని వాపోయారు. గత ఏడాది అక్టోబర్ 16 నుంచి రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ ప్రారంభం అయ్యిందని ఈ ఏడాది మార్చి 10 వరకు కేవలం 10 శాతం మాత్రమే ఇచ్చారని, మావాళ్ల కాదు మహాప్రభో అంటే మరో 4 శాతం ఇచ్చారని అంతేగాని ఇస్తామని చెప్పిన 20 శాతం అమలు చేయడం లేదన్నారు. కేవలం ఇన్పుట్ ప్రైస్ మీద మార్జిన్ ఇస్తూ, ఎడిషనల్ ఎక్సైజ్ రిటైల్ ట్యాక్స్ అంటూ తగ్గించేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల పర్మిట్ రూమ్ ల ఏర్పాటుకు ఒక్కొక్క షాపు నుంచి ఏడున్నర లక్షల రూపాయలు వసూలు చేశారని మద్యం షాపుల నిర్వహణ భారం అవుతుందన్నారు. మా కష్టాలను ప్రభుత్వం గుర్తించి వెంటనే 20 శాతం మార్జిన్ను మంజూరు చేయాలని, లేనిపక్షంలో నవంబర్ ఒకటి నుంచి షాపుల దగ్గర మద్యం అమ్మకాలు నిలిపి వేసి బంద్ కు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మల్లునాయుడు, వర్మ, నాయుడు, వేణు, కొటాన అప్పారావు, గోవింద రావు, గొట్టిపాటి రామనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యం

**: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపర, శాఖాపరమైన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండే క్రమంలో, "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యం. ప్రతి పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వ్యక్తిగతంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటాం. ప్రతి విజ్ఞాపనను సానుకూలంగా పరిశీలించి, సమస్య పరిష్కారం వరకు పర్యవేక్షిస్తాను. అందరు సిబ్బంది నిర్మొహమాటంగా తమ సమస్యలను తెలియజేయాలి" అని తెలిపారు. వెల్ఫేర్ డే లో భాగంగా ఎస్పీ తన చాంబర్‌లో సిబ్బందిని వ్యక్తిగతంగా పిలిపించి, వారి అభ్యర్థనలను స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖాధికారులను ఆదేశించి, తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ సిబ్బందికి మరింత అనుకూల వాతావరణం కల్పించేందుకు, ఇలాంటి వెల్ఫేర్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని ఎస్పీ తుహిన్ సిన్హా ఈ సందర్భంగా తెలియజేసారు.

# బాణాసంచా అమ్మకాలకు అనుమతులు తప్పనిసరి

**: సీఐ శ్రీనివాసరావు**



**కొయ్యూరు, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచ దుకాణాల కొరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కొయ్యూరు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. అక్రమంగా అనుమతులు లేకుండా బాణాసంచ విక్రయం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు భద్రత దృశ్య ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణాసంచా అమ్మకం దారులు ముందుగానే అనుమతులు పొందడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరపవచ్చు అని సి ఐ శ్రీనివాసరావు తెలిపారు.

# హైకోర్టు ఆదేశాల ప్రకారం రోడ్డు విస్తరణ బాధితులకు పరిహారం ఇవ్వాలి

**- టీడీఆర్ నోటిఫికేషన్ రద్దుపై హర్షం, సీపీఎం**



**అచ్చుతాపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం–అనకాపల్లి రోడ్డు విస్తరణ లో భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలన్న హైకోర్టు ఆదేశాలను అమలుచేయాలని నిర్వాసితుల సంఘం డిమాండ్ చేసింది. టిడిఆర్ బాండ్లపై ఇచ్చిన నోటిఫికేషన్ హైకోర్టు డిస్మిస్ చేయడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ ఈరోజు మునగపాకలో జరిగిన సమావేశంలో అనకాపల్లి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు నగదు చెల్లించకుండా, టీడీఆర్ లు ఇస్తామనడం ఆమోదయోగ్యంకాదని ఇచ్చిన హామీ ప్రకారం 2013 చట్టం ప్రకారం నిర్వాసితులకు నగదు చెల్లించాలని, విఎమ్ఆర్డిఏ నోటిఫికేషన్ తిరస్కరిస్తూ 14-10-2025న గౌరవ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ, నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము , కో కన్వీనర్ కే రామ సదాశివరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు ,ఎస్ బ్రహ్మాజీ, ఆళ్ల మహేశ్వరరావు ,కే రాము, టెక్కలి జగ్గారావు ,కూండ్రపు సోమునాయుడు ,ఎం వి ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## చురుగ్గా సాగుతున్న అన్న క్యాంటీన్ పనులు.. చొరవ చూపిన ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** సీతంపేట ఏజెన్సీకి గిరిజనులు అనేక పనులపై వస్తుంటారు. సీతంపేట ఐటిడిఏ, తహసీల్దార్, మండల పరిషత్, ఏరియా ఆసుపత్రికి సుదూర ప్రాంతాలనుండి వస్తుంటారు. వీరి ఆకలి బాధలు తీర్చేందుకు స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయ క్రిష్ణ చొరవ చూపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి విద్యా శాఖా మంత్రి లోకేష్ దృష్టికి తీసికెళ్లి సీతంపేటలో అన్నాక్యాంటీన్‌ని మంజూరు చేయించారు. ఇప్పటికే పాలకొండలో అన్నాక్యాంటీన్ నడుస్తోంది. దాదాపు 70లక్షలుతో అన్నాక్యాంటీన్ పనులు జరుగుతున్నాయి.

## తోటపల్లి ఈఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనువాస్

– ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి : నూతన ఈవో శ్రీనువాస్

– అభినందలు తెలిపిన డాక్టర్ డొల్లు పారినాయుడు తదితరులు




**గరుగుబిలి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వర స్వామి ఆలయం నూతన కార్య నిర్వహణ అధికారిగా బండ్లమూడి శ్రీనువాస్ శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా వి.వి.సూర్యనారాయణ విధులు నిర్వహిం చారు. అయితే శంబర పోలమాంబ అమ్మవారి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బండ్లమూడి శ్రీనివాస్ దేవాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు మేరకు తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి దేవ స్థానం ఇంచార్జ్ కార్య నిర్వాహణాధి కారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన బండ్లమూడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈసందర్భంగా తోటపల్లి ఇన్చార్జి ఈవోగా బాధ్యతలు స్వీక రించిన శ్రీనివాస్‌కు టిటిడి ఎస్‌టి ఎగ్జిక్యూ టివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు, మార్కొండ పకీరునాయుడు, మార్కొండ వాసుదేవరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## సీఎం సహాయానిధి చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**సీతానగరం అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మండలానికి చెందిన వావలపల్లి ఆదినారాయణ (లక్ష్మీపురం) కుటుంబ సభ్యులకు 25 వేల 166 రూపాయలు వాకాడ కౌశిక్ కుటుంబ (కృష్ణరాయ పురం) కుటుంబ సభ్యులకు 40వేల 114 రూపాయలు మంజూరైన చెక్కులును శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేతుల మీద పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారన్నారు. అనంతరం ఆయన లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్రని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి,ఎమ్మెల్యే విజయచంద్ర గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గునుపూరు అన్నం నాయుడు. భోగి శంకర్, తెంటూ వెంకటప్ప నాయుడు. రౌతు వేణుగోపాల్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ సేవకు విరాళం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** భగవాన్ సత్య సాయి బాబా ఆశీస్సు లతో సత్య సాయి శివం మందిరం నిత్య నారాయణ సేవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సేవ కోసం కీర్తిశేషులు స్వర్గీయ శిల్లా సూర్య నారాయణ గుప్త గారి కుటుంబ సభ్యులు–శిల్లా రాజ్ కుమారి, శిల్లా మనోహర్, శిల్ల శ్రీనివాసరావు–లక్ష రూపాయల విరాళం కన్వీనర్ .యు. ప్రభాకర్ రావుకు అందజేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా "మానవ సేవే మాధవ సేవ" అనే బాబావారి సందేశం ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమం నిర్వహణలో రమేష్ సాహు, కనకం వెంకటరావు, కిల్లారి రవి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్

– పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రజలు విన్నవించుకున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు అందించిన వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. ఈ మేరకు పార్వతీపురం నియోజకవర్గం లోని సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలాలతో పాటు పార్వతీపురం మున్సిపాలిటీకి చెందిన పలువురు ప్రజలు ఇళ్ల స్థలాలు, భూసమస్యలు, పెన్షన్లు, హౌసింగ్ రుణాలు, సీఎం రిలీఫ్ ఫండ్, ఉద్యోగ అవకాశాలు, తదితర సమస్యలపై వినతులు అందించారు. వచ్చిన వినతులపై సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం చేయడంతో ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్



**బలిజిపేట అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** క్వాంటం యుగం ప్రారంభం: అవకాశాలు మరియు పరిమితులు అనే అంశం పై జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ సెమినార్ స్థానిక ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలలో జరిగింది. ప్రధానోపాధ్యాయులు ప్రసాద రావు అధ్యక్షుతన, జిల్లా సైన్స్ అధికారి జి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నుండి ఇద్దరు చొప్పున మొత్తం 30 మంది విద్యార్థులు 30 మంది గైడ్ టీచర్స్ మొత్తం 60 మంది పాల్గొన్నారు. పరిశీలకులు గా హాజరైన బలిజిపేట మండల విద్యాశాఖధికారి మాట్లాడుతు ఇటువంటి సైన్స్ సెమినార్‌లు విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి ని పెంపందిస్థాయని అవకాశలను అందరు అందిపుచ్చుకోవాలని కోరారు. జిల్లా సైన్స్ అధికారి లక్ష్మణ రావు మాట్లాడుతు ప్రస్తుతం సమాజానికి అవసరమైన అంశాలపై ఇటువంటి సైన్స్ సెమినార్‌లు పెట్టడం ఎంతో ప్రయోజకరమని విద్యార్థుల్లో దాగిఉన్న సృజనత్మాకత ను వెలికితీస్తుందని అన్నారు. సంప్రదాయ ఫిజిక్స్ నుండి క్వాంటం ఫిజిక్స్‌కు మారుతున్న తరుణంలో అంతే వేగంతో అభివృద్ధి జరిగి ఫలాలు అందరికి అందుతాయని అన్నారు. జిల్లా ఎన్‌జిసి కో ఆర్డినేటర్ గోండేల రాజారావు మాట్లాడుతు సమాజ ఉన్నతికి సైన్స్ ఎంతో దోహదపడుతుందని దాన్ని సక్రమంగా వియోగించుకోవాలని .ఈ సెమినార్ లో మొదటి రెండు స్థానాలు పొందిన విద్యార్థులు 18–10–25 న విజయవాడ లోని ఆంధ్ర లయోలా కాలేజీలో జరగనున్న రాష్ట్ర స్థాయి సెమినార్ కు హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్‌కు జ్యూరీ మెంబెర్స్‌గా బి.చిన్నంనాయుడు, ప్రదీప్ కూమర్ పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా రాష్టంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చు

– అవకతవకలకు అడ్డుకట్టు – ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** సీతంపేట మండల పరిధిలో కమ్యూనిటీ హాల్ ఆవరణంలో కూటమి ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్ర వారం జరిగింది. పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు లాంఛనంగా పంపిణీ చేసారు. మండలంలో గల అందరు లబ్ధిదారుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కద్రక మాణిక్యం సీతంపేట ముంత గంగమ్మ, సీతంపేట నిమ్మక దుర్గమ్మ, సీతంపేట ఒత్తిక బోడమ్మ, సీతంపేట అరిక అఖిల, కుసిమి. కుంబిరిక పార్వతమ్మ, కుసిమి, నిమ్మక లక్ష్మి, కుసిమి. సవర జౌనిక , కుసిమి సవర కమల, కుసిమి సవర ప్రభ, కుసిమి సవర పోలమ్మ, పెదరామ సవర భారతి, పెదరామ సవర సుశీల, పెదరామలకు కార్డులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జయ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర



వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నారని, చౌక ధరల ధుఖాణం ద్వారా రేషన్ సరుకులు పక్క దారి పట్టకుండా పారదర్శకంగా పంపిణీ చేయడానికి స్మార్ట్ రేషన్ కార్డులు విధానం మన కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆధునిక సాంకేతికతతో ఎక్కడా ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేనివిధంగా స్మార్ధకార్డులకు రూపకల్పన చేయడం జరిగిందని చెప్పారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా స్మార్ట్ కార్డును ఉపయోగించి రేషన్ తీసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని, శాసనసభ్యుల జయకృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీ కన్య, టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి పడాల భూదేవి, ఏఎంసి చైర్మన్ సంధ్యారాణి, జనసేన మండల అధ్యక్షులు మండంగి విశ్వనాధం, ఐటిడి ఏ టీడీపీ కోర్డినేటర్ ఇమరిక పవన్, టీడీపీ మండల అధ్యక్షులు ఎస్ ముఖలింగం,సర్పంచ్ ఆరిక కళా వతి, జి సి సి మేనేజర్ డి కృష్ణ, ఎస్ టి ఎడ్వాజర్ ఎస్ మాలయ్య, చెంద్ర శేఖర్, బి.సోను, ఎస్మ్ము రళి, రంగనాధ్, బిజెపి నేత జి రావణమ్మ, భాస్కర్త రావు తదితర జనసేన, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డొంకినవలసలో ఉపాధి హామీ పథకం పనుల ప్రణాళిక సమావేశం



**బాడంగి, అక్టోబర్ 17 (మేజర్ న్యూస్)** : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల గుర్తింపు-ప్రణాళిక సమావేశం శుక్రవారం డొంకినవలస గ్రామ పంచాయతీలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో 209 యాక్టివ్ జాబ్‌కార్డులు ఉన్నాయని, వీరి కోసం 69 లక్షల 71 వేల 571 రూపాయల నిధులు అవసరమవుతాయని తెలిపారు. అలాగే 13,625 పని దినాలు సృష్టించాల్సి ఉంటుందని, వాటికి అనుగుణంగా పనులను గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా సీజనల్ ప్లాన్, మ్యాప్, సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ ఆధారంగా గ్రామ అభివృద్ధికి తగిన విధంగా పనులను ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

### బొబ్బిలి, బాడంగి మండలాల సిఆర్‌పిలకు

## తడి-పొడి చెత్త వేరు చేయడంపై శిక్షణ



**బాడంగి, అక్టోబర్ 17 (మేజర్ న్యూస్)** : మండలంలోని కోటిపల్లిలోని ఎల్‌టిసి కేంద్రం వద్ద శుక్రవారం బొబ్బిలి, బాడంగి మండలాలకు చెందిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బాడంగి మండల పరిషత్ అధికారి శంబంగి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికీ తడి చెత్త-పొడి చెత్త వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించటం అత్యంత ముఖ్యమని" తెలిపారు.

సిఆర్‌పిలు ఈ శిక్షణ అనంతరం తమ తమ గ్రామాల్లో డోర్‌స్టెప్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ పాల్ దేవకుమార్, విజయనగరం జిల్లా డిపిఆర్‌సి నుండి ఆర్‌పి తమ్మిరెడ్డి వెంకటరమణ, మరియు పంచాయతీ కార్యదర్శి కేంగువ రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఆర్‌పి లందరికీ పర్యావరణహిత గ్రామాల నిర్మాణంలో తమ పాత్ర ఎంత ముఖ్యమో ఎంపిడిఓ వివరించారు. శుభ్రత, వ్యర్థాల వేరు చేయడం, మరియు పునర్వినియోగంపై వివరణాత్మక సూచనలు సలహాలు ఆయన ఇచ్చారు.

## శారీరక దృఢత్వం క్రీడల ద్వారానే సాధ్యం



**భోగాపురం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్** : నేటి విద్యార్థులు క్రీడలను ప్రతిరోజు దినచర్యలో ఒక భాగంగా చేసుకున్నట్లయితే శారీరక దృఢత్వంతో పాటు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని మండల విద్యాధికారులు రమణమూర్తి, చంద్రమౌళి తెలియజేశారు. భోగాపురం ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, రన్నింగ్, యోగ, చెస్ పోటీలలో అండర్ 14 అండర్ 17 విభాగంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను డివిజన్ స్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు త్రినాథ్, మాతా నవీన్, అడ్డగర్ల వెంకటరావు, క్రీడా పోటీల మండల కోఆర్డినేటర్ నాగన్న, చిన్నారి తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై పోస్టర్ విడుదల చేసిన ఎంపీడీవో రాంబాబు



**తెర్లాం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ 2.0 సంస్కరణ ఫలితంగా క్రీడా సామాగ్రిపై పన్ను భారంలో గణనీయమైన తగ్గుదల చోటుచేసుకుందని ఎంపీడీవో రేగి రాంబాబు తెలిపారు శుక్రవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జీఎస్టీ తగ్గుతలపై గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 18 శాతం ఉన్న పన్ను ప్రస్తుతం ఐదు శాతానికి తగ్గించడం వలన వ్యాపార వృత్తికి మార్గం సుగమం అయిందని ఆయన అన్నారు.

ఇప్పటివరకు అధిక పన్నుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారులు ఇప్పుడు సులభంగా వ్యాపారాన్ని విస్తరించే అవకాశం పొందుతున్నారని ఆయన తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల అమలు తో స్థానిక వ్యాపార రంగం కొత్త ఉత్సాహాన్ని సంతరించుకుంటుందని ఆయన వివరించారు. అదేవిధంగా టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగాల ప్రధాన కార్యదర్శి నర్సు పల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఎన్నో రకాల రాయితీలు పథకాలు ప్రజలకు తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం దే నని కొనియాడారు. అలాగే జిడ్పిటిసి ప్రతినిధి గర్భాపు రామారావు పలు సూచనలు సలహాలు అందించారు. మండల విద్యా శాఖ అధికారి జె త్రినాధ రావు ప్రధానోపాధ్యాయులు ఎస్ఎమ్ రమేష్ స్థానిక ఎంపీటీసీ జి ఆనంద్ సర్పంచ్ బి.రూప అధికారులు, ఉపాధ్యాయులు పీడీలు, పిఇటిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా క్రీడా పోటీలు ప్రారంభం

### - ప్రముఖ రాజకీయవేత్త వెంకటేశ్వర రావు హాజరు - తెర్లాం హైస్కూలులో పోటీలు ఏర్పాటు





**తెర్లాం, అక్టోబరు 17, మేజర్ న్యూస్** : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఉత్తేజానికే తప్ప భవిష్యత్తు కాదని విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలని ప్రముఖ రాజకీయ వేత్త టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగాల ప్రధాన కార్యదర్శి తెర్లాం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక హై స్కూల్ ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరుగు క్రీడా పోటీలకు ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు భవిష్యత్తుని ఇస్తుందని ఆటలు హాయినిస్తుంది తప్ప జీవితాన్ని ఇవ్వదని అది గ్రహించి విద్యార్థులు చదువు పైనే మక్కువ చూపి తమ భవిష్యత్తుని బంగారు బాటగా మలచుకోవాలని సూచించారు.

దేశ విదేశాలలో ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన క్రికెట్ జీవితం కాదని అది ఒక ఆనంద ఆటగానే భావించాలి తప్ప అదే జీవితం అనుకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. మీ జీవిత లక్ష్యం తల్లిదండ్రుల కల నెరవేర్చే విధంగా చదువులు సాగించాలని ఆయన మరోసారి సూచించారు. అదేవిధంగా స్థానిక ఎస్సై సాగర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అనేక రకాలుగా సౌకర్యం ఏర్పాటు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉజ్వలమైన భవిష్యత్తు కోసం చదువులు సాగించాలన్నారు. ముఖ్యంగా సెల్ఫోన్లో విడిచిపెట్టి మీ భవిష్యత్తు ప్రణాళిక పై దృష్టి సారించి చదువుకోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల ఉపాధ్యాయుల పట్ల సత్ప్రవర్తన క్రమశిక్షణ కలిగి ఉండాలని పెద్దలు అంటే గౌరవభావం ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ఎంపీడీవో రేగి రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ తగ్గింపు చేసి వస్తువులు కొనుగోలు పైన భారం లేకుండా అన్ని రకాల వస్తువులకు తగ్గించడం పట్ల ఆయన తమ హర్షం వ్యక్తం చేస్తూ పలు రకాల క్రీడా సామాగ్రిని ప్లాస్టిక్ వస్తువులను ప్రదర్శన ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి త్రినాధ రావు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ ఎమ్ రమేష్ స్థానిక ఎంపీటీసీ జి.ఆనంద్ సర్పంచ్ బోనేల రూప అధికార అనధికారులు క్రీడా పోటీలపై పలు రకాల సూచనలు సలహాలు అందించారు.

అనంతరం ఖోఖో వాలీబాల్ కబడ్డీ చెస్ తదితర పోటీలను అధికారులు ప్రారంభించారు. ఈ పోటీలలో 11 ఉన్నత పాఠశాలలు ఆరు యూపీ పాఠశాల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు హాజరై క్రీడా పోటీలలో భాగస్వాములయ్యారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక అవుతారని మండల విద్యాశాఖ అధికారి జె.త్రినాధ రావు ప్రకటించారు. కార్యక్రమంలో వీరితో పాటు ఎంఈఓ-2 ఆర్.పాపారావు పలు పాఠశాలల పీడీలు పిఇటిలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రెడ్డి స్వాతి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు అంగన్వాడి కార్యకర్త వై శ్రీదేవి. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 20 కోట్ల మంది కార్మికులకు మోడీ ద్రోహం : సిఐటియు నాయకులు




**బొబ్బిలి, అక్టోబర్ 17: మేజర్ న్యూస్** : కేంద్రంలో మోడీ ప్రభుత్వం 20 కోట్ల మంది కార్మికులకు ద్రోహం చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు వి.శేషగిరిరావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇపిఎఫ్ చందదారులు 20కోట్లు మంది, పెన్షనదారులు 52 లక్షల మంది ఉన్నారన్నారు. ఇపిఎఫ్ నిధులు రూ. 25లక్షల కోట్లు ఉంటే 15శాతం నిధులను షేర్ మార్కెట్లో పెట్టేందుకు గతంలో మోదీ నిర్ణయం చేస్తే అక్టోబర్ 13న బెంగుళూరులో జరిగిన సిబిటి సమావేశంలో రూ. 25 లక్షల కోట్లు షేర్ మార్కెట్లో పెట్టేందుకు సిబిటి సమావేశం తీర్మానం చేయడం అన్యాయమన్నారు. ఇపిఎఫ్ కార్మికులు జీవితాలను నాశనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇపిఎఫ్ పెన్షన్ నెలకు రూ. 9వేలు ఇవ్వాలని, షేర్ మార్కెట్లో కార్మికుల సొమ్ము పెట్టవద్దని కోరుతూ నవంబర్ 11న బొబ్బిలి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా, డిసెంబర్ 8,9న చలో ఢిల్లీ నిర్వహిస్తామన్నారు. వీటిని జయప్రదం చేయాలని కోరారు.

## ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ

**చీపురుపల్లి అక్టోబర్ 17 మేజర్ న్యూస్** : పట్టణానికి చెందిన అగస్త్య మూడవ పుట్టినరోజు సందర్భంగా వారి అక్క ఆద్య, తమ్ముళ్లు ఆది, అనంత్ ఆర్థిక సహకారంతో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి లో 52 మందికి అన్న ప్రసాద్ వితరణ శుక్రవారం నిర్వహించారు. 96 వసంతాలు పూర్తి చేసుకున్న వయోవృద్ధులు సిరియాల సన్యాసప్పలనాయుడు ఆశీర్వచనాలతో అన్నప్రాసద పంపిణీ జరిగినది. చీపురుపల్లి కి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుపుతున్న ఉచిత అన్నదాన పంపిణీ కార్యక్రమం నేటితో 700 రోజులు పూర్తి చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సుధీర్, లైన్సక్లబ్ ప్రెసిడెంట్ ఎస్ సన్యాసిరావు, తంగుడు రామకృష్ణ, వి.వి.నారాయణ మూర్తి, కృష్ణమూర్తి, మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి.వి. గోవింద రాజులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## జీఎస్టీ 2.0 సంస్కరణలతోవ్యాపార రంగాలు వృద్ధి



**బాడంగి, అక్టోబర్ 17 (మేజర్ న్యూస్) :** జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా బాడంగి మండల పరిషత్ అధికారి శంబంగి రామకృష్ణ శుక్రవారం స్థానికంగా ఉన్న స్పోర్ట్స్ మెటీరియల్ షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం తీసుకున్న జిఎస్టి2.0 సంస్కరణల ఫలితంగా క్రీడా సామాగ్రిపై పన్ను భారంలో గణనీయమైన తగ్గుదల చోటు చేసుకుంది. గతంలో 18 శాతం ఉన్న పన్ను ప్రస్తుతం 5 శాతానికి తగ్గించబడింది. ఈ నిర్ణయం వ్యాపార వృద్ధికి మార్గం సుగమం చేస్తుంది" అని తెలిపారు. ఇప్పటి వరకు అధిక పన్నుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొన్న వ్యాపారులు, ఇప్పుడు సులభంగా వ్యాపారాన్ని విస్తరించే అవకాశం పొందుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. జిఎస్టి 2.0 అమలుతో స్థానిక వ్యాపార రంగం కొత్త ఉత్సాహాన్ని సంతరించుకుంటోందనిఆయన పేర్కొన్నారు.

### లైసెన్సులు ఉన్నవారు మాత్రమే

## దీపావళి సామాన్లు అమ్ముకోవాల్సి ఉంది



**బొబ్బిలి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** తాత్కాలిక లైసెన్సులు వచ్చిన తర్వాత, దీపావళి వ్యాపారాలు చేసే వారు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సి ఉందని బొబ్బిలి అగ్నిమాపక అధికారి టిఎస్ఎస్ జనార్ధన రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు పూర్తి స్థాయిలో నిఘా ఉంచుతామని నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు దీపావళి క్రాకర్స్ కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, బకెట్తో నీరు దగ్గర పెట్టుకోవాలి, కాళ్లకు చెప్పులు వేసుకోవాలి, కాటన్ దుస్తులు వేసుకోవాలి, చిన్నపిల్లలను దూరంగా ఉంచాలి, పురిల్లులకు, గడ్డివాములకు దూరంగా మతాబులు కాల్చాలని మొదలైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## పత్రికాలపై దాడి ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు



**చీపురుపల్లి అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** పత్రిక ప్రతినిధులపై కేసులు పెట్టి వేధించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని, రాజ్యాంగ విరుద్ధమని తాలూకా జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కర్నూల్ లో జరిగిన సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలకు మూలాలను తెలియజేయాలంటూ అధికారులు పత్రికా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకువచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సందర్భంగా టీజేఎఫ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని చీపురుపల్లి, గరివిడి మెరకముడిదాం, గుర్ల మండలాల పాత్రికేయులు శుక్రవారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో నిరసన వ్యక్తం చేశారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా కాలరాస్తూ అధికార పార్టీ నాయకులు పాత్రికేయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చీపురుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పాత్రికేయులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం కోసం పాటుపడుతున్న పత్రికలపై దాడులను ముక్తఖంఠంతో ఖండిచారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మండల స్థాయి స్కూల్ గేమ్స్

### పోటీలను ప్రారంభించిన ఏఎంసీ మాజీ చైర్మన్ ముత్యాల రెడ్డి



**పూసపాటిరేగ, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదం చేస్తుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి అన్నారు. మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు మండలంలోని కుమిలి జడ్పీహెచ్ పాఠశాలలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఈ స్కూల్ గేమ్స్ కు సంబంధించి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల కలిపి క్రీడా పోటీల ఎంపికలకు హాజరయ్యారు. హాజరైన క్రీడాకారులను ఉద్దేశించి ఏఎంసీ మాజీ చైర్మన్ ముత్యాల రెడ్డి మాట్లాడుతూ జడ్పి ఉన్నత పాఠశాల వివిధ క్రీడలకు పురిటి గడ్డ అని, అటువంటి ఈ గడ్డపై మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. క్రీడలు శారీరిక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా ఎంతో దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రియధాన్యత ఇస్తుందని, క్రీస్తుతో జరగబోయే క్రీడ ఎంపికలలో జిల్లా స్థాయితో పాటు రాష్ట్రస్థాయిలో కూడా విజేతలుగా నిలవాలని ముత్యాల రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఏఎంసీ మాజీ చైర్మన్ ముత్యాల రెడ్డి స్థానిక సర్పంచ్ క్రీడా పోటీల ఎంపికలను లాంఛనంగా ఏర్పాటు చేశారు. ఈ క్రీడా పోటీల ఎంపికలకు మండలంలోని 16 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. అండర్ 14, 17 స్థాయి ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్, చెస్ క్రీడా ఎంపికలు పీడీలు సమక్షంలో నిర్వహించారు. మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లా డివిజన స్థాయిలో ఎంపికలు జరుగుతాయని ఈ సందర్భంగా మండల విద్యాధికారులు రాజ్‌కుమార్, పాపి నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చందక రామకృష్ణ, కుమిలి, రెల్లివలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, శంకర్రావు, పలు పాఠశాలలు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాఠశాల క్రీడలు ప్రారంభం



**చీపురుపల్లి అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** మండల స్థాయి రాష్ట్ర పాఠశాల క్రీడలను మండల విద్యాశాఖ అధికారి బుసినాయుడు, స్థానిక జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి ఉమామహేశ్వరి శుక్రవారం ప్రారంభించారు. అండర్ 14 బాలికలు, అండర్ 17 బాలికలు, అండర్ 17 బాలురకు వాలీబాల్, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, యోగ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్ నిర్వహించారు. ఈ క్రీడల్లో చీపురుపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డివిజనల్ క్రీడా సమన్వయకర్త, మండల క్రీడా సమన్వయకర్త కె మురళీధర్ తో పాటు మండలంలో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులందరు క్రీడలను విజయవంతంగా నిర్వహించారు.

# ప్రభుత్వ పరిధిలోనే వైద్య కళాశాలలు నిర్వహించాలి



**చీపురుపల్లి అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అదీనంలోనే వైద్యాకళాశాలలు నిర్వహించాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామాల వారీగా శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి మండలం అలజంగి, పత్తికాయవలస గ్రామాల్లో వైసీపీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండలం పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, యుత్ అధ్యక్షులు బెల్లాన వంశీ పాల్గొని, రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణ వలన జరిగే నష్టాలను వివరించారు.

ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను గవర్నర్ ద్వారా వినతిపత్రం అందజేయనున్నామన్నారు. ప్రతి గ్రామానికి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రవేటుపరం చెయ్యడం వలన కలిగే నష్టాలను, ఇబ్బందులను ప్రజలకు వివరిస్తున్నామని ఈ సందర్భంగా వారు వివరిస్తూ కోటి సంతకాల సేకరణ 45 రోజుల ప్రజా ఉద్యమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను అడ్డుకుంటామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి ఉంటే 10 మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు పూర్తయ్యేవన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన, సర్పంచ్ రఘుమండ త్రినాథ, రేవల్ల సత్తిబాబు, గవిడి సురేష్, రవి శంకర్, రాము, పనస వినాయక్, వెంకీ, రాంకీ పాల్గొన్నారు.

# అనుమతులు లేని బాణాసంచా విక్రయాలను అనుమతించొద్దు

### ప్లానింగ్ సెక్రటరీలకు కమిషనర్ నల్లనయ్య ఆదేశం



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 17: మేజర్ న్యూస్ :** నగరంలో బాణాసంచా చిల్లర వ్యాపారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించే ప్రసక్తే లేదని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. చిన్న చిన్న బడ్డీలు, తోపుడుబండ్లపై బాణాసంచా అమ్మకాలను చేపట్టకుండా నియంత్రించాలని ప్లానింగ్ సెక్రటరీలు, ప్రజారోగ్య ఉద్యోగులను ఆయన ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో కేఎల్ పురం ప్రాంతంలో అనుమతులు పొందిన పరిమిత దుకాణదారులు మాత్రమే బాణాసంచా విక్రయాలు చేపడతారని, అనుమతి లేని విక్రయాలను నియంత్రించాలని చెప్పారు. న్యూపూర్ణ జంక్షన్, మార్కెట్, ఇతర ప్రాంతాలలో గతంలో మాదిరిగా తోపుడుబండ్లు, బడ్డీలపై బాణాసంచా చిల్లర అమ్మకాలను అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. బాణాసంచా విక్రయాలపై నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి , అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి, హరిబాబు పాల్గొన్నారు.

# బినామీలు కోసమే మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు బాబు కుట్ర

**– ఆయన స్వార్ధానికి పేదలకు వైద్య విద్య దూరం – పేదలకు విద్య, వైదం జగనన్నకే సాధ్యం**

**– వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు, జేడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర**



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** పేదలకు వైద్యం అందకుండా బినామీలు కోసమే మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు. జేడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు. మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర ధ్వజమెత్తారు.మండల పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేద ప్రజలకు విద్య, వైద్యం అందించడం మాజీ సీఎం. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డికే సాధ్యమన్నారు. పేద విద్యార్థులు చదువుకునేందుకు 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడితే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు వాటిని ప్రవేటవరం చేసి కార్పొరేట్కు దాసోహం చేసిందన మండిపడ్డారు. చంద్రబాబు స్వార్ధానికి పేదలకు వైద్య విద్య దూరం చేస్తూ చంద్రబాబు వాటిని ప్రవేట్పరం చేసి కార్పోరేటు దాసోహం చేసిందని మండిపడ్డారు.చంద్రబాబు స్వార్ధానికి పేదలకు వైద్య విద్య దూరం చేస్తూ ప్రవేటు వ్యక్తులకిచ్చి నిర్వీర్యం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ప్రజా వైద్యాన్ని ప్రవేటీకరించే విధానాలను కూటమి ప్రభుత్వం విరమించుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రజా వైద్యం ప్రజలకే చెందాలన్న ఉద్దేశంతో జగనన్న చేపట్టిన కోటి సంతకాల సేకరణలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. గిరిజన విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదు... గిరిజన ఆశ్రమ. ఏకలవ్య. గురుకుల పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదని జేడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర అన్నారు. గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మరణం. వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలైతే కూటమి ప్రభుత్వ పాలకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులు చనిపోవడం. అలాగే వందల మంది శ్రీ విద్యార్థులు అనారోగ్యానికి గురికావడం కూటమి ప్రభుత్వం పాలనలో ' పాఠశాలల్లో నెలకొన్న దారుణ పరిస్థితులకు అద్దంపడుతోందని. విమర్శించారు. బాధిత విద్యార్థులను పరామర్శించడంతో పాటు మృతుల కుటుంబాలకు పార్టీ తరుపున రూ.5 లక్షలు చప్పున్న ఆర్థిక సాయం "అందజేశామని, కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికీ రూ.25 లక్షలు చప్పున్న ఆర్థిక సాయం అందించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు. పీఏసిఎస్ మాజీ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్, పార్టీ యూత్ నాయుకులు చొక్కాపు రామ స్సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తోటలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు



**కొత్తవలస, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండలంలోని ముసిరాం గ్రామ సమీపంలో గల మామిడి తోటలో వెలిసిన దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తవలస పరిసర ప్రాంతాలకు ఆరాధ్య దైవంగా ఉన్న తోటలో దుర్గమ్మకు శుక్రవారం ఆలయ ధర్మకర్త వెంకటరమణ ఆధ్వర్యంలో కొత్తవలస అయ్యప్ప స్వామి సేవ పీఠం స్వాములతో కలిసి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. శుక్రవారం కావడంతో పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ మంతా కిటకిటలాడింది అమ్మవారు శరణు ఘోషతో భక్తులు పరవశించారు కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన అమ్మ వారిని దర్శించుకుంటే సకల కోరికలు తీరుతాయని ఓ నమ్మకం. అనంతరం అయ్యప్ప స్వాములు శరణు ఘోష పాడుకుంటూ కర్పూర హారతి వెలిగించి అమ్మవారికి మంగళహారతి ఇచ్చారు ఈ పూజలో పైల దేముడు స్వామి. కార్పెంటర్ శ్రీను, సోంబాబు, సీతారామస్వామి నాగ సత్యనారాయణ. మరి కొంత మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

**పోలీసుల నిగాకు ఉపయోగపడే**

# డ్రోన్ వితరణ చేసిన మహా మాయ యాజమాన్యం



**లక్కవరపుకోట, అక్టోబర్ 16 (మేజర్ న్యూస్) :** మండలంలోని రెల్లి గౌరమ్మ పేట గ్రామపరిదిలో గల మా మహా మాయ పె ఠ్రో ఎల్లోయ్ కంపెనీ యజమాని అశోక్ కుమార్ అగర్వాల్ పోలీసుల నిఘాను నూతన సాంకేతిక ద్వారా పెంచేందుకు తన వంతు గా సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు.

కంపెనీ ఎచ్ ఆర్ మేనేజర్ కమలా కర్ రెడ్డి ద్వారా అదునాతన కెమెరాలతో కూడిన డ్రోన్ ను శుక్రవారం జిల్లా కేంద్రం లోని ఎస్ పీ కార్యాలయంలో ఎస్పీ ఏ దామోదర్ కి అందజేశారు నేరాల నియంత్రణకి ఉపయోగపడే డ్రోన్ను ఉపయోగ పడే అండీజేసిన అశోక్ కుమార్ అగర్వాల్కి అభినందనలు తెలిపారు.

ఈ డ్రోన్ను ఉపయోగించి ట్రాఫిక్ నియంత్రణ ఉత్సవాల సమయంలో నేరాల నియంత్రణ రద్దీ పర్యవేక్షణ అలాగే నేరాలకు పాల్పడి నేరస్థులు ఎక్కడైనా దాక్కునే సమయంలో వారిని వెతికి పట్టుకునేందుకు ఈ డ్రోన్ ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు. ప్రస్తుతం అందు బాటులో వున్నా సాంకేతికను ఉపయోగించి నేరాలను నియంత్రించి శాంతి భద్రతలను కాపాడి ప్రజలు ప్రశాంతం గా జీవించేలా చేయడమే మా భాద్యత అని ఎస్పి తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఈ డ్రోన్ని పోలీసులకు అందజేశాము అని భవిష్యత్తు లో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేస్తామని ఎండీ సురేష్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీపి సౌమ్య లత విజయనగరం డిఎస్పి ఆర్.గోవిందరావు ఎస్ కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు సిఐ లీలా రావు, ఎల్.కోట ఎస్ఐ నవీన్ పడాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నేడు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో**

# స్వచ్ఛత కార్యక్రమం

**– హాజరు కానున్న జిల్లా కలెక్టర్**



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 17: మేజర్ న్యూస్ :** నగరంలో మూడవ శనివారం ఉదయం 8 గంటలకు గాంధీ విగ్రహం (ఎన్.సి.ఎస్ థియేటర్ సమీపంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తామని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, పారిశుధ్య కార్మికులను సన్మానిస్తారని, అనంతరం హాజరైన వారితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయిస్తారని వివరించారు. అదేవిధంగా ఆ ప్రాంగణంలో మొక్కలు నాటి ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు.

**పట్టణంలోని మెకానిక్ షాపుల యజమానులతో**

# పట్టణ సిఐ సతీష్ కుమార్ సమీక్ష



**బొబ్బిలి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాలు మేరకు, బొబ్బిలి పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ అయిన కే సతీష్ కుమార్, బొబ్బిలి టౌన్లో ఉన్న అన్ని మెకానిక్ షాప్ల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా యాక్సిడెంట్ అయిన వెహికల్స్ రిపేర్కు వస్తే వెంటనే స్టేషన్కి తెలియపరచాలని, దొంగిలించిన లేదా అనుమానిత వాహనాలు సమాచారం పోలీస్ స్టేషన్కు ఇవ్వాలని, నెంబర్ ప్లేట్స్ లేని వెహికల్స్, సైలెన్సర్ సరిగా లేని వాహనాలు గురించి సమాచారం తెలియపరచాలని, మెకానిక్ షాపులు దగ్గర ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తెలియజేశారు.

# మందు గుండు సామాగ్రికి అనుమతులు తప్పనిసరి

**ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు : భోగాపురం సిఐ దుర్గాప్రసాద్**



**భోగాపురం, అక్టోబర్ 17: మేజర్ న్యూస్ :** దీపావళి సందర్భంగా మందు గుండు సామాగ్రి అమ్మేవారు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని భోగాపురం సిఐ కె.దుర్గాప్రసాద్ హెచ్చరికలు జారీ చేశారు. స్టేషన్ హౌస్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతి పత్రాలు లేకుండా ఎవరైనా సామాగ్రి అమ్మినట్లయితే వారిపై చట్టం పరమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, మండల ఎగ్జిక్యూటివ్ అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నట్లయితే మందుగుండును విక్రయించేందుకు అనుమతులు ఇస్తామని, లేదంటే గతంలో మందు గుండు సామాగ్రి వలన జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని వారిపై క్రిమినల్ చర్యలకు వెనకాడేదే లేదన్నారు.

# కూటమి ప్రభుత్వం భావ ప్రకటన స్వేచ్ఛను హరించడం తగదు



**నెల్లిమర్ల, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం భావ ప్రకటన స్వేచ్ఛను హరించడం తగదని నెల్లిమర్ల విలేకరులు అన్నారు. ఈ మేరకు తహశీల్దార్ శ్రీకాంత్ కి శుక్రవారం వినతిపత్రం అందించారు. పత్రికలు అనేవి ప్రజా పక్షమని వృత్తి నిబద్ధతను కొనసాగిస్తున్న 'సాక్షి' మీద ప్రభుత్వం కక్షకట్టడం అప్రజాస్వామ్యమన్నారు. వార్తలు సహేతుకంగా లేవని భావించినప్పుడు వివిధ వేదికల ద్వారా వాటిని ఖండించాలని హితవు పలికారు. అటువంటి ప్రజాస్వామ్య పద్దతులను పక్కనపెట్టి అక్రమకేసులు పెట్టి వేధింపులకి దిగడం భావప్రకటనా స్వేచ్ఛను కాలరాయడమే అవుతుందన్నారు. రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన నకిలీ మద్యం మాఫియాపై ప్రచురించిన కథనాలకు సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిని కూటమి ప్రభుత్వం వేధిస్తోందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక కథనాలు ప్రచురించినందుకు పోలీసులతో నోటీసులు జారీ చేస్తూ ఇబ్బందులు పెడుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులను, పత్రికాస్వేచ్ఛను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఏపీడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షులు ఆరిపాక రాము, నెల్లిమర్ల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, సూర్య విలేకరి పతివాడ రాజారావు, సాక్షి విలేకరులు పక్కి సురేష్, కలిశెట్టి బాబూరావు, ప్రజాశక్తి విలేకరి కొండల సీతారాం, జనం విలేకరి భాస్కరరావు ఉన్నారు.

## చినభోగిలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

### – పరిశీలించిన ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్



**సీతానగరం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చినభోగిలలో పంచాయతీలో శుక్రవారం నాడు డ్రైడే ఫ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కురుమాన రాధ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఎల్ఎన్ ప్రసాద్ పరిశీలించారు. అదే విధంగా ఫ్రైడే ఫ్రైడే కార్య క్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పెంట తిరుపతిరావు ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని పక్కా కాలువల్లో ఆయిల్ బాల్స్ రిలీజ్ చేశారు. పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించాలనిపక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీని పరిశీలించిన తహసీల్దార్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలో నాగ వంశపు వీధి సెగిడి వీధి ప్రాంతాల్లో ఉన్న రేషన్ షాపులను తహసీల్దార్ రాధా కృష్ణ మూర్తి తనిఖీ చేసి అక్కడ పంపిణీ అవుతున్న స్మార్ట్ కార్డులను పరిశీలించారు. రేషన్ కార్డుదారులతో మాట్లాడి కార్డు ఎలా వాడాలో తహసీల్దార్ వారికి వివరించారు. అందరికీ సక్రమంగా కార్డులు అందించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడండి. పట్నంలో పెద్ద కాపు వీధి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను తాసిల్దార్ రాధాకృష్ణమూర్తి పరిశీలించారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి పిల్లలకు ఇక్కడే భోజనం అందించాలా చూడాలన్నారు. వంట ఉండే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మరుగుదొడ్లు అద్వానంగా ఉండడంతో శుభ్రం చేయాలని సూచించారు.

## రేషన్ వ్యవస్థలో పారదర్శకం కోసం స్మార్ట్ కార్డులు

### టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు



**సీతానగరం అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** రేషన్ వ్యవస్థలో పారదర్శకం కోసమే స్మార్ట్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు అన్నారు. ఈ మేరకు మండలంలో శుక్రవారం సుమిత్ర పురం గ్రామంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రేషన్ స్మార్ట్ కార్డుల ద్వారా ఎక్కడైనా రేషన్ తీసుకుని అవకాశం ఉందని ప్రతి కార్డుపై ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ఉంటుందని దాని ద్వారా రేషన్ కార్డుదారులు ప్రభుత్వం నిర్వహిస్తున్న చౌక దుకాణాల ద్వారా సరుకులను విడిపించుకోవచ్చని దీనివల్ల బయోమెట్రిక్ ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులతో పాటు టిడిపి నాయకులు గ్రామ పెద్దలు ఫీల్డ్ అసిస్టెంట్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో శ్రీవారి కళ్యాణోత్సవానికి సన్నాహాలు





**సీతంపేట, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** సీతంపేటలో వేంచేసిన శ్రీ ఏడు కొండల వెంకటేశ్వర స్వామి ఆలయం అధికారుల నేతృత్వంలో స్వామివారి కళ్యాణోత్సవం జరిపేందుకు ఏర్పట్లు జరుగుతున్నాయి. పాలకొండ సబ్ కలెక్టర్, ఐటీడీ ఏ ఇంచార్జ్ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో సీతంపేట బాలురు ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో కళ్యాణోత్సవం జరిపేందుకు నిశ్చయించారు. ఈ మేరకు సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాల ప్రాంగణం జేసి బిలుతో చదును చేస్తున్నారు. ఆలయ ఏఈఓ జగన్మోన్ ఆచారి, ఆలయ సిబ్బంది బాలచెందర్, రెడ్డెప్పలు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. కళ్యాణోత్సవం తేదీ ఇంకా ఖరారు కావాల్సి ఉంది.

## కొంకడివరంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీవో జి.పైడితల్లి

### – సర్పంచ్ అల్లు అప్పలనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం – కార్యదర్శి బొంతల వైకుంఠ రావు ఆధ్వర్యంలో ర్యాలీ



**గరుగుబిల్లి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకడివరం గ్రామ పంచాయతీలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రైడే ఫ్రైడే కార్య క్రమంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీలించారు. అదే విధంగా ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎంపీడీవో జి పైడితల్లి, సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠరావులు పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ లోని పక్కా కాలువల్లో ఆయిల్ బాల్స్ రిలీజ్ చేశారు. పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించాలని తెలిపారు. పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించా లని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో తదితరులు గ్రామ పంచాయతీ కార్య దర్శి బొంతల వైకుంఠ రావు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిపై

## కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ కమిటీ మరియు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పద్మభూషణ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మండలం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్, విహెచ్‌పిఎస్ అనుబంధ సంఘాల మరియు ఎమ్మార్పీఎస్ మన్యం జిల్లా అధ్యక్షుడూ బోసు మన్మథరావూ మాదిగ డిమాండ్ చేశారు. దీనిపై పాలకొండ తహసీల్దార్ రాధాకృష్ణమూర్తికి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూబుదాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలన్నారు. అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సినియర్ జడ్జిలతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అక్టోబర్ 7, 2025 రోజున భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డారని, ఋదాడి అనాగరికమైందన్నారు. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని స్పష్టం చేశారు. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని, అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించాలన్నారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారని తెలిపారు. ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కళింగ ప్రేమభూష,, నులక జోడు ప్రదీప్ కుమార్, యందవ సుదర్శన్ రావు , సారికి రమేష్, సార్ సంజీవి, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ నంది పురస్కారం అందుకున్న బండారు వెంకటరామ దుర్గా ప్రసాదరావు

**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం లో సింగన్నవలస గ్రామానికి చెందిన బండారు వెంకటరామ దుర్గా ప్రసాదరావు కు భజన గాయకుల కళాకారుడిగా మరియు వాయిద్య కళాకారుడిగా గత 50 సంవత్సరములుగా ఎంతో సాధన చేసి ప్రతి దైవ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ అన్ని కార్యక్రమాలలోనూ తన ఉంటూ ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలు ఎంతో ఆదరాభిమానాలు చూపిస్తున్నటువంటి తరుణంలో విశిష్ట సేవలందించిన బండారు వెంకటరామ దుర్గా ప్రసాదరావుకు గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ నంది అవార్డు పురస్కారం ఈరోజు త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి హైదరాబాద్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 45 మందికి అన్ని రంగాలలో ఉన్న కళాకారులకు మరియు అన్ని రకముల సేవలు చేసే వారికి, అర్చక వాస్తు పురోహిత జ్యోతిష్య రంగంలో ఉన్నవారికి నంది అవార్డు మరియు నటరాజ్ అవార్డు భారత కీర్తి పురస్కారంవారికి తెలుగు వెలుగు సంస్థ వారు కళాకారులందరికి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు రాష్ట్ర చైర్మన్ పోలోజు రాజకుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పండా, బ్రహ్మశ్రీ డాక్టర్ దైవజ్ఞ శర్మ, రాష్ట్ర జాతీయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రంగిశెట్టి రమేష్, బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చు

## - విద్యార్థుల ఆరోగ్య పరిశీలన - డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు




**పార్వతీపురం,కొమరాడ,అక్టోబర్17, మేజర్ న్యూస్ :** వసతి గృహ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ యస్. భాస్కరరావు సూచించారు. కొమరాడలో గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా ఆర్.బిఎస్.కె ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు తో కలిసి శుక్రవారము సందర్శించారు. హాస్టల్ యొక్క ప్రాంగణం, పరిసరాలు , వంటగది , సిక్ రూమ్,టోయిలెట్స్ నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతీ వారము వసతి గృహాల్లో డ్రైడే పాటించాలన్నారు.త్రాగు నీరు,నాణ్యతా పరీక్షలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది నిర్వహించిన హెల్త్ స్క్రీనింగ్ ను తనిఖీ చేసి గుర్తించిన ఆరోగ్యసమస్యలను తదితర వివరాలపై ఆరాతీశారు. విద్యార్థులతో మాట్లాడి, ఆరోగ్య సమాచారము తెలుసుకున్నారు. ప్రతీ వారము వైద్య సిబ్బంది,విధిగా వసతి గృహాలను సందర్శించి,విద్యార్థుల ఆరోగ్యవివరాలు తెలుసుకోవాలని,పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం పచ్చ కామెర్ల లక్షణాలు,జాగ్రత్తలు తెలియచేసే కరపత్రాలను, విద్యార్థులకు,ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు.కామెర్ల లక్షణాలు గుర్తిస్తే తక్షణమే తెలియజేయాలని వైద్య ,వసతిగృహ సిబ్బందికి ఆదేశించారు.జ్వర నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డా. యమ్.చాంద్, ప్రిన్సిపాల్ డి.లక్ష్మణ రావు,ఆరోగ్య పర్యవేక్షకులు నర్సింగరావు,నిర్మల,వార్డెన్ హేమలత,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఫ్రైడే డ్రైడే పరిశీలన :** పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చని డిఎంహెచ్ఓ డా. యస్. భాస్కరరావు పేర్కొన్నారు . గంగరేగువలస లో డ్రైడే నిర్వహణ తీరును శుక్రవారము ఆఖస్మికంగా పరిశీలించారు.నీటి తొట్టెలు, కాలువలు నిశితంగా పరిశీలించి వైద్యసిబ్బందికి, స్థానికులకు తగు సూచనలు చేశారు.లార్వా గుర్తించిన ప్రదేశాన్ని వెక్టర్ కంట్రోల్ హైజీన్ యాప్‌లో నమోదు చేసి పంచాయితీ సిబ్బందితో కలసి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా ఎన్సీడి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

## - వయోజన విద్యా డైరెక్టర్ వైకుంఠ రావు



**సీతంపేట అక్టోబర్ 17 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్యుల మహిళను అక్షరాస్యులు గా తీర్చిదిద్దాలని వయోజన విద్యాడైరెక్టర్ వైకుంఠ రావు హితవు పలికారు. ఉల్లాస్ కార్యక్రమంలో 120మందికి శిక్షణ శుక్రవారం ఇచ్చారు. మహిళలలు బస్ ఎక్కాలన్న చదువు వస్తే ఎక్కడికి బస్ వెళ్తుందని తెలుస్తాదని, పెన్షన్ తీసుకొనే వారు వేలి ముద్రలు వేస్తున్నారని, మహిళా సంఘ సభ్యుల్లో నిరక్ష రాస్యులు ఉన్నారని, వారందరిని అక్షరాస్యులుగా మార్చే బాధ్యత వాలంటీర్ల పైనే ఉందని వైకుంఠ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి బావిలో క్లోరినేషన్‌కు చర్యలు

## - ఎంపీడీవో పైడితల్లి,సర్పంచ్ అల్లు అప్పలనాయుడు
## - గ్రామ పంచాయతీ కార్యదర్శి వైకుంఠరావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకడివరం గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రై డే సందర్భంగా మంచి నీటి బావిలో క్లోరినేషన్ చేయించేందుకు తగు చర్యలు చేపట్టారు.ఈమేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠరావు తగు చర్యలు చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం రక్షిత మంచినీటి పథకంలో క్లోరినేషన్ చేయించడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠ రావు తెలిపారు. మంచినీటి బావిలో క్లోరినేషన్ చేయించడంతో పాటు పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి బొంతల వైకుంఠరావు తెలిపారు.అదే విధంగా గ్రామ పంచాయతీలో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.

# జీవో నెంబర్ 21 తక్షణమే రద్దు చేయాలి



**తెర్లాం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆటో కార్మికుల నిరసన కార్యక్రమం లో జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం తెర్లాంలో ఆటో కార్మికులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం దగ్గరున్న ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతీ ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం కింద 25000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని సంక్షేమం బోర్డు ఏర్పాటు పెనాల్టిలు ఈ చలానాలు పెంచుతూ పెట్టిన జీవో నెంబర్.21 రద్దుచేయాలని అని అన్నారు. గ్రీన్ టాక్స్ టోల్ ఫ్రీ టాక్స్‌లు కూడా రద్దు పరచాలన్నారు. ఓలార్ రాపిడ్ ఓబార్డ్ వంటి యాప్స్ రద్దు చేయాలి ఆర్డీవో పోలీస్ వేదింపులు స్థలాలు కేటాయించి పార్కింగ్ లు ఏర్పాటు చేయాలని పెట్రోల్ డీజిల్ స్పేర్ పార్టులు ధరలు తగ్గింపు వాహనాలు కొనుగోలుకు వడ్డీలేని రుణాలను ప్రభుత్వం అందించాలని వారు తమ డిమాండ్లను ప్రకటించి వారు తమ వినతి పత్రాన్ని సంభందిత అధికారులకు అందించారు.

# నేడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## - ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



**గరుగుబిల్లి, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెళ్ళండిచారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీల పరిధిలోని ర్యాలీలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఆయా గ్రామ పంచాయతీల్లో కార్యక్రమంను పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యకాధికారులను నియమించామన్నారు. కార్యక్రమ వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత గ్రామాలకు సంబంధించిన ప్రత్యేకాదికారులు తెలియ జేయాల్సి ఉందన్నారు.

# పంచరామాలు క్షేత్ర దర్శనం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**విజయనగరం టౌన్ అక్టోబరు 17 మేజర్ న్యూస్ :** రానున్న కార్తీక మాసంలో పంచారామాల సందర్శన క్షేత్రాలుగా పేరుగాంచిన అమరావతి (అమరేశ్వరుడు), పాలకొల్లు (క్షీరరామలింగేశ్వరుడు), భీమవరం (సోమేశ్వరుడు), ద్రాక్షారామం (భీమేశ్వరుడు), సామర్లకోట (కొమరలింగేశ్వరుడు) పుణ్యక్షేత్రాలను సందర్శించే విధంగా ప్రత్యేక బస్సులు యొక్క గోడపత్రికను ప్రజారవాణా అధికారిని జి.వరలక్ష్మి కాంప్లెక్స్ ఆవరణ ఆవిష్కరించారు. సూపర్‌లగ్జరీ, అల్ట్రాడీలక్స్, బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కార్తీక మాసంలో ప్రతి ఆదివారం అక్టోబర్ 26, నవంబర్ 02, 09,16 తేదీల్లో సాయంత్రం 4గంటలకు డిపో నుండి బయలుదేరి మంగళవారం వేకువజామున తిరిగి విజయనగరం చేరుకుని విధంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూపర్ లగ్జరీ రూ.2000 అల్ట్రాడీలక్సు 1950 గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిక్కెట్లు కొరకు www.apsrtconline.in లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా లేదా మీదగ్గరలో ఉన్న డిపోకి వెళ్ళి టిక్కెట్లను బుక్ చేసుకొనే సౌకర్యం కల్పించబడినది. మరిన్ని వివరాలకు 7382924103 ,9440359596, 9959225620 సంప్రదించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు అసిస్టెంట్ మేనేజర్ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇంతింతై వటుడింతై ఎదిగిన చిట్టిబాబుకు ఘన సన్మానం



**విజయనగరం టౌన్, అక్టోబరు 17, మేజర్ న్యూస్ :** ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో దోహాలో నవంబర్ మొదటి వారంలో జరుగనున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబుకు అవకాశం లభించటం ముదావహమని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్, జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి పేర్కొన్నారు. ఈరోజు ఉదయం తెలుగు భాషా పరిరక్షణ సమితి సమితి ఆధ్వర్యంలో గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన అభినందన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ బాలల కోసం ,మహిళల కోసం ,దళితుల హక్కుల కోసం అనునిత్యం పోరాడే చిట్టిబాబు ఇంతింతై వటుడింతై ఎదిగారని అభివర్ణించారు .చిట్టి బాబు మాట్లాడుతూ తనకు అరుదైన అవకాశం లభించినందుకు గర్వపడుతున్నానని దానిని సద్వినియోగం చేసుకుంటానని పేర్కొన్నారు . ఈ అభినందన సభలో వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్రాదేవి , మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ జనార్ధన్ నాయుడు ,రచయిత డాక్టర్ జక్కు రామకృష్ణ, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఓమ్మి రమణ, గురజాడ ఇందిర,వెంకటేశ్వర ప్రసాద్ దంపతులు, ప్రముఖ న్యాయవాది దాసరి పద్మ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బెంచ్ సభ్యులు సురగాల చిట్టిబాబు, డొమెస్టిక్ వర్కర్స్ ఫారం జిల్లా కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా కార్యదర్శి ఎంపీ రాజు, గీతాంజలి శ్రీనివాస్, రచయిత కాగుపాటి నారాయణ మూర్తి, బొంగ భానుమూర్తి, వై పోలయ్య, యు రాము తదితరులు పాల్గొన్నారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన ఎక్స్ గ్రేషియా

## బాధిత కుటుంబాలకు అందజేత







**పార్వతీపురం, అక్టోబర్ 17, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శాసన మండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ ద్వారా కురుపాం మండలం దండుసూర గ్రామంలో గిరిజన గురుకుల పాఠశాలలో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మరణించిన అంజలి, కల్పన విద్యార్థినుల కుటుంబాలను కలిసి ఒక్కొక్కరికి 5 లక్షలు చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు పరిక్షిత్ రాజు, విజయనగరం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర, ఎమ్మెల్సీ విక్రాంత్ , మాజీ శాసనసభ్యులు కళావతి, అలజంగి జోగారావు , శంబంగి చిన అప్పలనాయుడు, జిల్లా ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గర్భాంలో అండర్ 14,17 ఆటల పోటీలు



**మెరకముడిదాం, అక్టోబరు 17, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మరియు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా, నిర్వహించిన అండర్ 14 అండర్ 17 ఆటలు పోటీలు గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక నాయకులు మండల అధ్యక్షులు ప్రతినిధి తాటి వేణుగోపాలరావు మాజీ ఎంపీటీసీలు తాటి శ్రీధర్, రావు, సత్తారు జగన్ మోహన్ రావు, సత్తారు. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ పోటీలలో మండలం లో ఉన్న అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల, కస్తూరి బా గాంధి పాఠశాల, ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు ఇప్పలవలస అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. బాలమిత్ర హైదరాబాద్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమము లో వారి ప్రతినిధిగా రెడ్డి శంకర్రావు, స్పోర్ట్స్‌కు సంబంధించిన దుస్తులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, మండల క్రీడా సమన్వయకర్త పి. పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం.చంద్రశేఖర్ ధర్మశ్రీనుతో పాటు మండలంలో అన్ని పాఠశాలల పీడీలు, పిఈటిలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మండల స్థాయి క్రీడోత్సవం

**లక్క వరపు కోట, అక్టోబర్ 16 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండల కేంద్ర ఏపీ మోడల్ స్కూల్లో శుక్రవారం ఉదయం ఎల్ కోట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలను శృంగవరపుకోట నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి లాంచన ప్రాయంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కర్రెడ్ల ఈశ్వరరావు, బిజెపి నాయకులు నాయకులు డి సూర్యారావు, ఎంఈఓ జి శ్రీనివాసరావు, ఏపీ ఎంఎస్ వైస్ ప్రిన్సిపాల్, ఎల్ సాజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఏ వేణుగోపాలరావు మరియు ఇతర పాఠశాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ క్రీడల్ని ఉద్దేశించి ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి వ్యక్తి వికాసానికి శారీరక దారుఢ్యా డానికి ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడల ద్వారా మీరు సాధించిన యోగితా పత్రాలు అటు ఉన్నత చదువులకు ఇటు ఉన్నత ఉద్యోగాలకు ఎంతగానో ఉపయోగపడతాయని,ఏ రాష్ట్రంలోని విధంగా మన మన రాష్ట్రంలో స్పోర్ట్స్ కోట 3% మన ప్రియతమ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఇస్తున్నారని, క్రీడల్లో అందరూ రాణించి మన మండలానికి జిల్లాకి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ పోలుప ర్తి వెంకట్రావు మాట్లాడుతూ ఈ క్రీడల్లో ఏడు పాఠశాల నుంచి 150 మంది బాలు రు పాల్గొన్నారు వారికి ఏపీ మోడల్ స్కూల్ వారు మిడ్ డే మీల్స్ ద్వారా భోజనాలు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఎల్ కోట మండలం



క్రీడా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఈ క్రీడల్లో 7 విభాగాలు కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్,చెస్ యోగ, అథ్లెటిక్స్ పోటీల్లో నువ్వా నేనాఅనట్టు క్రీడాకారులు అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీపడ్డారని ఇందులో గెలుపొందిన క్రీడాకారులు త్వరలో జరగబోవు విజయనగరం డివిజన్ సాయి పోటీల్లో వీరు పాల్గొంటారని అన్నారు. ఈ పోటీలను జి.శ్రీనివాసరావు (గోల్జాం,) గాడి రవికుమార్ గంగుబూడి వి. వెంకటరమణ (కొట్టాడ),జానపరెడ్డి సూరిదేవుడమ్మ (కేపీ రేగ,) జయలక్ష్మి (ఏపీ మోడల్ స్కూల్ ఎల్ కోట )లు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. శనివారం ఉదయం 9. 00 గంటలకు బాలికలకు ఏపీ మోడల్ స్కూల్ ఎల్.కోటలో క్రీడలు నిర్వహిస్తామని శ్రీరాములు తెలియజేశారు.

## అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

### – బొబ్బిలి రూరల్ సిఐ నారాయణరావు



**బాడంగి, అక్టోబర్ 17 (మేజర్ న్యూస్) :** దీపావళి పండుగ సందర్భంలో మండల పరిధిలో అనుమతి లేకుండా బాణాసంచా విక్రయాలు చేయకూడదని బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరి పట్టైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శుక్రవారం ఆయన బాడంగి మండలంలోని రావివలస గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి బాణాసంచా నిల్వలు, అనుమానిత ప్రదేశాలు ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ "ప్రభుత్వ అనుమతి లేకుండా బాణాసంచా, మందుగుండు సామాగ్రి తయారు మరియు అమ్మకం పూర్తిగా నిషేధం. లైసెన్సు ఉన్న వ్యాపారులు కూడా అన్ని రకాల సేఫ్టీ నిబంధనలు, ప్రమాద నివారణ చర్యలు తప్పనిసరిగా పాటించాలి," అని సూచించారు.అనుమానాస్పద స్థలాల్లో ఆయన గృహాలనూ పరిశీలించి, గ్రామస్థులకు పలు సూచనలు సలహాలు సూచించారు. "ఎంతటి వారైనా చట్టం ముందు సమానమే. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరు బాణాసంచా అమ్మినా కఠిన చర్యలకు గురికావాల్సిందే," అని ఆయన స్పష్టం చేశారు.అంతేకాకుండా, స్థానిక ప్రజలకు రోడ్డు భద్రత, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాడంగి పోలీసులు ఆయనతో పాటు పాల్గొన్నారు.



## పెదమానాపురం తాత్కాలిక సర్పంచ్‌గా గొటివాడ సుందరమ్మ

దత్తిరాజేరావు (మేజర్ న్యూస్) : పెదమానాపురం గ్రామ పంచాయతీ తాత్కాలిక సర్పంచ్ గా గొటివాడ సుందరమ్మను నియమిస్తూ జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పెదమానాపురం గ్రామ సర్పంచ్ గొటివాడ దాసు మరణించినందున, ఉప సర్పంచ్ గురుబిల్లి ఆదినారాయణ ను కాన్ఫిడెన్స్ మోసన్ అనుసరించి తొలగించినందున, పెదమానాపురం గ్రామ పంచాయతీ తీర్మానం ప్రాప్తికి ఒకటవ వార్డు మెంబర్ గొటివాడ సుందరమ్మను తాత్కాలిక సర్పంచి గా నియమిస్తూ, అలాగే చట్టం పరిధిలో సర్పంచ్ విధులు బాధ్యతలు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## లే అవుట్ల రెగ్యులరేషన్ స్కీంపై సమీక్ష నిర్వహించిన మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి, అక్టోబర్ 17: మేజర్ న్యూస్ :** అన్ని సచివాలయాలు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వారితో లేఅవుట్ రెగ్యులేషన్స్ స్కీం పై మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఇప్పటివరకు వచ్చిన అప్లికేషన్స్ , గుర్తించిన అనధికార లేఔట్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొత్త అప్లికేషన్స్ వచ్చేలా ప్రయత్నం చేయాలని దానికోసం ప్రజలకు అవగాహన కల్పించే ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. ప్రభుత్వం వారు జారీచేసిన ఎల్ఆర్ఎస్ స్కీము యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకొని, 7% ఫీజుతో అనధికార లేఔట్‌లో తమ యొక్క ప్లాట్లను రేగులరైజ్ చేసుకోవలసినదిగా తెలియజేశారు.

దీనిపై ప్రతి సచివాలయములో ఇప్పటి వరకు ఎల్ఆర్ఎస్‌లో ఆమోదం పొందిన లేఔట్‌ల వివరాలు అందుబాటులో వుంచుతామని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో కూడా సదరు వివరములు ఫ్లేక్స్ రూపంలో ఏర్పాటు చేస్తామని, ఎల్ఆర్ఎస్‌పై అవగాహన నిమిత్తం అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు టిపిఎస్ తెలియజేశారు. నిర్మాణ దశలో వున్న భవన నిర్మాణాల దగ్గర ఆమోదం పొందిన భవన నిర్మాణ అనుమతులను ఫ్లెక్సీ రూపములో పెట్టాలని ఆదేశించియున్నారు. నిర్మాణ అనుమతికి విరుద్ధముగా నిర్మించే భవనాలకు నోటీసులు జారీ చేసి కోర్టు కేసులు వేయవలసినదిగా ఆదేశించియున్నారు. వార్డు ప్రణాళికా కార్యదర్శులు ప్రతి రోజు తప్పక తమ వార్డులలో క్షేత్రస్థాయి పరిశీలన చేసి ప్రతి విషయం పై అధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలసినదిగా ఆదేశించియున్నారు.

# సాంకేతిక రంగంలో స్వయం సంవృద్ధి సాధించాలి

-దేశీయ సాంకేతికతలు అభివృద్ధి సాధిస్తున్నాయి

-సమిష్టిగా పనిచేస్తే మరింత వేగవంతమైన ఫలితాలు వస్తాయి

- డైరెక్టర్ జనరల్ ఎన్.ఎస్ ఎం ఆర్.వి హర ప్రసాద్




**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 17, మేజంన్యూస్:** సాంకేతిక రంగంలో స్వయం సంవృద్ధి సాధించాలని, స్వదేశీ సాంకేతిక ప్రగతి శరవేగంగా జరుగుతోందని డి.ఆర్.డి.ఓ డైరెక్టర్ జనరల్ ఎన్.ఎస్ ఎం డాక్టర్ ఆర్.వి. హర ప్రసాద్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఎన్.ఎస్.టి.ఎల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అకడమిక్ కాన్ఫరెన్స్ 2025 ను శుక్రవారం అయిన ఏ.యూ కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ వి.హర ప్రసాద్ మాట్లాడుతూ భారత్ నవతరం, భవిష్యత్ సాంకేతికతలపై పూర్తిస్థాయిలో పట్టు సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా డ్రోన్ దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని తెలిపారు. దేశీయంగా అభివృద్ధి చేసిన పలు సాంకేతికతలు సమర్ధవంతంగా వినియోగించి సత్ఫలితాలను సాధించిన విధానాన్ని వివరించారు. డి.ఆర్.డి.ఓ సమిష్టిగా విశ్వవిద్యాలయాలు సాంకేతిక విద్యాసంస్థలతో కలసి పరిశోధనలు నిర్వహించే దిశగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 100 విద్యాసంస్థలకు చెందిన 500 మందికి పైగా ప్రతినిధులు ఒకరోజు సదస్సులో భాగస్వాములు అవుతున్నారని చెప్పారు. భవిష్య సవాళ్లకు అనుగుణంగా మన దేశీయ సాంకేతిక వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. నీటి లోపల లోతైన ప్రదేశంలో సమాచారాన్ని సంగ్రహించి, విశ్లేషించే నూతన వ్యవస్థలు, స్టెల్త్ టెక్నాలజీ, సెన్సార్లు వంటివి దేశీయంగా అభివృద్ధి చేయడం, వినియోగించడం జరుగుతోందని తెలిపారు. పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు, స్టార్ట్ అప్ లతో సమిష్టిగా పనిచేస్తే మరింత వేగంగా దేశీయ సాంకేతికతను అభివృద్ధి చేయడం సాధ్యపడుతుందని అన్నారు. జలాంతర్గాములలో వినియోగిస్తున్న సెన్సార్లు, శత్రుదేశాలు గుర్తించలేని విధంగా అభివృద్ధి చేసిన సాంకేతికతలను వివరించారు. దేశీయంగా అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలు మన దేశ అవసరాలకు వినియోగించడం తో పాటు, విదేశాలకు ఎగుమతి చేసే దిశగా కూడా దేశం అడుగులు వేస్తోందని ఇప్పటికే పలు క్షిపణులను ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్న విధానం ప్రస్తావించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ళ ఘన చరిత్రను కలిగి ఉందని ఇటువంటి సందర్భంలో ఏయూ తో కలసి పనిచేసే దిశగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. మల్టీ డిసిప్లినరీ యూనివర్సిటీగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తనదైన ఖ్యాతిని ఏ.యూ కలిగి ఉందని చెప్పారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ సాంకేతికతలో స్వీయ వికాసం కలిగి ఉండాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల నుంచి నూతన సాంకేతికతలను అభివృద్ధి చేసే దిశగా పరిశోధనలో పెరగాలని సూచించారు. వికసిత్ భారత లక్ష్యాలను చేరుకోవాలంటే దేశీయంగా సాంకేతిక ఆవిష్కరణలు, అభివృద్ధి విస్తృతంగా జరగాలని చెప్పారు. ఎన్ ఎస్ టి ఎల్ తో సంయుక్తంగా విద్యాసంబంధ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. భవిష్యత్ తరానికి అవసరమైన సాంకేతికతలను అభివృద్ధి చేసే దిశగా శాస్త్రవేత్తలు, నిపుణులు ఈ సదస్సులో చర్చిస్తారని చెప్పారు. డి ఆర్ డి ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మను కోరుల్లా వర్చువల్ విధానంలో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రానున్న రోజుల్లో 100 పేటెంట్లు సాధించడం లక్ష్యంగా కలిసి పనిచేయాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించే విభిన్న పరిశోధనల ఫలితాలు సమాజానికి ఉపయుక్తంగా నిలపాలని చెప్పారు. సాంకేతికతలో ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారతదేశాన్ని నిలపాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ దిశగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో విభిన్న వ్యవస్థలను బలోపేతం చేస్తుందని చెప్పారు. ఈ ప్రక్రియలో భాగంగా దేశీయ శాస్త్ర పరిశోధనా సంస్థలు ఎంతగానో అభివృద్ధి చెందాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఆవిష్కరణలు, నోబెల్ బహుమతులు సాధించడం వెనుక ఉన్న పరిశోధనలలో మన భారతీయులు భాగం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎం ఎస్ టి ఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణరావు, కార్యక్రమ సమన్వయకర్త ఆచార్య టి.వి.కె భాను ప్రకాష్, ఏ.ఐ.ఓ-ఎన్.ఎస్.టి.ఎల్ శాస్త్రవేత్త వివిఫ్ సాజీ, డిప్యూటి ఏ.ఐ.ఓ-శాస్త్రవేత్త టి. వేణుగోపాలరావు, డి.ఆర్.డి.ఓ శాస్త్రవేత్తలు రాజేష్ యాదవ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిథులను సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎన్.ఎస్.టి.ఎల్ కి సంబంధించిన వివిధ ప్రాజెక్టులపై డి ఐ ఏ- సి ఓ ఈ సెషన్ నిర్వహించారు. ఎన్ ఆర్ బి అంశాలపై నిపుణులు ప్రసంగం చేశారు. మధ్యాహ్నం సెషన్ లో భాగంగా ఎన్.ఎస్.టి.ఎల్ కి సంబంధించిన వివిధ ప్రత్యేకమైన అంశాలను చర్చించారు. చివరగా సదస్సులో శాస్త్రవేత్తలు అందించిన ప్రసంగాలు, వివరించిన అంశాలకు అనుగుణంగా పలువురు ఆచార్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను అందించారు.

# ఇస్లాం పేటలో సీమంతాలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఓ నీలవేణి



**పెదగంట్యాడ, అక్టోబర్ 17, మేజంన్యూస్:** 8వ రాష్ట్రీయ పోషణ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఇస్లాం పేటలో జరిగిన కార్యక్రమంలో పి వో నీలవేణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇస్లాం పేటలో గురువారం జరిగిన కార్యక్రమంలో 20 మంది గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ నీలవేణి మాట్లాడుతూ ముఖ్యంగా గర్భవతులు పోషకాహారం తీసుకోవాలని , ఈ గర్భవతుల సంరక్షణలో భర్తల పాత్ర కూడా ఎక్కువగా ఉందని ఆమె అన్నారు. పెందుర్తి సిహెచ్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ అసలు జంక్ ఫుడ్స్ తీసుకోకూడదని, షుగర్ కూడా ఎక్కువ తీసుకోకూడదని సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. ఎంఈఓ 2 గర్భిణీ స్థాయి నుండి పౌష్టికాహారం తీసుకుంటే సమాజానికి మంచి బిడ్డను అందించిన వాళ్ళు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20 మంది గర్భవతులకు సామూహిక సీమంతాలు చేశారు. తల్లులు, భర్తలు అందరూ హాజరయ్యారు. సందర్భంగా ద్విచక్ర వాహనాల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత, మానస, లక్ష్మి, చెల్లయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీళ్ల బోరు బాగు చేయించిన డిప్యూటీ మేయర్



**పెదగంట్యాడ, అక్టోబర్ 17, మేజంన్యూస్:** గ్రేటర్ విశాఖ 64వ వార్డు జాలారి పల్లిపాలెం గ్రామానికి చెందిన మెగా ఫ్యాన్స్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఒలిశెట్టి కోదండ రావు మంచినీళ్లు బోరు చాలా రోజుల నుండి పాడయిందని జనాలకు నీళ్లకు ఇబ్బంది అవుతుందని 64 వ వార్డు ప్రెసిడెంట్, విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంట్ అధికారి ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్యకి తెలియజేశారు.ఆయన వెంటనే ఈ విషయాన్ని డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి బోరింగ్ కి కావలసిన కొత్త పైపులు, కొత్త బాడీ సెట్ తెప్పించి బోరింగ్ బాగు చేయించారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ బంగారు రాజు చేయగా నడుపు రాజులు,యశ్వంత్, శ్రీను,మహేష్, పెంటయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో బొండా జగన్నాధం



**గాజువాక, అక్టోబర్ 17, మేజంన్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి పాత వడ్లపూడి ప్రాంతంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని, మన చుట్టు ప్రక్కన ఉన్న చెత్తాచెదారం మరియు మంచినీటి నిలవలలో పుట్టే దోమలు హానికరమైన జ్వరాలు కలిగిస్తాయని వాటిని నివారించుకోవడానికి మనం వారానికి ఒక్క రోజైన ఈ మంచి నిలవలను శుభ్రపరచుకుంటే విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజు,కణితి ఈశ్వరరావు,జాన్ రమేష్, ఆదినారాయణ, సన్యాసిరావు, కనకరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆనందపురం హైస్కూల్‌లో ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు



**ఆనందపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభించారు కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మి, ఎంపీటీసీ రమాదేవి పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహామూర్తి, ప్రసాద్ బుజ్జి తదితరుల పర్యవేక్షణలో, ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, భాస్కరరావు, ముత్యాల నాయుడు శంకర్రావు విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం అండర్ 14 బాలల విభాగంలో కబాడీ, వాలీబాల్, త్రో బాల్, కోకో రన్నింగ్ వంటి పోటీలు నిర్వహించబడ్డాయి. మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు దాతల సహకారంతో విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు కూడా కల్పించబడ్డాయి. ఈ క్రీడా పోటీలు ఈ నెల 24 వరకు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోరాడ రాజబాబు, వైయస్సార్సీపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, ఎంఈఓ జోగేంద్ర రావు గంగరాజు స్కూల్ కమిటీ చైర్మన్ బి లక్ష్మి, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, ఎంపీటీసీ కొట్యాడ రమాదేవి రెడ్డి బాబు , కొట్యాడ సత్యమూర్తి సిహెచ్ సూరిబాబు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం

- కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధి లో గల ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్టాప్ దగ్గర గల జీవీఎంసీ కల్యాణ మండపంలో శుక్రవారం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు పోషణ మాసం 2025 ముగింపు సందర్భంగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ సొంత నిధులతో 35 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ కమిషనర్ కనకమహలక్ష్మి,ఎఫ్.ఆర్.యు డాక్టర్ అనిత, యూపీహెచ్సీ డాక్టర్. కిరణ్ లలిత, సిపిడిఓ నీలిమ, ఏసిడిపిఓ శ్రీ లలిత, అంగన్వాడి సూపర్వైజర్ వినిష, పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భిణీ పోషకాహార విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, డాక్టర్ల సలహాలు సూచనలతో గర్భిణీ స్త్రీలు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఆర్పీలు మహిళా పోలీసులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబుజా గంగవరం గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు దాని పర్యవసానాలపై అవగాహన సదస్సు

**అతిథిగా హాజరైన 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి**



**పెదగంట్యాడ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 75వ వార్డులోని శీకువానిపాలెము గ్రామములో గ్రామ కమిటీ ఆధ్వర్యములో అంబుజా గంగవరం సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు, దాని వలన స్థానికులకు ఎదురయ్యే ఇబ్బందులపై శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు అతిథిగా హాజరైన 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఏర్పాటు స్థానికులకు ఇబ్బందికరమైన విషయం అని దీనిని స్తానిక శాసన సభ్యుల దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. ప్రజలు కూడా ముక్త కంఠంతో దీనిని వ్యతిరేకిస్తున్నారని దీనిని ప్రతిబించేలా ప్రతి ఒక్క బాధితుడు తమ కుటుంబ సభ్యులతో పాటు తమ నిరసనను ప్రజా ప్రతినిధులకు , ప్రభుత్వానికి తెలియ చేయాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా బాధిత గ్రామాలు అన్ని ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించుకుని అందరూ కలిసికట్టుగా తమ వేదనను,నిరసనను మన ప్రజా ప్రతినిధులకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అంబుజా సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ వ్యతిరేక పోరాట కమిటీ తరపున పులి వెంకట రమణారెడ్డి,ధర్మాల కనక రెడ్డి,నామాల అర్జున్,ప్రకాష్ పాల్గొన్నారు ఈ సమావేశములో గ్రామ పెద్దలు పిల్లి మహాలక్ష్మీ, అండిబోయిన రాము నాయుడు సారిపల్లి నాయుడు, అప్పారావు,అప్పలరాజు,చిన్న,నాయకులు భాస్కర్ రావు,యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వెయ్యాలనుకోవడం సిగ్గు చేటు



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకు..టీడీపీ సిండికేట్ నకిలీ మద్యం దోపిడీని కప్పిపుచ్చేందుకు చంద్రబాబు సర్కారు పోలీసు జులంతో బరి తెగిస్తోంది. రాజ్యాంగ హక్కులను కాలరాసేందుకు తెగబడుతోంది. నకిలీ మదయం దారుణాలను వెలుగులోకి తెస్తున్న 'సాక్షి' పత్రికపై కక్ష సాధింపు చర్యలకు తెగిస్తోంది. మద్యం ప్రియుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ మద్యం మాఫియాపై పోరాడుతున్న సాక్షిపై అధికార మదంతో విరుచుకుపడుతోంది. ప్రజల హక్కుల కోసం, ప్రజా ప్రయోజనాల కోసం పోరాడుతున్న 'సాక్షి' గొంతుక నొక్కడానికి కూటమి ప్రభుత్వం మరోసారి పోలీసులను ప్రయోగిస్తూ..సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డికి ఆంధ్రప్రదేశ్ పోలీసులు బీఎన్ఎస్ఎస్ 179(1), 94 సెక్షన్ల కింద రెండు వేర్వేరు నోటీసులు జారీ చేశారు. వరుసగా రెండు రోజుల పాటు నెల్లూరు పోలీసులు సాక్షి ఎడిటర్‌కు, నెల్లూరు బ్యూరో ఇన్‌చార్జికి నోటీసులు ఇచ్చి బెదిరింపులకు గురి చేశారు. ఇలాంటి చర్యలతో పత్రికా సేవచ్ఛకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో..స్వేచ్ఛాయుత జర్నలిజాన్ని కోరుతూ..మీడియాని అణిచివేసే ధోరణికి ఇకనైనా ఆపాలని నినదిస్తూ..వివిధ జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహ వేదికగ నిరసన తెలిపారు. చేతికి సంకెళ్లు వేసుకుని..నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టిన జర్నలిస్టుల సంఘాలు..జర్నలిస్టులు నిరసన ప్రదర్శన చేశారు. నశించాలి..నశించాలి చంద్రబాబు నిరంకుశ పాలన నశించాలి. అక్షరంపై దాడి సిగ్గు సిగ్గు. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లా?.. సిగ్గు సిగ్గు. సాక్షిపై దాడులు ఖండించాలి. అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా పలు జర్నలిస్టు సంఘాల నాయకులు మాటాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న చర్య సిగ్గమాలిన చర్య. సాక్షి ఎడిటర్‌పై పెట్టిన కేసులు భేషరతుగా ఎత్తివేయాలి.ఆర్టికల్ 19(1) కింద రాజ్యాంగం ప్రసాదించిన పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటన హక్కులను పాశవికంగా కాలరాస్తూ, కుతంత్రాలకు తెగబడుతోంది. 80 ప్రశ్నలిచ్చి అప్పటికప్పుడు సమాధానం చెప్పమన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న నిర్వాహకంపై ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు ఎమ్ఆర్ఎన్ వర్మ, సత్యనారాయణ, రామచంద్ర రావు, పి.నారాయణ, గంట్ల శ్రీనుబాబు, రవికాంత్, సాంబ, కీర్తన్, ప్రసాద్,బంగారు అశోక్, వేణుగోపాల్ కోనేరుతో పాటు సాక్షి ఉత్తరాంధ్ర క్లస్టర్ ఇన్‌చార్జి కేజీ రాఘవేంద్రారెడ్డి, సాక్షి టీవీ బ్యూరో చీఫ్ నాయుడు, పలు పత్రికల జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను హరిస్తే సహించం

**- గాజువాక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన**

**- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎంఆర్ఓకి వినతి**



**గాజువాక, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో పత్రికలపై దాడులు సర్వసాధారణ మయ్యాయి. నిస్వార్ధంగా వాస్తవాలను అక్షర రూపంలో సమాజానికి మేలుకొలుపుతూ నాలుగో స్థంబంగా వున్న జర్నలిజంపై ప్రభుత్వాలు అజమాయిషి చేస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛపై పోలీసులు చేస్తున్న ధమనకాండ మంచి పద్దతి కాదని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం గాజువాక శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కే రాము, గాజువాక శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కే.పరశు రాం, బి. లీలావరప్రసాద్ శుక్రవారం గాజువాక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సాక్షి దినపత్రిక ఎడిటర్, నెల్లూరు బ్యూరోపై అక్రమ కేసులు తగదని నినాదాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ యూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా గాజువాకలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వరుసుగా సాక్షి పత్రిక విలేకర్లకు నోటీసులు ఇవ్వడంతో ఇలాంటి చర్యల వలన పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ,ఈ నేపథ్యంలో,స్వేచ్ఛాయుత జర్నలిజాన్ని కోరుతూ, మీడియాని అణిచివేసే ధోరణి ఇకన్కైనా ఆపాలని నినాదిస్తూ నిరసన వ్యక్తం చేసారు. అనంతరం గాజువాక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాము మాట్లా డుతూ పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని, కక్ష సాధింపు ధోరణితో ఏకపక్షంగా ఒకే పత్రికపై దాడి చేయటం సరికాదని, విలేకరులు ప్రభుత్వంపై ఏమైనా తప్పుడు కథనాలు రాస్తే దానిని న్యాయపరంగా ఎదుర్కొని, తగిన విధంగా చర్యలు చేపట్టాలి అని అన్నారు. గాజు వాక శాఖ అధ్యక్షు, కార్యదర్శులు మాట్లాడుతూ విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తూ వాళ్లపై కేసులు నమోదు చేసి పత్రికా స్వేచ్ఛను భంగం కలిగించడం సరికాదన్నారు. ఇదే విధంగా కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయబడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజె గాజువాక శాఖ సభ్యులు,సాక్షి నాయుడు, ప్రసాద్, శ్రీను, జాషువా, శశి, కృష్ణ,శిరీష, పవన్, సురేష్, అమిత్, వాసు, ప్రసాద్, అప్పలరాజు, శివ, మూర్తి,వివిధ పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చెయ్యండి - మంత్రి నారాయణతో గంటా భేటీ



**విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రగతిపై మున్సిపల్ మంత్రి పి.నారాయణతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం భేటీ అయ్యారు. కొత్తగా అనేక అంతర్జాతీయ ప్రాజెక్టులు భీమిలి పరిసరాల్లో ఏర్పాటు కానున్న నేపథ్యంలో వాటికి అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పన తదితర అంశాలు చర్చకు వచ్చాయి. భీమిలిలో మూడు ప్రధానమైన రోడ్ల విస్తరణ పనులు సాధ్యమైనంత త్వరగా మొదలుపెట్టాలని గంటా పేర్కొన్నారు. అలాగే భోగాపురం ఎయిర్ పోర్టు వచ్చే ఏడాది జులై నాటికి అందుబాటులోకి వస్తున్నందున కనెక్టింగ్ రోడ్ల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చూడాలన్నారు. మధురవాడ ప్రాంతానికి మంజూరైన రూ. 460 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రూ.500 కోట్ల తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరగా ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. గంటా ప్రస్తావించిన అంశాలపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు. భేటీలో కమిషనర్ కేతన్ గార్గ్, గంటా రవితేజ పాల్గొన్నారు.

# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు



**గాజువాక, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి ఆర్ హెచ్ సి వడ్లపూడి శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జగన్ మాట్లాడుతూ మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు.కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని ఇంటింటికి వెళ్లే కరపత్రాలు పంచి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజన్ రాజు, గాజువాక ఎస్సీ సెల్ సెక్రెటరీ జాన్ రమేష్, సుందర్ సునీల్, పరమానందం, విశ్వేశ్వరరావు, సన్యాసిరావు, నాగేశ్వరరావు, సన్యాసిరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, డ్వాక్రా సీఈఓ, ఆర్ పి, డ్వాక్రా సంఘం మహిళలు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నైట్ స్టడీని పరిశీలించిన మండల విద్యాధికారి జోగేంద్రనాథ్



**ఆనందపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు రాత్రి సమయంలో చదువుతున్నారా లేదా అని పరిశీలించిన మండల విద్యాశాఖ అధికా రి జోగేంద్రనాథ్ మరియు ఆనందపురం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు మరియు వెల్లంకి ప్రధాన ఉపాధ్యాయులు దాడిశెట్టి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లంకి సిబ్బంది మొత్తం కలిసి రాత్రి సమయంలో పరిశీలించడం జరిగింది . విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల తో మాట్లాడటం విద్యార్థులు ఎలా చదవాలో వారికి తెలిపి సమయం వృధా అవ్వకుండా చదవాల్సిందిగా దానికి సహకరించవలసిందిగా తల్లిదండ్రులకు తెలియజేశారు విద్యార్థులకు ఇలా వెళ్లడం వలన వారికి మోటివేషన్ లా ఉంటుందని మండల సిబ్బంది అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి స్వాములకు గొప్ప అన్నదానం



**- శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో**

**ఆరిలోవ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ, శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి భక్తుల దీక్ష పురస్కరించుకొని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన ప్రసాదాన్ని స్వామి భక్తులకు అందిస్తున్నట్లు శబరి పీఠం గురు స్వాములు సీతారాం స్వామి, నర్సింగ్ స్వామి, కోడి బోయిన అప్పలరాజు స్వామి తెలిపారు. అయ్యప్ప స్వాములు, భవాని భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా కోరారు.

# నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులతో విద్యాశాఖ అధికారుల సమావేశం



**అనంతగిరి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** 2025 మెగా డిఎస్సిలో ఎంపికైన నూతన అనంతగిరి మండలం అన్ని యాజ మాన్యాలు, అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులతో అనంతగిరి మండలం విద్యాశాఖ అధికారి కె బాలాజీ, విద్యాశాఖ అధికారి- 2 బి బి నాగేశ్వరరావు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి కె బాలాజీ మాట్లాడుతూ... నూతన ఉపాధ్యాయులను శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఆదివాసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, నిబద్ధత అంకితభావం కలిగి, చిత్తశుద్ధితో గౌరవ కలెక్టర్ గారి ఆదేశానుసారం కనీస అభ్యాసన స్థాయిలను మెరుగుపరచడానికి, ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికి మనసుపెట్టి విధులు నిర్వర్తించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి బి నాగేశ్వరరావు నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ భౌగోళికంగా అనంతగిరి మండలం అధిక విస్తీర్ణం కలిగిన మండలం. కొండలు, కోనలు, గుట్టలు దాటి విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. కాబట్టి సంపూర్ణమైనటువంటి బాధ్యత కలిగి ఆన్లైన్ అటెండెన్స్ పాఠశాల పరిధిలోనే క్యాప్చర్ చేసుకొని గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్సి సిబ్బంది ఎస్ అచ్చిబాబు, బివిఎస్ఎన్ పడాల్, కె రఘు మరియు సిఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎంఎస్ మెటీరియల్ పుస్తకాలు పంపిణీ



**అచ్యుతాపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఏటా నిర్వహించే ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ, విద్యావేత్త జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే లక్ష్మణరావు చే రచించబడిన ఎన్ ఎం ఎం ఎస్ మెటీరియల్ బుక్ మండలంలోని అన్నిజిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మండల జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు మారిశెట్టి వెంకట అప్పారావు, ఉప్పాడ రాము బొడ్డేటి రామ కూమార్ లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాద రవి, శ్రీమతి ఎం పద్మావతి, ఉపాధ్యాయురాలు కల్పన, మారిశెట్టి కృష్ణకుమారి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చోడపల్లి లో 18 మంది కుటుంబాలకు ఇల్లు పట్టాలు మంజూరు



**అచ్యుతాపురం, అక్టోబర్ 17, మజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్నటువంటి కుటుంబాలకు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయ్ కుమార్ ఆదేశాలతో గ్రామ సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్ కృషితో ఎంతోకాలంగా ఇంటి పట్టాలు రానివారికి 18 మందికి ఇల్లు పట్టాలు మంజూరయ్యాని శుక్రవారం అనకాపల్లి ఆర్డీవో అచ్యుతాపురం తాసిల్దార్ జి సత్యనారాయణ తమ సిబ్బందితో ఇల్లు వద్దకు వచ్చి కొలతలు వేసుకొని పట్టాలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు దీంతో ఆ కాలనీవాసులంతా గ్రామ సర్పంచులు అభినందనలతో ముంచి వేశారు ఈ కార్యక్రమంలో కాకి అప్పారావు కౌన్సిల్ నాగేశ్వరరావు గ్రామపతులు మహిళలు బాధ్యతలు తదితరులు పాల్గొన్నారు

# ఉమా ధర్మ లింగేశ్వర స్వామి పనిగిరి గిరి ప్రదర్శన నవంబర్ ఐదున జరుగుతుంది

**అచ్యుతాపురం, అక్టోబర్ 17, మజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో



మహా పుణ్యక్షేత్రం అయినా పంచదార్ల శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి నవంబర్ 5వ జరగబోయే ఫణిగిరి ప్రదక్షిణ పై దేవాలయ అధికారులు,స్థానిక కూటమి నాయకులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా నియోజకవర్గములో అతి ప్రాచీన దేవాలయ ఫణిగిరి ప్రదక్షిణ జరిగే మార్గంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కల్పించాల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు.అలాగే పోలీసు బందోబస్తు ఎక్కడికక్కడ ఉండాలని సూచించారు. ఫణిగిరి ప్రదక్షిణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొననున్నందున రూట్ మ్యాప్ ను పరిశీలించి, మార్గ మధ్యంలో తాత్కాలిక మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్ ,వైద్యం, ట్రాఫిక్ కూటమి నాయకులంతా దగ్గరుండి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.సుమారు 2 లక్షల మంది హాజరుకానున్న ఈ ఫణిగిరి ప్రదక్షిణను రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో అధికారులు రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ దూళి రంగ నాయకులు,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో వెలుగు వీఓఏల ఆనందోత్సాహం

## – మూడు సంవత్సరాల నిబంధన రద్దుతో సంబరాల



**అచ్యుతాపురం, అక్టోబర్ 17, మజర్‌న్యూస్:** శుక్రవారం మండల మహిళా సమాఖ్య వెలుగు కార్యాలయంలో మూడేళ్ల కాల పరిమితి నిబంధనలను కూటమి ప్రభుత్వం రద్దు చేయడాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా పనిచేస్తున్న వీఓఏలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సుమారు 65 మంది వీఓఏలు పాల్గొన్నారు.వారు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. "థాంక్యూ సీఎం సార్" అంటూ నినాదాలు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం శ్రీనివాసరావు, సీసీలు దేవుడు, నాగరాజు, సరోజిని, రాంబాబు, రాజ రమేష్, పద్మావతి, రమణ, అకౌంటెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై బి. కింతాడలో గ్రామసభ



**దేవరాపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడ గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ బూరె బాబురావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై మొదటి గ్రామసభ, గ్రామ పంచాయతీ సాధారణ గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఉపాధి హామీ వేతన కార్మికులు, గ్రామ ప్రజలు అందరికి అవగాహన కల్పించి గ్రామ అభివృద్ధికి కావాల్సిన ఉపాధి పనులు గుర్తించి వాటితో పాటు గ్రామంలో అనేక అభివృద్ధి పనులపై గ్రామంలోఉన్న ఇతర ప్రజా సమస్యలపై సమస్యలు పరిష్కారం కోసం చర్చించారు. అలాగే గ్రామ ప్రజలు అందరూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందించాలని సర్పంచ్ బాబురావు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిల్లో అర్జున్, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామ పెద్దలు అన్నం సాంబమూర్తి, బొబ్బిలి రాము, కోన శ్రీను, కొప్పాక శంకరరావు, అన్నం శంకరరావు , కోమార బాబురావు, కడిమి నాగేశ్వరావు, గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టసుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**దేవరాపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ పి. లక్ష్మీదేవికి వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు స్థానిక రైవాడ అతిథి గృహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుసూరి గాటీలు మాట్లాడుతూ సుప్రీం కోర్టు జడ్జిపై జరిగిన దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్




నాయకులు ఏలుసూరి అప్పారావు, దేవపల్లి పైడిరాజు, ఏలుసూరి సాగర్ కుమార్, బల్లంకి మధు , సతీష్ , జీవరత్నం , గోపి, ఎర్రయ్య , ఈశ్వరరావు, వీర్రాజు, పాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వరి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**– వరి పంట తెగుళ్ల నివారణపై రైతులకు సూచనలు**



**దేవరాపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్య పేట, కాశీపురం, రైవాడ, దేవరాపల్లి గ్రామాల్లో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ తో కలిసి చెరుకు పరిశోధన కేంద్రం నుండి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ ఆదిలక్ష్మి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఉమామహేశ్వరరావు కలిసి శుక్రవారం వరి పొలాలను పరిశీలించారు. వరి పొలాల్లో పంట తెగుళ్ల పై రైతులకు సూచనలు ఇచ్చారు.ప్రస్తుతం వరి పంటపై సుడిదోమ ఆకు ముడత పొడ తెగులు, పొటాష్ లోప లక్షణాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆకు ముడత పురుగు ఈ పురుగు ఆశించి ఆకులపత్ర హరిదాన్ని గోకి తిని వేయడం వలన ఆకులు ముడుచుకు పోయి తెల్లగా కనిపిస్తాయి. నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 2.0 గ్రాములు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం ద్వారా ఉద్ధృతిని తగ్గించవచ్చు సుడిదోమ( దోమపోటు) ఈ పురుగు ఆశించిన పొలంలో వరి పంట సుడులు సుడులుగా ఎండిపోతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పంట మొత్తం కాలిపోయినట్లుగా కనిపిస్తుంది. యూరియా ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. పొలంలో రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల చొప్పున కాలిబాటలు వదలాలి. పొలాన్ని అడపాదడపా ఆరబెట్టాలి. ఈ పురుగు నివారణకు పై మెట్రోజైన్ 0.6 గ్రాములు డైనో టేఫ్యురాన్ 0.4 గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం వలన ఈ పురుగు ఉధృతిని తగ్గించవచ్చు. పాము పొడ తెగులు( పాసి తెగులు): ఈ తెగులు ఆశించిన వరి ఆకులపై బద్దీల మాదిరి మచ్చలు ఏర్పడడం వలన ఆకులు ఎండిపోవును. నివారణకు వరి పొలం గట్లను ఎప్పటికప్పుడు గడ్డి లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి. సిఫారసు చేసిన యూరియా మోకాలని మాత్రమే వరి పంటకు వినియోగించాలి. అలాగే వివిధ రకాల తెగులు పై రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఉద్యమంపై పోలీసులు ఉక్కుపాదం

**దేవరాపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న పోరాటంపై (పోలీసులు) ప్రభుత్వం ఉక్కు పాదంతో అణిచివేసి మత్స్య కారులను ప్రభుత్వ భయభ్రాంతులకు గురి చేస్తుందని దీన్ని మత్స్యకారులు ఐక్యంగా ఆడ్డుకుని తీరుతారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజయ్య పేట ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్ వద్దని నెలలు తరబడి మత్స్యకారులు అందోళన చేస్తుంటే వారి మనో భావాలను పరిగణంలోకి తీసు కోకుండా ప్రభుత్వ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం మత్స్యకారులు ఉద్యమంపై ఉక్కుపాదం మోపాలని చూస్తుందని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వందలాది మంది పోలీసులు బందోబస్తు కోసం నక్కపల్లి మండలం రాజయ్య పేట చేరుకున్నారని తెలిపారు. సివిల్ పోలీసులతో పాటు, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులను మోహరించి భయపెట్టడం కోసం గ్రామంలో కవాతు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంటికో పోలీసు, వీధికో పికెట్ అన్నట్లుగా రాజయ్య పేటలో ఉందన్నారు. ప్రస్తుతం రాజయ్యపేట మత్స్యకారులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు హింసాత్మక ఘటనలు జరగకుండా ముందుస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులను భారీగా మోహరించామని చెబుతున్నారని, ఇందులో వాస్తవం లేదన్నారు. శాంతి యుతంగా అందోళన చేస్తున్న మత్స్యకారులను పోలీసులే రెచ్చగోడుతున్నారని తెలిపారు. రాజయ్యపేట గ్రామాన్ని పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇప్పటికే మత్స్యకారుల పోరాటానికి మద్దతు తెలిపిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి యం. అప్పల రాజును పది రోజులు నుండి గృహ నిర్బంధంలో ఉంచారని ఇది అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. బల్క్ డ్రగ్ ఉద్యమంతో మత్స్యకారుల జీవనోపాధి పోకుండా కాపాడుకోవాలని చూస్తుంటే ప్రభుత్వం ఇటువంటి ఘాతుకానికి పూనుకుంటుందని తెలిపారు.



మత్స్యకారులు మాత్రం తాడో పేడో తేల్చుకుంటామని, ప్రాణాలు పోయినా బల్క్ డ్రగ్ పార్క్ ఉద్యమం ఆపే ప్రసక్తి లేదని మత్స్యకారులు పట్టుదలగా ఉన్నారని తెలిపారు. ఆందోళనకు టీడీపీ నాయకులు దూరంగా ఉండి రాజకీయమే! లక్ష్యంగా వ్యహరిస్తున్నారని తెలిపారు. రాజయ్యపేటలో మత్స్యకారులు చేస్తున్న ఉద్యమం రాజకీయ రంగు పులుమి మత్స్యకారులు ఉద్యమాన్ని నీరుగార్చాలని అధికార పార్టీ ప్రయత్నాలు ఫలించలేదన్నారు. గంగపుత్రులంతా గ్రామం కోసం, వారి ప్రాణాల కోసం పోరాటం చేస్తుంటే రాజకీయ కారణాలతో టీడీపీ నాయకులు ముఖం చాటే యడం లఅత్యంత దుర్మార్గమన్నారు. బల్క్ డ్రగ్ పార్క్ తో మత్స్యకారులు జీవనోపాధి స్థానిక ప్రజలు ఆరోగ్యం పర్యావరణానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని అగ్రహం వ్యక్తం చేశారు. పార్క్ నిర్మాణం వల్ల సముద్రంలో కాలుష్యం పెరిగి మత్స్య సంపద నాశనం అయ్యి వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. మత్స్యకారులను ఉసురు పెట్టిన ఏ ప్రభుత్వానికి పుట్ట గతులు ఉండవని తెలిపారు. వెంటనే రాజయ్యపేట నుంచి పోలీసులను వెనుకకు రప్పించి బల్క్ డ్రగ్ పార్క్ ను రద్దు చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**అరకులోయ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత అందరిపై ఉందని అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి అన్నారు.స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిఐ హిమగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు విధిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.మానవాళి మనుగడకు వృక్షాలు ఆవశ్యమని,ఈ నేపథ్యంలో అందరూ నివాస గృహాల చుట్టుపక్కల,ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో, రహదారులకు ఇరువైపుల, సాగు భూముల గట్ల వద్ద తప్పనిసరిగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు.మొక్కలు నాటడం వల్ల ఎన్నోరకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ పచ్చని చెట్లు గొడ్డలి వేటుకు గురికాకుండా యువత దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రోజురోజుకు కనుమరుగవుతున్న అతి విలువైన చెట్ల స్థానంలో ముమ్మరంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. మానవుడి స్వార్థ ప్రయోజనాల కోసం అడవులు అంతరించిపోతున్నాయని ఆయన చెప్పారు.ప్రస్తుతం గిరిజన ప్రాంతంలో బోడి కొండలు,ఎండిన చెట్లు దర్శనమిస్తున్నాయని, పచ్చదనం ఎక్కడ కనిపించడం లేదని,ఈ పరిస్థితికి కారకులెవరో ఆలోచించి పూర్వ వైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు కోరారు. అంతకుముందు స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన బాలికల ఆటల పోటీలు

**రావికమతం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీలు శుక్రవారం సాయంత్రం తో ముగిశాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో మండలంలో 12 ప్రభుత్వ హై స్కూల్స్ రెండు ప్రైవేట్ హై స్కూల్స్ కు చెందిన 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 14 అండర్ 17 వయస్సు బాలికలకు కబాడీ కోకో బ్యాడ్మింటన్ షటిల్, యోగ తదితర పోటీలను నిర్వహించారు. వీటిలో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన 120 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరు ఈనెల 21 నుంచి 23 వరకు నర్సీపట్నంలో జరిగే డివిజన్ స్థాయి ఆటల పోటీలలో పాల్గొనున్నారని రావికమతం పిటి ధనంజయరావు తెలిపారు. అంతకుముందు ఆటల పోటీలను ఎండిఓ మహేష్, ఎంఈఓ 2 బ్రహ్మాజీ, రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోదీనాయుడు, సూపర్ ఎంపిటిసి వేపాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**నర్సీపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండల పరిధిలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో "కిశోరి వికాసం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం "అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో : జడ్పిటిసి చుకల రమణమ్మ ఎంపీడీవో ఉషశ్రీ నర్సీపట్నం ఎంఈఓ తలుపులు. సిడిపిఓ రమణి డాక్టర్ దివ్య ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యావేత్తలు, ఆరోగ్య సిబ్బంది, సివిల్ సొసైటీ సంస్థలు, మరియు స్థానిక బాలికలు, బాలురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు కార్యక్రమంలో ఎస్సే రైటింగ్, ఎలోక్యూషన్, సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా పోటీలు నిర్వహించబడాయి. పోటీలు "బాలల హక్కులు, లింగ సమానత్వం, మీ శరీరాన్ని తెలుసుకోండి, సైబర్ భద్రత, ఆర్థిక అవగాహన, నాయకత్వం, మెన్స్ట్రువల్ హైజీన్, అనీమియా నివారణ, విద్య మరియు కెరీర్ మార్గదర్శనం, బాల్యవివాహాల నివారణ" వంటి అంశాలపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమ ప్రాంగణంలో "కిశోరి వికాసం సందేహాలు/సూచనలు పెట్టె ఏర్పాటు చేసి, బాలికలు తమ ప్రశ్నలు, అభిప్రాయాలు, సూచనలు అందించేలా ప్రోత్సహించబడింది. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు, కిశోరి వికాస సమూహ సభ్యులు, అలాగే పాఠశాలకు వెళ్లని బాలికలు కూడా చురుకుగా పాల్గొన్నారు. సూపర్వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు మరియు మంత్రిత సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల హక్కులు, శక్తివికాసం మరియు సామాజిక అవగాహనపై గణనీయమైన చైతన్యం కలిగించారు. విద్యార్థులకు పుస్తకాలు, నిఘంటువులు, విద్యా సామగ్రి వంటి బహుమతులు అందజేశారు



## సరికొత్త స్కోడా ఆక్టావియా ఆర్ఎస్ ఆవిష్కరణ




**విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** భారతదేశంలో 25 ఏళ్ల ప్రయాణాన్ని సంబరాలుగా జరుపుకుంటున్నసందర్భంగా స్కోడా ఆటో ఇండియా నిజమైన లెజెండ్ అయిన సరి–కొత్త ఆక్టోవియా ఆర్ఎస్ మోడల్‌ను తిరిగి తీసుకొచ్చింది. పూర్తిగానిర్మించిన యూనిట్ గా పరిమిత సంఖ్యలో అందుబాటులో ఉన్న ఆక్టోరియా ఆర్ఎస్ సరిలేని డ్రైవింగ్ డైనమిక్స్‌ని, బోల్డ్ డిజైన్‌ను, ఇంకా ఎక్కడా తగ్గని ఆర్ ఎస్ స్పిరిట్‌ను అందిస్తూ, దేశంలో ఈ పునరాగమనాన్ని నిరూపిస్తూ ఆసక్తి గల వారికి ఎక్స్‌క్లూజివ్ ఐకాన్‌గా నిలుస్తోందనిఆవిష్కరణను పురస్కరించుకొని అని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్, ఆశిష్ గుప్తా అన్నారు. ఆక్టోరియా ఆర్ఎస్ మోడల్‌కు వచ్చిన స్పందన అద్భుతంగా ఉంది. డ్రైవింగ్ ప్రియుల్లో ఈ గొప్ప మోడల్ సరికొత్త ఆసక్తిని వెలికితీస.

## రాజేంద్రపాలెం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం

**కొయ్యూరు, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** రాజేంద్రపాలెం ఆశ్రమ బాలికలోన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి యల్.దేవమణి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 మరియు బాలికలకు సంబంధించిన హక్కులు, భద్రత ,సంక్షేమం కోసం అమలవుతున్న చట్టాల పై అవగాహన కల్పించడం జరిగినది. పి ఓ సి ఎస్ ఓ యాక్ట్ , 2012 పిల్లల పై లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం గూర్చి బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు బాల్యవివాహాలు పై వ్యాసరచన , పోటీలు మరియు చిత్రలేఖనం, పాటలు, మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు యం పి డి ఓ ప్రసాద్, ఇంచార్జీ హెచ్ యం సత్యవతి ,సిడిపిఓ బహుమతులు ప్రాదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ లు విజయలక్ష్మి, సత్యవతి, రామలక్ష్మి, కనకమాహాలక్ష్మి, బిపిసి సోమశేఖర్ ,పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## మాజీ ఎమ్మెల్యే గణేష్ కు కృతజ్ఞతలు తెలిపిన వైసిపి నాయకులు

**నర్సీపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో పెట్ల ఉమాశంకర్ గణేష్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గం నాలుగు మండలాలు మరియు మున్సిపాలిటీకు సంబంధించి బూత్ కమిటీ అధ్యక్షులు మేధావుల విభాగం అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా శుక్రవారం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ ను వైసిపి నాయకులు కలిసి ధన్యవాదములు తెలిపారు. నర్సీపట్నం రూరల్ మండలం మేధావుల విభాగం అధ్యక్షుడు కుంద్రాపు తాతబాబు. మండల బూత్ కమిటీ అధ్యక్షుడు పైల పైడియ్యానాయుడు (తాతాజీ) మాకవరపాలెం మండలం బూత్ కమిటీ అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్ నియమించబడ్డారు వారికీ శుభాకాంక్షలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ మాజీ శాసన సభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ మండలం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, మాకవరపాలెం మండలం ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు నియోజకవర్గ బూత్ ఇంచార్జ్ సుర్ల చంద్రశేఖర్ మాకవరపాలెం మండల అధ్యక్షుడు చిటికెల రమణ సీనియర్ నాయకులు పెట్ల భద్రాచలం మాజీ పి ఎస్ ఎస్ చైర్మన్ పాశపు నాగేశ్వరరావు మండల యూత్ అధ్యక్షుడు రుత్తల రాజుబాబు మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఇటంశెట్టి శ్రీను మొండికండి బాబు మరియు పార్టీ నాయుకులు పాల్గొన్నారు.



## పెండింగ్ చైల్డ్ సర్వీసెస్ పై ఏఎన్ఎంలకు అవగాహన

**- డీఎం అండ్ హెచ్ఓ ఎం.హైమవతి**

**అనకాపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం జిల్లా అర్సీహెచ్ పోర్టల్లో ఉన్న చైల్డ్ సర్వీసెస్ లలో సుమారు 3500 పెండింగ్ ఉన్న వాటిని అప్డేట్ చేయించుట కొరకు 4 యూపీహెచ్సీలలో 28 మంది ఏఎన్ఎంలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖకారాలయం వద్ద సమీకరించి తగు సలహాలు, సూచనలు చేయడమైనది. వారి చేత డీఎం అండ్ హెచ్ఓ ఎం.హైమవతి ఆధ్వర్యంలో అప్డేట్ చేయించారు. ఈ కారక్రమంలో డీఐఓ డాక్టర్ కె.చంద్రశేఖర్ దేవ్, డీఎస్ఓ రషీద్, ఏఎస్ఓ వీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## దేవరాపల్లిలో ప్రారంభమైన మండల స్థాయి ఆటల పోటీలు



**దేవరాపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. బాలురు, బాలికల అండర్-14 బీ 17 మండల స్థాయి గేమ్స్ సెలక్షన్ పోటీలను ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జడ్పిటిసి కర్రి సత్యం, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ , మైదానంలో రిబ్బన్ కటింగ్ చేసి ఈ క్రీడలను ప్రారంభించారు. మండల స్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులను నియోజకవర్గస్థాయికి పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిహెచ్. ఉమా, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విక్టర్ పాల్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీడీలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి



**పాయకరావుపేట,అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్ అక్టోబరు 17: సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని శుక్రవారం తహాశీల్దారు ఎస్ఎ మహేశ్వరరావు కు ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ గంపల చినరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు గంపల సుబ్బారావు, ఎమ్ఎస్ పి నియోజకవర్గ ఇంఛార్జి సలికే గోవిందరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుందూరు కుమార్, ఏడిద అజయ్, సలికే అప్పలకొండ, వేమగిరి ప్రసాద్, సలికే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండకర్ల రెవెన్యూలో మొదలైన మట్టి తోలకాలు చూసి చూడనట్టుగా సంబంధించిన అధికారులు



**అచ్చుతాపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండలంలో కొండకర్ల రెవెన్యూ లో గల సర్వే నంబర్ 136 లో అడ్డు ఆపు లేకుండా గ్రావెల్ పట్టపగలే తరలిస్తున్నారు కానీ సంబంధించిన అధికారులు మాత్రం ఎట్టకేలకు పట్టించుకోవడం లేదు ఒకవైపు మైనింగ్.. విజిలెన్స్ అధికారులు దాడులు చేసి రెండు రోజుల అవ్వనా లేదు మాఫియా మాత్రం శనివారం ఉదయం నుండే పోలకాలు మొదలుపెట్టారు శనివారం శుక్రవారం దాడులు చేసే 200 మిషన్లో రెండు జెసిబి ఒకటి లారీలు 6 సీజ్ చేశారు అయినప్పటికీ గ్రావెల్ మాఫియా మాత్రం ఎప్పటికప్పుడే మట్టి గ్రావెల్ తరలిస్తూ ఉంటున్నారు ఇలా అయితే ముందు ముందుకు ప్రకృతి నాశనం అవుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఇకనుండి ఎక్కడపడితే అక్కడ జరుగుతున్న వాటిపై సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ధర్మశ్రీకి సమస్యలను విన్నవించిన చిన్నారావు

**అచ్యుతాపురం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీని మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొల్లాటి చిన్నారావు మండల సమస్యలను విన్నవించారు. శుక్రవారం మండలంలో యర్రవరం గ్రామలో బాబు న్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి హాజరైన ధర్మశ్రీకి చిన్నారావు సమస్యలు తెలిపారు.



## సూరత్ మున్సిపల్ కార్పొరేషన్, ఎన్ఎస్ఈలో ?

**- 200 కోట్ల గ్రీన్ మున్సిపల్ బాండ్ బాండ్ పబ్లిక్ ఇష్యూను లిస్టింగ్ చేసింది ౨ ఇది స్థిరమైన పట్టణ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త మైలురాయి**

**విశాఖపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) ఈ రోజు గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ సమక్షంలో సూరత్ మునిసిపల్ కార్పొరేషన్ (ఎస్ఎంసి) గ్రీన్ మునిసిపల్ బాండ్ల పబ్లిక్ ఇష్యూ లిస్టింగ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుండి ఇతర కీలక సీనియర్ ప్రభుత్వ అధికారులు – శ్రీ దక్షేష్ మావానీ, మేయర్, సూరత్ నగరం, శ్రీ ఆశిష్‌కుమార్ చౌహాన్, MD & CEO, NSE, శ్రీమతి షాలిని అగర్వాల్, IAS, సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, డాక్టర్ విక్రాంత్ పాండే, IAS, ముఖ్యమంత్రి కార్యదర్శి, GOI డైరెక్టర్ శ్రీ గుర్జీత్ సింగ్ ధిల్లాన్, MoHUA, GOI, డాక్టర్ హరీష్ అహుజా, ఇష్యూయర్ రిలేషన్‌షిప్ అండ్ సస్టైనబిలిటీ హెడ్, NSE, శ్రీ కృష్ణన్ అయ్యర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, NSE మరియు పర్యావరణ వ్యవస్థ నుండి ఇతర ముఖ్య సీనియర్ ప్రముఖులు పాల్గొన్నారు. 100 కోట్ల బేస్ ఇష్యూ సైజు మరియు అదనంగా 100 కోట్ల గ్రీన్-షూ ఎంపికతో కూడిన ఈ పబ్లిక్ ఇష్యూ, బేస్ ఇష్యూకంటే ఎనిమిది రెట్లు ఎక్కువ సబ్స్క్రిప్షన్ పొందింది. ఇది పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని, అలాగే గ్రీన్ మునిసిపల్ ఇన్వెస్ట్‌మెంట్ సాధనాలపై పెరుగుతున్న




ఆసక్తిని ప్రతిబింబిస్తోంది. ఈ జాబితా ద్వారా సూరత్, గుజరాత్ రాష్ట్రం నుండి తొలి మునిసిపల్ కార్పొరేషన్‌గా, మరియు పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా మునిసిపల్ బాండ్ మార్కెట్‌ను యాక్సెస్ చేసిన భారతదేశంలో రెండవ నగరంగా నిలిచింది.తన ప్రసంగంలో, గౌరవనీయ గుజరాత్ ముఖ్యమంత్రి, శ్రీ భూపేంద్ర పటేల్ ఇలా పేర్కొన్నారు, “గుజరాత్ నగరాలు ఆవిష్కరణల్లోను, ఆర్థిక బాధ్యతలోను ఎప్పటినుంచో ముందంజలో ఉన్నాయి,” అని ప్రముఖంగా పేర్కొన్నారు. సూరత్ గ్రీన్ బాండ్‌తో మేము తదుపరి దశను చూస్తున్నాముఅర్బన్ ఫైనాన్స్ ఇప్పుడు పర్యావరణ సుస్థిరతతో సమన్వయమవుతోంది. స్వావలంబన వృద్ధి దిశగా మూలధన మార్కెట్లను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని పట్టణ స్థానిక సంస్థలను నిరంతరం ప్రోత్సహిస్తుంది.”

# కూటమి సర్కార్ పత్రిక స్వేచ్ఛను హరిస్తుంది

– డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహస్యం అవుతుందని, పత్రికా స్వేచ్ఛను కూడా హరిస్తున్నారని నరసన్నపేట యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. పత్రిక ప్రతినిధులపై అక్రమ కేసులు బా అక్రమ కేసులు బనాయించడం క్షమించరాని నేరంగా పేర్కొన్నారు.రాష్ట్రంలో కల్తీ మద్యం వ్యవహారాన్ని ప్రజల ముందు ఉంచిందనే అక్కసుతో 'సాక్షి' ఎడిటర్ ఆర్. ధనుంజయరెడ్డి పై పోలీస్ అక్రమ కేసులు పెట్టి వేధించడం , విచారణ పేరు తో సాక్షి కార్యాలయాల వద్ద కూటమి ప్రభుత్వ పెద్దల డైరెక్షన్ లో పత్రిక స్వేచ్ఛ హరించే కుట్రలను నిరసిస్తూ ఈరోజు నరసన్నపేట లో ఏపీడబ్ల్యుజే ఆధ్వర్యంలో పాత్రికేయులు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులతో తో కలసి యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య స్థానిక తాహసిల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ఏపీ డబ్ల్యూజే అధ్యక్షులు తోట చంద్రమోహన్ దేవ్, మామిడి రవి, పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఉప సర్పంచ్ కృష్ణ బాబు



**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ ఇందిరానగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసు పల్లి కృష్ణబాబు శుక్రవారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు అంటైడ్ నిధులు లక్ష రూపాయలు ఈ రోడ్డు నిర్మాణానికి కేటాయించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వీధులలోని మౌలిక సదుపాయాల కల్పనకు, సిసి రోడ్ల నిర్మాణానికి ఎక్కువ మొత్తంలో 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేస్తున్నట్లు కృష్ణ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్లు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, గోలివి రామారావు, బత్కల సంతోష్, కూటమి నాయకులు సరిపల్లి మధు, బలగ భారతి, బోయిన సీతామహాలక్ష్మి వీధివాసులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ

– శాంతా అనురాగ నిలయం వృద్ధ ఆశ్రమం ను సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె హరిబాబు

– తల సేమియా వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించాలి

– వయోవృద్ధులు భావితరాలకు ఆదర్శ దాయకం



**శ్రీకాకుళం, అక్టోబరు 17, మేజర్‌న్యూస్:** తల సేమియా వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించాలని సెక్రెటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచనలు మేరకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద గల శాంత అనురాగ నిలయంలో గల తల సేమియా వ్యాధిగ్రస్తులని, వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు ఎప్పటికీ సమాజానికి భారం కాదని, భావితరాలకు మార్గదర్శకులని, అటువంటి వారిని వృద్ధాశ్రమాలలో చేర్పించడం బాధాకరమన్నారు. అయినప్పటికీ వయోవృద్ధులకు నాల్సా పథకాలలో ఒకటి అయినటువంటి సీనియర్ సిటిజన్ యాక్ట ద్వారా వారికి రావలసిన పథకాలను అందించడంలో ముందుంటుందని తెలిపారు. వయోవృద్ధులకు ఎటువంటి సమస్య వచ్చిన న్యాయ సేవాధికారి సంస్థ ముందంజలో ఉండి పనిచేస్తుందని భరోసా కల్పించారు. తలసేమియా వ్యాధిగ్రస్తులతో ముచ్చటించి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని అందుతున్న పథకాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ వ్యాధికి గురైన వ్యాధిగ్రస్తులతో నెలవారి రక్తం మార్పిడి విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం పనికిరాదని వారి యొక్క తల్లిదండ్రులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాంతా అనురాగ నిలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



**నరసన్నపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** నందిన్న ఉత్సవాలలో డిజే సౌండ్ కు ఇంటి పైకప్పు కూలి తీవ్ర గాయాలుపాలై విషమ పరిస్థితిలో ఉన్న మధ్యాహ్న భోజనం పథకం కార్మికురాలు ఎ.రాధ, వారి కూతురుకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, ఏపీ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లు. మహాలక్ష్మి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సుశీల, బి.ఉత్తర డిమాండ్ చేశారు. ఈ నెల 15న రాత్రి నరసన్నపేట భవానిపురంలో నందన్న ఉత్సవాలు సందర్భంగా పెద్ద పెద్ద శబ్దాలతో డిజే సౌండ్ వలన ఇంటి పైకప్పు కూలి తీవ్ర గాయాలు పాలై విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో ఐసియులో చికిత్స పొందుతున్నవారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం కార్మికురాలు ఎ.రాధకు స్పృహ లేదని, వారి కూతురుకు వెన్నుపూస విరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి జిల్లా మంత్రులు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కి తగిన గుణపాఠం చెబుతాం

– కోటి సంతకాల సేకరణతో గ్రామ గ్రామాన జన సమీకరణ

– కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్నపడాల్



**చింతపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** కేంద్రంలోని భారతీ య జనతా పార్టీ ప్రభుత్వానికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నిక లలో తగిన గుణపాఠం చెప్పేం దుకు కాంగ్రెస్ పార్టీ సమాయత్త మైందని ఆ పార్టీ రాష్ట్ర అధి కార ప్రతినిధి కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు) అన్నారు. శుక్రవారం చింతపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు సాగిన కృష్ణ పడాల్, కార్యదర్శి లకే వెంకట రమణ, మండల పార్టీ అధ్య క్షుడు రామచంద్ర రావుతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అధినేత రాహుల్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షు రాలు వైయస్ షర్మిల పిలుపు మేరకు నిర్వహించి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్య మానికి, కార్యచరణ రూపొం దించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా "ఓట్ చోర్ గద్దె చోడ్"అనే నినాదంతో అల్లూరి జిల్లా అధ్యక్షుడు శతక బుల్లిబాబు ఆదేశాల మేరకు చింతపల్లి లో శుక్రవారం కోటి సంతకాల సేకరణను ప్రారం భించడం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ప్రజల ఓట్లను దోచుకుని, మూడవసారి బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. ఓటర్ల జాబితాలో అనేక అవక తవకలకు పాల్పడి, లేని ఓట్ల ను ఉన్నవాటిగా చూపించి, భారతీయ జనతా పార్టీ ఓట్ల చోరీకి పాల్పడిందన్నారు. దీని వలన నిజమైన ఓటర్ లకు తమ ఓటు హక్కు వినియోగించు కునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు తమ ఓటు ను, హక్కుగా పొంద లనేది కాంగ్రెస్ పార్టీ నినాద మన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, ప్రజల కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటువంటి పలు డిమాండ్లను కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు పెడుతున్నా మన్నారు. అదే క్రమంలో ఈ కోటి సంతకాల సేకరణను కూడా ఎన్నికల కమిషన్ కు పంపేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఫోటో లతో కూడిన స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వివరిం చారు. ఈ కార్య క్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పాల్పడుతున్న అనేక అవక తవకలను ప్రజలకు వివరిస్తూ కోటి సంతకాల సేకరణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సెప్టెంబర్ 15 న ప్రారంభించడం జరిగిందని, అప్పటినుంచి గ్రామ గ్రామాన, గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగు తుంద న్నారు. ఈ సంతకాల సేకరణ ముగింపు అనంతరం ఈ నెల 23 న కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకా ల సేకరణ ప్రతులను పంప నున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను మీద జీఎస్టీ నీ తగ్గించి నట్లు ప్రచారం చేసుకుంటు న్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో నమ్మశక్యంగా లేదన్నారు. ఈ సమావేశంలో పీసా కమిటీ నాయకులు ఎం రామారావు, గెమ్మెలి అప్పల స్వామి, గెమ్మెలి భీమన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ నాయకులు వంతల గోపినాథ్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొర్ర మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర నాగేశ్వరావు, నూకరాజు, రాంబాబు, గెమ్మెలి సుబ్బారావు, వంతల రాంబా బు, గెమ్మెలి ధనార్జన్ తది తరులు పాల్గొన్నారు.

# శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**శ్రీకాకుళం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** కార్తీకమాసంలో శైవ



క్షేత్రాలకు నడుపు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పాంప్లెట్ ను శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్. అప్పలనారాయణ ఆవిష్కరించి ఉన్నారు. కార్తీక మాసం లో 26.10.25, 02.11.25, 09.11.25,16.11.25 తేదీల లో బయలు దేరును. సూపర్ లగ్జరీ బస్సు కి 2,400.00, అల్ట్రా డీలక్స్ కి 2350.00 రూపాయలుగా నిర్ణయించారు.ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరినారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం 1 డిపో మేనేజర్ శ్రీ అమరసింహుడు గారు, శ్రీకాకుళం 2 డిపో మేనేజర్ శ్రీ శర్మగారు, 1&2 అసిస్టెంట్ మేనేజర్లు, స్టేషన్ మేనేజర్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐఐఐటీలో ముగిసిన సీపీఆర్ అవగాహన సదస్సు



ఎచ్చెర్ల, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఐఐఐటీ శ్రీకాకుళంలో వారం రోజుల పాటు సాగిన 'ప్రథమ చికిత్స, సీపీఆర్ (గుండె, ఊపిరితిత్తుల పునరుజ్జీవనం)' శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో గుండె, ఊపిరితిత్తులు, హైబీపీ, లోబీపీ వంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితులపై అవగాహన పెరిగిందని ఐఐఐటీ శ్రీకాకుళం డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ తెలిపారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఐఐఐటీ శ్రీకాకుళం ప్రాంగణంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహన్‌రావు మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థుల భాగస్వామ్యం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ప్రథమ చికిత్స నేర్చుకోవడం ద్వారా అత్యవసర సందర్భాల్లో ప్రాణాలు రక్షించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా సుడా ఇంజనీర్ సుగుణాకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. ముని రామకృష్ణ, పలువురు డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. డా.వాసు, పూర్వపు డీన్ మోహన్ కృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు, అసోసియేట్ డీన్.కె.రమణ, పెంకి చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు సోలార్ అవగాహన సదస్సు

నరసన్నపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు సోలార్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారులు ప్రజలతో కలిసి సోలార్ వాడకం ప్రయోజనాలపై



వినియోగదారులకు అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఈఈ నరసింహ కుమార్ మాట్లాడుతూ, "జీఎస్టీ రేట్లు తగ్గడంతో సోలార్ పరికరాల ధరలు కూడా గణనీయంగా తగ్గాయి. ప్రతి ఒక్కరు సోలార్ వాడకంపై అవగాహన పెంపొందించుకొని, శక్తి ఆదా దిశగా ముందడుగు వేయాలి" అని తెలిపారు.ప్రజలంతా ఈ కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# తట్టబంద పంచాయతీలో త్రాగునీటి సరఫరా పునరుద్ధరణ

రావికమతం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్: మండలంలో తట్టబంద పంచాయతీలో త్రాగునీటి సరఫరా శుక్రవారం పునరుద్ధరించారు. పంచాయతీకి చెందిన రెండు విద్యుత్ నీటి పంపులు ఒకేసారి మరమత్తు గురి అయ్యాయి. దీంతో రెండు రోజుల నుంచి త్రాగునీటి సరఫరా



నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇబ్బందులకు స్పందించిన సర్పంచ్ రమణ నీటి పంపులకు సంబంధించిన టెక్నీషియన్ తీసుకొచ్చి మరమత్తుతో మూలకు చేరిన నీటి పంపులను బాగుచేయంచారు.

# రచ్చబండలో కోటి సంతకాల సేకరణ

నరసన్నపేట, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గం వైసీపీ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పోలాకి మండలం ఈదులవలస జంక్షన్ కన్వెన్షన్ హాల్ లో ఈదులవలస - కుసుమపోలవలసలి క్లస్టర్ పరిధి లిరచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం శు క్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య కార్యక్రమం లో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు



నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చారు. ఏడు మెడికల్ కాలేజీలు నిర్మాణాలు పూర్తి చేసుకొని అలాగే ఐదు మెడికల్ కాలేజీలో వైద్య విద్య కూడా బోధిస్తున్నారు . అటువంటి కాలేజీలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నారని , ప్రైవేటీకరణ కి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలని గ్రామ కమిటీ సభ్యులను కోరారు . అలాగే ఈ కార్యక్రమం లో ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, రాష్ట్ర యువజన కార్యదర్శి చింతు రాఘవ,నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ విభాగం అధ్యక్షులు వై వి రమణ , నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ కలగదండు తాతారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చింతు రామకృష్ణ, ముద్దాడ మురళి నాయుడు , మండల ఉప అధ్యక్షులు రావాడ అప్పన్నరాజు, మండల విప్ వైశ్యరాజు కేశవరాజు , బోర నర్సునాయుడు , ముద్దాడ జగన్నాథం, మండల చేనేత విభాగం అధ్యక్షులు ఎడిల్ల సురేష్ , పొట్నూరు పృథ్వీ తదితరులు పాల్గొన్నారు

# 70 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

**: ఎంఈఓ**

అరకులోయ, అక్టోబర్17, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అరకులోయ మండలంలో ఇటీవల 70 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్టు స్థానిక మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు తెలిపారు.స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మెగా



డీఎస్సీ 20 25 ద్వారా మండలానికి 70 మంది నూతన ఉపాధ్యాయులను నియమించిందన్నారు. మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్,గిరిజన సంక్షేమ శాఖ,గురుకుల పాఠశాలల్లో ఎస్జీటీ,స్కూల్ అసిస్టెంట్స్,ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్లుగా నియమితులై బాధ్యతలు స్వీకరించినట్టు ఆయన చెప్పారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులు ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. మండలంలో గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో 70 పోస్టులు భర్తీ కాగా,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీగా ఉన్న మరో 14 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కావలసి ఉందని ఆయన తెలిపారు.70 ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కొంతమేరకు తీరిందని చెప్పవచ్చున్నారు.నాలుగు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులకు అంకిత భావంతో విద్యాభివృద్ధికి కృషి చేయాలని,నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ప్రయత్నించాలని,గ్రామీణ ప్రాంతంలో విద్యారంగాన్ని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చినట్టు మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు తెలిపారు.

# ఓటరు జాబితాలను పారదర్శకత చూపండి

**: ఎన్నికల డిఆర్ఓ వెంకటేశ్వరరావు**



శ్రీకాకుళం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్: ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో రానున్న ఎన్నికలలో ఎన్నికల నిర్వహణ లోటుపాట్లు, ఓటరు జాబితాల తయారు చేసి తరువాత కాలంలో పారదర్శకత చూపాలని రెవిన్యూ అధికారులను ఎన్నికల డిఆర్ఓ వెంకటేశ్వరరావు కోరారు. ఆమదాలవలస తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, బిజెపి, జనసేన, వైఎస్ఆర్సిపి ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఓటర్ జాబితా సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపికి చెందిన బి వి రమణమూర్తి మాట్లాడుతూ ఓటరు జాబితాలో అనేక పొరపాట్లు బిఎల్వోలు చేస్తున్నారని వాటిని సరిదిద్దాల్సిన అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదని సంబంధిత అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు పేడాడ సూరపనాయుడు, చింతాడ అప్పారావు మాట్లాడుతూ ఓటర్ జాబితాలో గతంలో పెళ్లైన వారిని స్థానికంగా ఉంచడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, వారిని గుర్తించి వెంటనే జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. వైయస్సార్సీపి నాయకులు గురుగుబెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ జాబితాలో కొత్త ఓటర్లను చేర్చడంపై వారిని తొలగించాలని, సూచిస్తూ అప్పటికే నమోదైన ఓటర్లను తిరిగి బిఎల్వోలు చేర్చడంపై అధికారులు తీరుపై అనుమానం ఉందని, అలాగే ఆర్ఆర్ కాలనీలో 40 మంది ఓటర్లను రెండు విడతలుగా చేర్చడంపై వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు బి షణ్ముఖరావు మాట్లాడుతూ ఓటర్ జాబితాలో పూర్తిస్థాయిలో తప్పులు ఉన్నాయని వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .జనసేన నాయకులు జి అశోక్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఓటర్ జాబితాలో రీ ఎంట్రీ లపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో బూర్జ, ఆమదాలవలస, తహశీల్దార్ వైవి పద్మావతి, ఎస్.రాంబాబు ఎన్నికల డి టి డి.అమర్నాథ్, రెవెన్యూ అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# బహుళ ప్రయోజక భవనాన్ని సద్వినియోగం చేసుకోండి

చింతపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్: బహుళ ప్రయోజక భవనం (మల్టీపర్పస్ భవంతి) ను సద్వినియోగం చేసుకోవా లని లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతకుమారి, ఎంపీటీసీ రావుల నాగమణి అన్నారు. చింతపల్లి మండలం లమ్మసింగి పంచాయతీ పరిధిలోని రాజబంద



గ్రామంలో పీఎం జన్మన్ పథకం ద్వారా 60 లక్షలు రూపాయల నిధులతో నిర్మించిన బహుళ ప్రయోజక (మల్టీ పర్పస్ బిడ్డింగ్) భవనాన్ని మాజీ సర్పంచ్ రఘునాథ్, మాజీ ఎంపీటీసీ దేపూరి తిరుమల గిరిబాబు, పీసా కమిటీ చైర్మన్ సరమండ నాగరాజులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ ఈ భవనంలో అంగన్వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం తోపాటు సామాజిక భవనాలు అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్య క్రమంలో ఆ పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ గౌరీ, హెల్త్ విజిటర్ లక్ష్మి, ఏఎన్ఎం కన్న య్యమ్మ, అంగన్వాడీ కార్యకర్త వరహాలమ్మ, లోవరాజు, నూకరాజు, కళ్యాణ్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# 12 వ వార్డు లో కోటి సంతకాల సేకరణ

**– వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్**

**ఆరిలోవ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు విశాఖ తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. 12 వ వార్డు సంతపాలెం వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బూత్ కన్వీనర్స్ తో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి పర్యవేక్షణ లో 12 వ వార్డు అధ్యక్షుడు మొల్లి హేమంత్ అధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి గొప్ప ఆలోచనతో వైద్యవిద్య పేదవాడికి అందించారు. ఇప్పటి ప్రభుత్వం కాలేజీ ప్రైవేటీకరణ పై కోటి సంతకాలను సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, వార్డు అధ్యక్షుడు మొల్లి



హేమంత్,వార్డు ఉపాధ్యక్షుడు బుదుమూరి వినోద్ ,యువజన విభాగం అధ్యక్షుడు ఒమ్మి వెంకటప్పరావు,వార్డు ఎస్.సి సెల్ ప్రెసిడెంట్ సత్యనారాయణ ,మెట్ట సూర్యనారాయణ,వార్డు ప్రధాన కార్యదర్శి సూర్యారావు ,అర్జున్ ,వార్డు సోషల్ మీడియా అధ్యక్షులు జేమ్స్ ,బూత్ కన్వీనర్స్ మోహన్ ,సంతోష్ ,రమణ, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

**- చింతపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినోద్ బాబు**

**చింతపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** దీపావళి పండుగను పురస్కరించుకొని బాణా సంచా విక్రయం కోసం అను మతులు తప్పనిసరిగా తీసు కోవాలని చింతపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం వినోద్ బాబు అన్నారు. ఈ మేరకు అను మతులు లేకుండా అక్రమంగా బాణాసంచా విక్రయాలు జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భద్రతా దృష్ట్యా ప్రభుత్వం



నిర్దేశించిన నిబంధ నలతో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో బాణాసంచా అమ్మకం దారులు ముందు గానే అనుమతులు పొందడం ద్వారా ఎటువంటి ఇబ్బందు లు, ఎదుర్కొనకుండా చట్ట బద్ధంగా విక్రయాలు జరప వచ్చునని ఆయన స్పష్టం చేశారు

# కృష్ణంరాజుపేట రామాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం



**భీమునిపట్నం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం కృష్ణంరాజుపేట రామాలయంలో శుక్రవారం నిత్య అన్నదాన కార్యక్రమాన్ని భీమిలి జడ్పిటిసి, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు.వెంకటప్పుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గాడు.సన్యాసినాయుడు, తుపాకుల.పైడిరాజు, గాడు.అప్పలనాయుడు, సింగన్న బంధ గ్రామసర్పంచ్ గాడు.వెంకటనారాయణ, మజ్జివలస పిఏసిఎస్ అధ్యక్షులు గుడ్లాల.ఎల్లయ్య, లక్ష్మీపురం అయ్యప్ప స్వామి సేవ పీఠం ధర్మకర్త గాడు.తాతి నాయుడు, కనకల.వెంకటరమణ, కరుబుక్క.వెంకన్న, గాడు. వెంకటరావు, ఆర్ ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత మాకాల.వెంకటఅప్పారావు, రౌతు.రామకృష్ణ, ఈశ్వరరావు, మహేష, సన్నీ బాబు, సత్యనారాయణ, కేబుల్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# జిమ్నాస్టిక్ ఇండోర్ స్టేడియంలో ఎగ్జిబిషన్ కమ్ సేల్

**విశాఖపట్టణం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ లో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, సెట్విన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పాండురంగాపురంలోని జిమ్నాస్టిక్ ఇండోర్ స్టేడియంలో ఎగ్జిబిషన్ కమ్ సేల్ ఏర్పాటు చేశారు. ఇక్కడ క్రీడా



పరికరాలను, హస్త కళలకు సంబంధించి వస్తువులను ప్రదర్శనలో ఉంచారు. క్రీడాకారులు, సాధారణ పౌరులు వాటిని కొనేందుకు, వీక్షించేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత ఎగ్జిబిషన్ ను సందర్శించారు. అక్కడ అందుబాటులో ఉంచిన క్రీడా పరికరాలను, హస్త కళలకు సంబంధించిన వస్తువులను పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి వెంకటేశ్వరరావు, సెట్విన్ సీఈవో కవిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పాట్ల అప్రమత్తంగా ఉండాలి

**: వన్ టౌన్ సీఐ జీడీ బాబు**



**విశాఖ క్రైం, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్ విశాఖ జ్ఞానాపురం ప్రాంతం లో సెయింట్ జోసెఫ్ కాలేజ్ నందు విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం వన్ టౌన్ సిఐ జీ.డి. బాబు అధ్వర్యం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్దేశించి సీఐ జీడీ బాబు మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో సైబర్ నేరాలు విస్తృతంగా పెరుగుతున్నందున ప్రతి యువకుడు జాగ్రత్తగా ఉండాలని,గుట్ట టచ్ వంటి ఆన్‌లైన్ మోసాలకు లోనుకాకుండా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అలాగే,యువత తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. శక్తి యాప్లను ఇన్స్టాల్ చేసుకోవాలని, విద్యార్థులు కు ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు 9440796019 నంబర్‌కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ సుజాత గారు, కృష్ణ కుమారి గారు, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అవగాహన బహుమతులు పంపిణీ చేశారు.



# సిమెంటు కాంక్రీట్ తో రంగురాళ్ల క్వారీ లు మూసివేత

**: డి ఎఫ్ ఓ. నరసింహారావు**



**చింతపల్లి, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** చింతపల్లి డివిజన్ పరిధిలో ఉన్న రంగురాళ్ల క్వారీలన్నింటిని సిమెంట్ కాంక్రీట్ తో మూసివేసేందుకు చర్యలు చేపట్టినట్లు చింతపల్లి డివిజనల్ అటవీ శాఖాధికారి వై వి నరసింహారావు అన్నారు. ఈ మేరకు చింతపల్లి డివిజన్ పరిధిలోని పాత రంగురాళ్ల క్వారీ లన్నింటినీ సిమెంట్ కాంక్రీట్ తో మూసివేస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం అటవీ శాఖ ఆధ్వ ర్యంలో చేపట్టిన కాంక్రీట్ నిర్మాణ పనులు పై పైన సిమెంట్ కాంక్రీట్ వేయకుండా, సుమారు ఆరు అడుగుల లోతు నుంచి ఈ కాంక్రీట్ నిర్మాణ పనులు పటిష్టంగా చేపట్టామన్నారు. ఇందు లో భాగంగా చింతపల్లి మండలం సత్యవరం ప్రాంతంలో ఉన్న క్వారీ ల మూసివేత పనులు సిమెంట్ కాంక్రీట్ తో పటిష్టంగా చేపడుతున్నట్లు శుక్రవారం ఆయన తెలిపారు.

# "చౌంపి"లో మురుగు కాలువలు నిర్మించాలి

**అరకులోయ, అక్టోబర్ 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం అరకు లోయకు సమీపంలో గల చౌంపి గిరిజన గ్రామంలో మురుగు కాలువలు నిర్మించాలని గ్రామస్తులు పాలకులు,అధికారులను కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన చౌంపి గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం పట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గిరిజనులు వాపోయారు.మురుగు కాలువలు లేక నివాస గృహాలకు సంబంధించిన వృథ నీరు,వర్షాలు కురిసినప్పుడు పారే వరద నీరు గ్రామంలోని ప్రధానమైన సిసి రోడ్డు పైనుంచి పారుతూ ఎక్కడికక్కడే నిలిచిపోతుండడంతో దోమలు,ఈగలు వంటివి వృద్ధి చెంది ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.చౌంపిలో మరుగు కాలువలు నిర్మించాలని గిరిజన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు అనేక పర్యాయాలు అభ్యర్థించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వారు చెప్పారు. ఈ మేరకు మురుగు కాలువలు లేక నానా అవస్థలు పడుతున్న గిరిజనుల ఇక్కట్లను గుర్తించి కూటమి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించే దిశగా తగు చర్యలు చేపట్టాలని గిరిజనులు విజ్ఞప్తి చేశారు.